ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 346 పేజీలు: 14 వెల: 6.50

అటు కార్చిచ్చు.. ఇటు మంచు తుఫాను 5లో
ఢిల్లీ ఎన్నికల్లో అజిత్ ఎన్సీపి పోటీ

## స్పేడెక్స్ మిషన్లు డాకింగ్‌కు సిద్ధం
### రెండు ఉపగ్రహాల అనుసంధానానికి యత్నం



**శ్రీహరికోట (తడ), జనవరి 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ షార్ నుంచి పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా గత నెల 30న ప్రయోగించిన స్పేడెక్స్ ఉపగ్ర హాలు మెల్లగా డాకింగ్‌కు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 7వ తేదీన డాకింగ్ ప్రక్రియకు షార్ శాస్త్రవేత్తలు నిర్ణయించినప్పటికీ, పలు కార ణాల వలన 9వ తేదీకి వాయిదా పడింది. అనంతరం 9వ తేదీ కూడా డాకింగ్ ప్రక్రియ జరగ లేదు. ఈ నేపథ్యంలో ఇస్రో ప్రయోగిం చిన స్పేడెక్స్ మిషన్‌లోని రెండు ఉపగ్రహాలు ఒకదానికి ఒకటి అనుసంధానం కావడానికి దగ్గరకు చేర్చే పనుల్లో ఇస్రో నిమగ్నమై ఉంది. ఇప్పటికే స్పేడెక్స్ మిషన్లు రెండింటి మధ్య దూరాన్ని 15 మీటర్లకు, అనంతరం 3 మీటర్ల దగ్గకు చేర్చే ప్రయత్నాలను ఇస్రో చేపడుతుంది.

## రిపబ్లిక్‌డే వేడుకలకు చీఫ్ గెస్ట్‌గా ఇండొనేసియా అధ్యక్షుడు సుబియాంటో



**న్యూఢిల్లీ, జనవరి 12:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఈసారి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటోను ఆహ్వానించింది. 73 ఏళ్ల మాజీ ఆర్మీజనరల్ సుబియాంటో 2024 అక్టోబరులో ఇండోనేసియా అధ్య క్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈపర్యటనలో ఆయన ఇరుదేశాల సంబందాలపై ప్రధానిమోడీతో విస్తృత చర్చలుజరిపే అవకాశం ఉన్నట్లు సంబందిత వర్గాల అంచనా. దీనిపై అధికారిక ప్రకటన జారీచేయాల్సి ఉంది. గత ఏడాది ప్రబోవో ప్రధానిమోడీకి ఫోన్‌చేసి ఇరుదేశాలమధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతంచేసే మార్గాలపై చర్చించారు. నవంబరులో బ్రెజిల్‌లోని రియోడిజెనీరోలో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రబోవో >>2

# రాజధాని పనులకు 55 టెండర్లు

### రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు
### ఉన్నతస్థానాల్లోనివారు అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తేవాలి
### గ్రీన్ ఎనర్జీ రూపంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులు రాక
### సచివాలయాల సిబ్బందిలో మార్పులు: ముఖ్యమంత్రి



**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయని సిఎం చంద్ర బాబు స్పష్టం చేసారు.ఆయన ఆదివారం తిరుపతి ప్రయాణానికి ముందు ఉండవల్లిలో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. తెలుగు ప్రజలందరికీ ఎపి ముఖ్య మంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థి కంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్ట డుగున ఉన్న 10 శాతం మందిని పైకి తీసుకు వచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రపంచ బ్యాంకు. ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపడుతున్న రాజధాని పనులకు సంబంధించి మొత్తం 55 టెండర్లు పిలవాలని సిఆర్‌డిఎ నిర్ణయించింది. వీటిలో సివిల్ వర్కులకు సంబం ధించినవే ఎక్కువగా ఉన్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే 28 టెండర్లను పిలిచారు. ఇంటీరియర్‌కు పనులకు సంబంధించిన టెండర్ల విషయంలో కాంట్రాక్టర్లతో చర్చలు జరుపుతున్నామని, ప్రభుత్వంతో సంప్రదించిన తరువాత వాటిని ఖరారు చేస్తామని సిఆర్‌డిఎ అధికారులు తెలిపారు. ఈ టెండర్లపై ప్రపంచబ్యాంకు ప్రతినిధులుతో సీఆర్‌డిఏ సమీక్ష నిర్వహించారు.

ఇప్పటి వరకూ సుమారు రూ.5000 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలిచామని చెప్పినట్లు సమాచారం. ప్రతి టెండర్‌కూ ఒక కన్సల్టెన్సీని నియ మించాల్సిన అంశంపైనా ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ప్రశ్నించగా, ఇప్పటికే కన్సల్టెంట్ల నియమాకాన్ని ఖరారు చేశామని అధికారులు వివరించినట్లు సమాచారం. నిధుల జమకు సంబం ధించిన అంశంపైనా అధికారులు, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు చర్చించారు. టెండర్లు వివరాలను పరిశీలించిన అధికారులు నిధులను సిఆర్‌డిఎకు బదిలీ చేసే అవకాశం ఉందని తెలిసింది. సంక్రాంతి పండుగలోపు ఈప్రక్రియ పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు.

**కరకట్ట విస్తరణ పనులపై సమీక్ష**

అమరావతికి కీలకమైన కరకట్ట విస్తరణ పనుల పైనా అధికారులు సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న కరకట్టను నాలుగులైన్లుగా విస్తరించాల్సిన అంశంపై ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ చర్చించినట్లు తెలిసింది. ఉద్దండ్రాయునిపాలెం వైపు నుండి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే విస్తరణ అంశంలో ప్రస్తుతం జాతీయ రహదారి వద్ద కరకట్ట ఎత్తు సరిపోయినంతగా లేకపోవడంతో అదో సమస్యగా ముందుకు వచ్చినట్లు తెలిసింది. వెంకటపాలెం పరిధిలో విస్తరణకు సంబంధించిన సాంకేతిక సమస్యలపై స్పష్టత కోసం ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. ఇక్కడ జాతీయ రహదారి దిగువన కరకట్ట ఎత్తు తగ్గించడమా లేక దానికి సమాంతంగా మరొక కరకట్టను నిర్మించాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది. గ్రీన్ ట్రిబ్యునల్‌తో ముడిపడిన అంశం కావడంతో అధికారులు కొంత తటపటాయిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుండి గ్రీన్ సిగల్ వస్తే జాతీయ రహదారికి దిగువన సమాంతరంగా మరొక కరకట్టను నిర్మించి ప్రస్తుతం ఉన్న దాన్ని రహదారిగా మార్చాలని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిసింది. గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకో >>2



### 40 కోట్ల మంది భక్తులు హాజరయ్యే
## మహా కుంభమేళా నేటినుండి ఆరంభం
### 144 యేళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా సమ్మేళనానికి ప్రయాగ్‌రాజ్‌లో భారీ ఏర్పాట్లు
### గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో 45 రోజులు జరిగే మహోత్సవం
### దాదాపు నాలుగువేల హెక్టార్లలో భక్తులకు ఏర్పాట్లు చేసిన యుపి సర్కార్

**ప్రయాగరాజ్, జనవరి 12:** ప్రపంచ ఆధ్యాత్మిక పండుగకు సర్వంసిద్ధం అయింది. 45రోజులపాటు ప్రయాగరాజ్‌లోని ప్రముఖ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి తరించేందుకు దేశవిదేశాలనుంచి భక్తులు, పర్యాటకులు, యాత్రీకులు మొత్తం హాజరవుతున్నారు. ఇప్పటికే ప్రయాగ రాజ్‌లో ఆధ్మాతిక శోభ నిండిపోయింది. 144 ఏళ్లకొకసారి వచ్చే ఈ పవిత్ర సమ్మేళనం ఈసారి యుపి ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లుచేసింది. సుమారుగా రెండులక్షల >>2



## పండుగ వేళ.. జోరుగా పై'వేటు'
### విజయవాడ-విశాఖ బస్ టిక్కెట్ రూ. 4 వేలు
### ఆర్టీసి అదనపు బస్సులు సైతం కిటకిట


**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో సొంత ఊళ్లకు తరలివెళ్లే ప్రయాణికులకు రవాణా చార్జీల భారం భరించలేనిదిగా ఉంది.కీలకంగా ప్రైవేటు ట్రావెలర్లు సర్వీసులు ఛార్జీలు పరంగా ప్రయాణీకుల దోచుకుంటున్నాయి. విజయవాడ నుంచి విశాఖపట్నానికి సాధారణ రోజుల్లో ఏసీ స్లీపర్‌లో ఒక్కో టికట్ ధర రూ.1000-1200. కొన్ని బస్సుల్లో రూ.1500 తీసుకుంటారు. సంక్రాంతి రద్దీ దృష్టిలో పెట్టుకొని కొన్ని ప్రైవటే ట్రావెల్స్ ఏకంగా రూ.4 వేలు వసూలు చేస్తున్నాయి. పైగా ఆన్‌లైన్‌లోనూ ఆ ధరలు ప్రదర్శిస్తున్నాయి. తనిఖీలు చేయాల్సిన రవాణా శాఖ అధికారులకు ఆదేమీ పట్టడంలేదు. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీ బాహాటంగానే జరిగిపోతోంది. విజయవాడ నుంచి కాకినాడ, అమలాపురం, నెల్లూరు, తదితర ప్రాంతాలకూ ఇదేవిధంగా అధిక చార్జీలు బాదేస్తున్నారు. ఆర్టీసీ బస్సులన్నీ కిటకిటలాడుతున్నాయి. రెగ్యులర్ సర్వీసులకు తోడు పండుగ కోసం ఆర్టీసీ 3900 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వీటిలో హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వచ్చేవారి కోసం 2400 ప్రత్యేక బస్సులు వేసింది.

విజయవాడ నుంచి ఊళ్లకు వెళ్లే వారి కోసం అదనంగా 120 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. బెంగుళూరు నుంచి 375 చెన్నై నుంచి 42 ప్రత్యేక బస్సులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తిరుగుతున్నాయి. విజయవాడ బస్టాండ్‌లో 50 బస్సులు అదనంగా అందుబాటులో ఉంచారు. పండుగ ప్రత్యేకబస్సులపై ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు శుక్రవారం ఈడీలతో సమీక్షించారు. ప్రయాణికులంతా గమ్యస్థానాలకు చేరేలా అవసరమైన బస్సులు నడపాలని ఆదేశించారు. సంక్రాంతి ప్రయాణికులతో రైళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ వైపు నుంచి ఎపి వైపువచ్చే రైళ్ల రద్దీగాఉన్నాయి. సాధారణ >>2




## అందుబాటులోకి పశ్చిమ బైపాస్
### విజయవాడలో తగ్గిన ట్రాఫిక్

**విజయవాడ,జనవరి 11,ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి పండుగ వేళ విజయవాడ పశ్చిమ బైపాస్ రహదారి ప్రయాణీకులకు ఎంతో ఉపయుక్తంగా మారింది. హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలతో ఏటా విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండేది. కొత్త మార్గం అందుబాటులోకిరావడంతోగన్నవరం, ఏలూరు, రాజమహేంద్రవరం, విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలను విజయవాడలోకి రానీయకుండా పోలీసులు గొల్లపూడి వెస్ట్ బైపాస్ వద్దే దారి మళ్లిస్తున్నారు. ఈ బైపాస్ చిన్న అవుటపల్లి వద్ద మళ్లీ కలుస్తుంది. దారి మళ్లింపుతో దాదాపు 30 కి.మీల వరకు దూరం తగ్గిందని, ఇంధనం ఆదా అవుతోందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి దాకా వాహనాలు విజయవాడ నగరం గుండా వెళ్తున్నందున ట్రాఫిక్ రద్దీ వేళల్లో ఒక్కోసారి 2-3 గంటల సమయం పట్టేదని, ఆ కష్టాలు తీరాయని ప్రయాణీకులు చెబుతున్నారు.






## హెచ్చరికలు బేఖాతర్! 'పుంజు'లే మహారాజులు
### బరుల్లో కాలుదువ్వుతున్న పందెం కోళ్లు
### ఉభయగోదావరి దాటి అన్ని జిల్లాలకు విస్తరించిన కోడి పందాలు
### పోలీసులు ధ్వంసం చేసినా మళ్లీ పుట్టుకొస్తున్న బరులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కోడి పందేలకు జోరు పెరిగింది. సంక్రాంతి పండుగ కోసం చాటు మాటుగా కోడి పందేలకు బరులు ఏర్పాటు చేస్తున్నారు. వీటిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సంక్రాంతి పండగ సమీపించిన నేపథ్యంలో కోడి పందేల నిర్వాహకులు బరులు సిద్ధం చేసుకుంటున్నారు. సంక్రాంతి వేళ బరుల్లో కాలుదువ్వేందుకు కోడి పుంజులు సిద్ధమయ్యాయి. ఏటా కోట్లలో చేతులు మారే ఈ పందేల కోసం శ్రద్ధ తీసుకుని మరీ పుంజులను పెంచుతారు. ప్రత్యేక ఆహారం, శిక్షణ సరేసరి. పోలీసుల హెచ్చరికలు ఉన్నా సంక్రాంతి అంటే కోడిపందాలే అనేలా ఈసారీ పుంజులను పెంపకందారులు సిద్ధం చేశారు.

సంక్రాంతి అంటే ముందుగా గుర్తొచ్చేవి గోదావరి జిల్లాలే. ముఖ్యంగా కోడి పందేల హడావుడే ఎక్కువ. అందుకే డిమాండ్ దృష్ట్యా పందెం కోళ్ల పెంపకం ఏటికేడు పెరుగుతూ వస్తోంది. స్థానికుల కన్నా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారే ఎక్కువగా పందేల్లో పాల్గొనడం, వేలు, లక్షల్లో పందేలు వేస్తుండటంతో పండుగ రోజుల్లో వందల కోట్ల రూపాయలు చేతులు మారతాయి. దీంతో పందేల్లో ప్రధానమైన కోడి పుంజులను ప్రత్యేక శ్రద్ధతీసుకుని మరీ పెంచుతున్నారు. పందేలు నిర్వహించడానికి వీల్లేదని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలుఉన్నాయి. పోలీసులుకూడా పందేలు ఏర్పాటుచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. గతంలో నిందితులుగా ఉన్నవారిని బైండోవర్ చేశారు. కానీ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి చివరిలో చేతులెత్తేస్తున్నారు.గతంలో కోడి పందేలుకు ఎక్కువ ఉభయగోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో అక్కడక్కడ కన్పించేవి.గత కొన్నేళ్లు ఇవి >>2

13-1pg2exHMNWJQE.qxd:13-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





ఆదివారం అమ్మాదాబాద్‌లో అపూర్వంగా సాగిన అంతర్జాతీయ పతంగుల పండుగ దృశ్యం

# పనులకు 55 టెండర్లు

>> వర్ చేస్తుందని సిఎం చంద్రబాబు మరో పర్యాయం స్పష్టం చేసారుజ అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందన్నారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని తెలిపారు. హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని, గ్రీన్‌కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టేకోవర్ చేస్తుందని అన్నారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని సిఎం చంద్రబాబు తెలిపారు. సచివాలయ వ్యవస్థ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన నిర్ణయం తీసుకున్నామన్నారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు పనురుద్ఘాటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామసచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో కనీసం 10 మంది సిబ్బంది ఉండేవిధంగా గత ప్రభుత్వం వీటిని రూపొందించింది. అయితే, కొన్ని చోట్ల పదిమంది కన్నా ఎక్కువగా, మరికొన్ని చోట్ల నలుగురి నుండి ఆరుగురు వరకు సిబ్బందితో సచివాలయాలు పని చేస్తున్నాయి. ఇలా ఎక్కువ, తక్కువ ఉన్న సిబ్బందిని క్రమబద్ధీకరించడంతో పాటు, ఒక్కో సచివాలయానికి ఉండాల్సిన కనీస సిబ్బంది అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. సిబ్బంది క్రమబద్ధీకరణ, సచివాలయాల సంఖ్య కుదింపు తరువాత అదనంగా తేలిన సిబ్బందిని ఇతర శాఖలకు బదిలీ చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది.

**క్రమబద్ధీకరణ ఇలా..**

క్రమబద్ధీకరణలో భాగంగా సిబ్బందిని బహుళ ప్రయోజనాలు (మల్టీపర్పస్ ఫంక్షనరీస్) సాంకేతిక సిబ్బందిగా టెక్నికల్ ఫంక్షనరీస్‌గా విభజించను న్నారు. 2,500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది కలిపి ఆరుగురిని గరిష్టంగా ఉంచాలని నిర్ణయించారు. 2,500 నుండి 3,500 జనాభా ఉన్న సచివాలయాలకు ముగ్గురు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది, 3,501 నుండి ఆపైన జనాభా ఉన్న సచివాలయాలకు నలుగురు మల్టీపర్పస్, నలుగురు టెక్నికల్ సిబ్బంది కలిపి ఎనిమిదిమందిని గరిష్టంగా ఉంచనున్నారు.

రాష్ట్రంలో 2.500 లోపు జనాభాతో ప్రస్తుతం 3.562 సచివాలయాలు, 2,500 నుండి 3,500 వరకు జనాభాతో 5,388 సచివాలయాలు, అంతకుపైన జనాభాతో 6,053 సచివాలయాలు ఉన్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు. ఈ మేరకు సిబ్బందిని సర్దుబాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనకు సిఎం గ్రీన్ సిగల్ ఇచ్చినట్లు తెలిసింది. ఈనెల 17న క్యాబినెట్ సమావేశంలో ఈమేరకు తుది నిర్ణయంతీసుకోనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆస్పిరేషనల్ సెక్రటరీగా ఒకరిని నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ టెక్నాలజిని గ్రామాల్లోకి తీసుకుపోవాలని చెప్పారు. సచివాలయాల సిబ్బందికి గూగుల్, మైక్రోసాఫ్ట్ సంస్థలతో సాంకేతిక శిక్షణ అందించాలని, అన్ని గ్రామ వార్డు సచివాలయాలకు బ్యాండ్ విడ్త్‌తో వైఫైని అందించాలని అన్నారు. జిల్లా మండలం/ యుఎల్‌బి, సెక్రటేరియట్లలో జిఎస్‌డబ్ల్యుఎస్‌కు ప్రత్యేకమైన అడ్మినిస్ట్రేటివ్ సెటప్3 టైర్ విధానాన్ని అమలు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

# ఫెర్టిలైజర్స్, ఎలక్ట్రానిక్స్‌లో రూ. 4వేల కోట్ల ఎస్ఐపిసి పెట్టుబడులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఎరువులు, పురుగు మందులు, ఎలక్ట్రానిక్ రంగానికి సంబంధించి ఈ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి.రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ(ఎస్ఐపీసీ) ఆమోదం తెలిపింది. సీఎస్ కె.విజయానంద్ అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు పెట్టుబడులకు సమ్మతించింది. ఆమోదం పొందిన ప్రాజెక్టులు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(ఎస్ఐపీబీ) ఆమోదం తో పాటు మంత్రిమండలి సమ్మతి పొందుతాయి. కాకినాడలో రూ.1,539 కోట్ల పెట్టుబడులతో ఇంటిగ్రేటెడ్ పాస్ఫెటిక్ ఫెర్టిలైజర్ ప్లాంట్, మరో రూ.1,700 కోట్లతో అనుబంధ ప్లాంట్ల ఏర్పాటుకు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఐఎల్) పంపిన ప్రతిపాదనలకు ఎస్ఐపీసీ ఆమోదంతెలిపింది. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో 2017లో కేటాయించిన భూముల్లో న్యాయపరమైన సమస్యలు ఉన్నందున అనకాపల్లిలోని కోడూరులో ఏపీఐఐసీ భూములు కేటాయించాలని మెస్సర్స్ అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(గతంలో ఎలీప్) చేసిన ప్రతిపాదనను ఏస్ఐపీసీ ఆమోదించింది.

# పి-4తో ప్రజల జీవన ప్రమాణాలు పెంపు

## మనం బాగుండాలి, అందరూ బాగుండాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి జన్మభూమి స్ఫూర్తితో పి4 విధానంలో భాగస్వాములు అవ్వాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. మనం బాగుండాలన్నారు..,...మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి. అప్పుడే నిజమైన పండుగ. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆవిష్కరించామన్నారు. ఆ మేరకు ఆయన ఎక్స్‌వేదికగా పీ4 విధానంపై ట్వీట్ చేసారు.ఈ విధానం గురించి వివరిస్తూ ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రధమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే పి4 విధానం (పబ్లిక్ ప్రైవేటు పీపుల్‌పార్టనర్‌షిప్). ఉమ్మడి రాష్ట్రంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన పి3 (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయంసాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గ నిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు అన్నారు.

# సుబియాంటో

>> ప్రధానిమోడీ విదేశాంగమంత్రి జైశంకర్‌లతో వాణిజ్యం, ఆరోగ్యం,భద్రత రంగాల్లో సహకారంపై చర్చలుజరిపారు. 1950నుంచి భారత్‌మిత్రదేశాల నేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం సాంప్రదాయంగా వస్తోంది. 1952, 53, 66ల్లో మాత్రమే విదేశీ అతిథులు రాలేదు. 2007లో రష్యా నుంచి పుతిన్, 2008లో ఫ్రాన్స్ నుంచి నికోలస్ సర్కోజీ, 2015లో అమెరికా నుంచి బరాక్ ఒబామా, 2016లో ఫ్రాన్స్ నుంచి ఫ్రాంకోయిస్ హోలెండ్‌లు అతిథులుగా హాజరయ్యారు. 2021లో నాటిబ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్‌ను ఆహ్వానించినా కొవిడ్‌కేసులు పెరగడంతో ఆయన పర్యటన రద్దయింది. 2018లో ఆసియాన్‌దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవానికి ఆహ్వానించారు. 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్‌ఫతా అల్‌సిసి ముఖ్య అతిథిగా వస్తే 2024 రిపబ్లిక్‌డే వేడుకలకు ఫ్రాన్స్ అద్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ హాజరయ్యారు.

# కస్టమ్స్ దాడుల్లో భారీగా బంగారం స్వాధీనం

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో కస్టమ్స్‌అధికారులు పలు ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న బంగారంపై ముందస్తు సమాచారాన్ని అనుసరించి దాడులు నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో భారీగా బంగారం స్వాధీనం చేసుకున్నట్లు విజయవాడలో కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో విజయవాడ,తాడిపత్రి రైల్వే స్టేషన్, నెల్లూరు రైల్వే స్టేషన్, బొల్లపల్లి టోల్‌ప్లాజా ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 17.9 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. 16 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విశాఖలోని న్యాయస్థానం శనివారం 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించినట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన బంగారం విలువ రూ.14.37 కోట్లు ఉంటుందని చెప్పారు. కేరళ, తమిళనాడునుంచి ఈ బంగారాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు.

# జోరుగా పై'వేటు'

>> రిజర్వేషన్లు ఎప్పుడో అయిపోవడంతో తత్కాల్ ప్రీమియం తత్కాల్ టిక్కెట్లు కోసం ఎక్కువ మంది ప్రయత్నాలు చేస్తున్నారు. హైదరాబాద్ శివారు చర్లపల్లి నుంచి నరసాపురం, కాకినాడ, శ్రీకాకుళం తదితర ప్రాంతాలకు 43 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. అన్నీ జనరల్ బోగీలతో కూడిన 16 జనసాధారణ్ రైళ్లను చర్లపల్లి స్టేషన్‌నుంచి రాష్ట్రానికి నడుపుతున్నారు. 15 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలు జతచేశారు. సంక్రాంతికి సొంతూళ్లకు బస్టాండ్లు, ప్రధాన బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. విద్యాసంస్థలకు సెలవులు హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు సొంతూళ్లకు వెళ్తున్నారు. విజయవాడ నుంచి విశాఖపట్నానికి అనేక ట్రావెల్స్ సంస్థలు ఏసీ స్లీపర్ టికెట్‌కు రూ.2 వేల నుంచి రూ.3 వేలు వసూలు చేస్తున్నాయి. కొన్నైతే ఏకంగా రూ.4 వేల ధరల పెట్టాయి. విజయవాడ నుంచి విజయవాడ నుంచి శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సాధారణ రోజుల్లో టికెట్ రూ.500-600 నాన్ ఏసీ స్లీపర్‌కు రూ.700 ఉండేది. ఇప్పుడు నాన్ ఏసీ సీటర్‌లో రూ.1500 స్లీపర్‌లో రూ.2 వేలు వసూలు చేస్తున్నారు.



ఆదివారం నారావారిపల్లెకు చేరుకున్న సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

# నారావారిపల్లికి ముఖ్యమంత్రి రాక

## ఎంఎల్ఎ పులివర్తి నాని ఘన స్వాగతం

**చంద్రగిరి, జనవరి 12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తన స్వగ్రామం నారావారిపల్లికి చేరుకున్నారు. సంక్రాంత్రి పండుగలను సొంతూరులో జరుపుకోవాలనే చంద్రబాబు ప్రజలకు గతంలో చెప్పిన విధంగానే తాను సైతం ముఖ్యమంత్రి అయినప్పటికీ స్వగ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి సంక్రాంతి జరుపుకునేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పులివర్తి నాని ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కొరకు ఇక్కడి చేరుకున్న ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, నివాసానికి చేరుకున్నారు. అదేవిధంగా సంక్రాంతికి ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి శనివారమే నారావారిపల్లి చేరుకున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మిణీ, నారా దేవాన్ష్ ఆదివారం మధ్యాహ్నం నారావారిపల్లి చేరుకున్నారు. ఇక్కడి చేరుకున్న ఆయన కందులవారిపల్లిలో తన మేనత్త గృహానికి చేరుకుని వారితో కొంత సమయం గడిపారు. సాయంత్రం నారా భువనేశ్వరీ, నారా లోకేష్, నారా బ్రాహ్మణీ, శేషాపురంలోని శేషాచల లింగేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు గావించారు. అనంతరం వేదపండితుల ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పుస్తకం మెదడును పదును చేసే మహాసాధనం

## వచ్చే జనవరిలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు: డా. గజల్ శ్రీనివాస్



ఆదివారం పుస్తక మహోత్సవంలో ప్రసంగిస్తున్న గజల్ శ్రీనివాస్

**విజయవాడ,జనవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** పుస్తకం మెదడును పదును చేసే మహాసాధనం అని ఆంధ్ర సారసత్వ పరిషత్.దేవాలయాల రక్షణ సమితి జాతీయ అధ్యక్షులు మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ అన్నారు.మానవ మనో వికాసానికి పుస్తకం మార్గదర్శనం అన్నారు. అంతరంగ ఆలోచనలకు పుస్తకం అక్షరవేదికయితే,మనిషిలోని భిన్న భావోద్వేగాల పలికించేదే సాహిత్య మన్నారు.భావానికి భాష రూపం సాహిత్యమైతే,మాతృభాషలోనే మనస్సులో మాట వెల్లడయితే ఆ ప్రయోజనం మరువలేనిదన్నారు. విజయవాడ 35వ పుస్తక మహోత్సవ ముగింపు సభ చెరుకూరి రామోజీరావు వేదికపై జరిగింది.ఈ సభలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మాతృభాషలోని మాధుర్యం మరువలేనిదన్నారు.తెలుగు భాషా వికాసానికి,మాతృభాష పరిరక్షణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యతగా నిలవాలన్నారు.సభలో ఆయన ప్రత్యేక ఆకర్షణ నిలవడమే కాకుండా గజల్స్‌ను అర్దవంతంగా పాడి.చక్కటి అభినయంతో ప్రతి గుండెపై వాటి అంతర్ధాన్ని ముద్రించారు.గుంటూరులో వచ్చే ఏడాది జనవరి 3,4,5న జరిగే తెలుగుభాషా పండుగ,3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపును ఇచ్చారు.

**ముగిసిన విజయవాడ పుస్తకమహోత్సవం**

అక్షర జ్ఞానజ్యోతులు వెలిగిస్తూ,విజ్ఞాన వింజామరులతో పుఠన ప్రియులను ఆలరిస్తున్న విజయవాడ 35వ పుస్తక మహోత్సవం ఆదివారం ముగిసింది. రాష్ట్రానికి చెందిన ప్రచురణ కర్తలే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ప్రచురణ సంస్థలు, ప్రఖ్యాత విశ్వ విద్యాలయాలు, విదేశీ ప్రచురణ సంస్థలు సైతం ఈ పుస్తక మహోత్సవంలో తమ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సాహిత్య అకాడమీ, నేషనల్ బుక్ ట్రస్ట్ తదితర ప్రభుత్వ విభాగాలకు చెందిన స్టాళ్లు పాఠకులను ఆకట్టుకుంటున్నాయి. 35వ పుస్తక మహోత్సవంలో మొత్తం 270 స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఇంట్లో అందుబాటులో ఉండే వస్తువులతో సైన్స్ ప్రయోగాలు ఎలా చేయాలో పిల్లలకు అవగాహన కల్పించామని, మ్యాజిక్‌లోని లాజిక్ లాంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనలు పెంచేలా గాజు పెంకులపై నడిపించటం, మేకుల కుర్చీ, మేజిక్ కాయిన్ బాక్స్ లాంటి వినూత్న ప్రయోగాలతో పాటు టెలిస్కోప్‌తో ఖగోళంలో జరిగే అద్భుతాలను వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సాహిత్య అకాడమీ బెంగళూరు రీజనల్ కార్యాలయం ప్రతినిధి శశ్వత్ వాజ్‌పేయి మాట్లాడుతూ హైదరాబాద్‌తోపాటు విజయవాడలో కూడా పుస్తకాలకు మంచి ఆదరణ ఉందన్నారు. అజు పబ్లికేషన్స్‌కు చెందిన మల్లికార్జున్ మాట్లాడుతూ అమ్మడైరీలో కొన్ని పేజీలు నవల ఇప్పటివరకూ లక్షకు పైగా కాపీలు అమ్ముడుపోయాయన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.3.57
ఆరుద్ర ఉ.10.37
వర్జ్యం : రా.10.27-12.01
దు.మ.12.46-1.31, 2) మ.3.00-3.45
శుభసమయం: ఉ.7.00-7.40,
సా.3.45-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

# 'పుంజు'లే మహారాజులు

>> ఉత్తరాంధ్రలో అక్కడక్కడ తప్పించి మొత్తం రాష్ట్ర మంతా విస్తరించారు. ఎన్ఆర్ఐలు,రియల్టర్లు వీటిపై ఆసక్తి చూపించే పరిస్థితి ఉంది.వీరి సదుపాయం కోసం ఆంధ్రా-తెలంగాణ సరిహద్దుల్లో కీలకంగా గోదావరి, కృష్ణా, మున్నేరు తీర తోటల్లో బరులు విస్తరించాయి. నూజివీడు నియోజకవర్గంలో ఏటా కోడి పందేలు జోరుగా సాగుతున్న విషయం బహిరంగ రహస్యమే. ముసునూరు, చాట్రాయి, ఆగిరిపల్లి, నూజివీడు మండలాల్లోనిఅనేక గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. విశాఖ జిల్లా ఆనందపురం మండలం రామవరంలో కోడి పందేల శిబిరంపై టాస్క్‌ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నేత చింతలపూడి వెంకటరామయ్య, మరో 28 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రామిరెడ్డి పల్లిలో కోడిపందాల బరులను పోలీసు, రెవెన్యూ అధికారులు ధ్వంసం చేశారు. ఏలూరు జిల్లా లక్కవరంలోకోడి పందేల కోసం తయారు చేస్తున్న బరులను పోలీసులు ధ్వంసం చేశారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో దాదాపు 400కి పైగా కోడి పుంజుల పెంపకం కేంద్రాలు ఉన్నాయంటే పందేలు ఏ స్థాయిలో జరుగుతాయో ఊహించుకోవచ్చు. ఆయిల్ పామ్ తోటలు మొదలు, చెరువు గట్లు, పొలాల్లో కోళ్ల పెంపకాలు భారీ ఎత్తున జరుగుతున్నాయి. పందెం రాయుళ్లు పెంపకందారులతో ముందుగానే ఒప్పందం చేసుకుని మరీ ప్రత్యేకంగా కోళ్లను పెంచుతుండగా ఇప్పటికే ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పందెం రాయుళ్లు కోళ్ల కొనుగోళ్ల చేసే ప్రక్రియను ముమ్మరం చేశారు. పోరాటం చేసే విధానం, పుంజు రంగు, ఎత్తు, పుంజు బ్రీడ్‌ను బట్టి ఒక్కో పుంజు ధర రూ.25 వేల నుంచి 3 లక్షల వరకు పలుకుతోంది. పండుగ రోజుల్లో వీటి అమ్మకాల రూపంలోనే దాదాపు రూ.25 కోట్ల వ్యాపారం జరుగుతుందని సమాచారం.

కోడి పందేలు చూసే వారికి వినోదం కల్పించినా వీటి పెంపకం వెనుక మాత్రం చాలా కష్టం దాగుంది. కోడి పిల్లను పొదిగిన తర్వాత దాన్ని వేరు చేసి బరిలో దిగి అవతలి కోడిపై బలంగా పోరాడే వరకూ పెంచి, తర్ఫీదునివ్వడానికి ఒక యజ్ఞమే చేయాలి. నెమలి, అబ్బరాసు, పింగళ, పర్ల, మైల, డేగ, పచ్చకాకి, కొక్కిరాయి, తీతువ ఇలా పలు జాతులకు చెందిన కోళ్లను పందేలకు సిద్ధం చేస్తారు. నిత్యం ఉడకబెట్టిన గుడ్లు,బాదం,మటన్ ఖీమా, జీడిపప్పు, రాగులు, సజ్జలు, ఎండు ఫలాల లడ్డూ ఇలా బలవర్ధకమైన ఆహారం పెట్టి వీటిని పెంచుతారు. చురుగ్గా పోరాటం చేసేలా ఈ మేతను తినిపిస్తుంటారు. బరిలో దిగిన కోడి ప్రత్యర్థి పుంజుపై విజయం సాధించేలా కోళ్లను బలంగా తయారు చేస్తారు. ఇందుకోసం కోడితో వ్యాయామాలు చేయించడం, ఈత కొట్టించడం, నొప్పులు తగ్గి, కండరాలు బలపడేందుకు వేడి కాపడం పెట్టడం, వేగంగా తరుముతూ పరిగెత్తించడం చేస్తారు. అనారోగ్యం చేసినప్పుడు మందులు వేసి మరీ వాటిని జాగ్రత్తగా చూస్తారు. బాగా తెలిసినవారు మినహా మూడో మనిషిని కోళ్ల పెంపకం కేంద్రంలోకి అనుమతించరు. ప్రత్యేకమైన ఆహారం, మందులు, గాబులు, కూలీ ఖర్చులు కలిపి ఒక్కో పందెం కోడిని తయారు చేసేందుకు సగటున 20వేల నుంచి 30వేల వరకూ ఖర్చుచేస్తున్నారు. కోడి పందేలను జూదంలా కాకుండా సంప్రదాయంగా భావిస్తూ కొనసాగిస్తున్నామని అందుకోసమే ఏటా వ్యాపారంగా కాకుండా ఇదో వ్యాపకంలా భావించి కోళ్లను పెంచుతున్నామని పెంపకం దారులు చెబుతున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం అంపాపురంలో జాతీయ రహదారి పక్కనే భారీగా బరులు ఏర్పాటు చేస్తున్నారు. కోడిపందేలతో పాటు గుండాట, జూదం నిర్వహిస్తారని సమాచారం. ఎన్టీఆర్ జిల్లా కొత్తూరు తాడేపల్లి పరిసరాల్లో పందేలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. కోడిపందేలు నిర్వహిస్తే గ్రామంలో శాంతి భద్రతల సమస్య తలెత్తె అవకాశం ఉందని కొత్తూరు తాడేపల్లి వాసి మెండెం జమలయ్య దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం పందేలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. సంక్రాంతి సంబరాల పేరిట జంతుహింస జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లాలో రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. సంక్రాంతి సంబరాల పేరిట కోడిపందేలు, జూదాలు జరుగకుండా చూసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో 28 సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు గట్టినిఘాతో తనిఖీలు ముమ్మరం చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కమిటీల్లో మండల తహశీల్దారు, ఎస్ హెచ్ఓ, ఎన్ జివో ప్రతినిధి, ఇద్దరు కానిస్టేబుల్స్, ఇద్దరు వీడియో గ్రాఫర్లతో కూడిన బృందాలను ఏర్పాటు చేశారు. కోడిపందేలు, బెట్టింగులు, జూదాలు లాంటి అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు ఈ కమిటీలు పనిచేస్తాయనీ అదే విధంగా ఈ సమన్వయ కమిటీలు ప్రజల్లో కోడిపందేలు నియంత్రణపై అవగాహన కల్పిస్తారనీ, కోడి పందేలతోపాటు పేకాట గుండాట లాంటి జూద క్రీడలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. కోడిపందేలు నిషేదంపై గ్రామాల్లో టాం టాం వేయడం, మైక్ ప్రచారం, తదితర విస్తృత ప్రచారం చేయాలని ఉత్తర్వుల్లో కలెక్టర్ పేర్కొన్నారు.

ఇదిలా ఉంటే జిల్లాలో కోడిపందాల నిర్వహణపై ఏలూరుకు చెందిన బలే నాగలక్ష్మి అనే మహిళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దుగ్గిరాల్లో చింతమనేని కాకతీయ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న కోడిపందాలను అడ్డుకోవాలని పిల్‌లో కోర్టును కోరారు నాగలక్ష్మి.. గతంలో కోడిపందాల నిరోధానికి ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని, కోర్టు ఆదేశాలను అమలు చెయ్యలేని పక్షంలో కోర్టు ధిక్కరణ కింద తాము మరోసారి కోర్టును ఆశ్రయిస్తామని పిటిషనర్ తెలిపారు. సంక్రాంతికి సాంప్రదాయాల ముసుగులో ప్రజాప్రతినిధులు జూదాలను ప్రోత్సహిస్తున్నరంటూ పిటిషన్లో నాగమణి పొందుపరిచారు. అదేవిధంగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో కోడిపందాలు జరుగుతాయా జరగవా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే మరోవైపు పందెం రాయుళ్ల ప్రతియేటా సాంప్రదాయ కోడిపందాలు తప్పకుండా జరుగుతాయని చెబుతున్నారు. బరులు సిద్ధం చేసి కోడి పందాలకు సై అంటున్నారు.

# నేటినుండి ఆరంభం

>> కోట్ల ఆదాయం వస్తుందని భావిస్తున్న ఈ 45 రోజుల పవిత్ర వేడుకలకు యుపి సర్కారు సర్వం సిద్ధంచేసింది. సోమవారం నుంచి ఫిబ్రవరి 26వ తేదీవరకూ 45 రోజులపాటు గంగా,యమున, సరస్వతి నదుల సంగమప్రాంతంలో ఈ మహాకుభమేళా జరగనుంది. 13న పుష్యపౌర్ణమి స్నానంతో ప్రారంభించే ఈ బృహత్తర కార్యాక్రమం ఫిబ్రవరి 26వ తేదీ మహాశివరాత్రితో ముగుస్తుంది. మహాకుంభ్‌సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో అడుగు పెట్టిన ప్రాంతంనుంచే ఆధ్యాత్మికశోభ కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది ప్రతి కూడలిలో గజ్జెలు, ఢమరుకం వంటి చిహ్నాలతోపాటు గోడలకు ఆధ్యాత్మిక పెయింటింగ్‌లు వేయించింది. విద్యుత్ ఇతర స్తంభాలకు త్రినేత్రం తదితర హంగులన్నింటినీ అద్దింది. నెలన్నరరోజులపాటు పుణ్యస్నానాలు ఆచరించేందుకు దాదాపు 40 కోట్లమంది భక్తులు వస్తారని యుపి సర్కారు అంచనావేసింది. త్రివేణి సంగమానికి ఇరువైపులా సుమారు నాలుగువేల హెక్టార్ల విస్తీర్ణంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేసింది.

హిందూ పురాణ చరిత్ర ప్రకారం దేవతలు రాక్షసులుకలిపి పాలసముద్రం చిలికిన క్రమంలో అమృత భాండం బయటికి వస్తుంది. రాక్షసులకు అందకుండా ఉండేందుకుగాను మోహినీరూపం ధరించిన విష్ణువు ఆ కుంటను తీసుకుని వెళుతుండగా నాలుగు అమృతం చుక్కలు నేలపై పడతాయి. ఆ నాలుగు ప్రాంతాలనే ప్రయాగరాజ్, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లు. అందుకే వాటిని పవిత్ర పుణ్యక్షేత్రాలుగా కుంభమేళాలు నిర్వహిస్తారు. మాఘమేళాను మాఘమాసంలో ప్రయాగరాజ్‌లోను, అర్ధకుంభ్‌మేళాను ప్రతి ఆరేళ్లకు హరిద్వార్, ప్రయాగరాజ్‌లలో నిర్వహిస్తారు. పూర్ణకుంభ్‌మేళాను ప్రతి 12 ఏళ్లకు మొత్తం నాలుగుక్షేత్రాల్లోను అట్టహాసంగా నిర్వహిస్తారు. అయితే మహాకుంభ్‌మేళా మాత్రం 144 ఏళ్లకు ఒక్కసారే వస్తుంది. ఒక్కప్రయాగరాజ్‌లోమాత్రమేనిర్వహిస్తారు. త్రివేణి సంగమంలో పవిత్రస్నానంచేసి అక్కడే ఉన్న మాధవుడిని దర్శించి అక్షయ్‌వట్‌ను దర్శించుకోడాన్ని మహాకుంభమేళాలో ప్రధాన భాగంగా భావిస్తారు. తర్వాత బడే హనుమాన్ ఆలయాన్ని సందర్శిస్తారు. దీపంతోపాటు ఇతర దానాలుచేస్తారు. సంకీర్తనలు, భజనలు, యోగా మెడిటేషన్‌కు ప్రాధాన్యం ఉంటుంది. నాగసాధువులు వచ్చి పుణ్యస్నానాలుచేయడాన్ని కుంభమేళా ఆరంభంగా భావిస్తారు. తర్వాత అఖాడాలకు నిర్దిష్టమైన సమయం ఉంటుంది. ఆ తర్వాతనే సామాన్య భక్తులు స్నానాలకు అనుమతులిస్తారు. అన్ని స్నానాల్లోను షహీస్నాన్‌గా పిలిచే పుణ్యస్నానం ఆచరించడంద్వారా ఆత్మశుద్ధి అవుతుందని, పాపాలనుంచి విముక్తిపొందుతారని నమ్ముతారు. కీలకమైన స్నానాల్లో 13న పుష్యపౌర్ణమి స్నానం, 15న మకరసంక్రాంతిస్నానం, 29న మౌని అమావాస్యస్నానం, ఫిబ్రవరి 3న వసంతపంచమి స్నానం, ఫిబ్రవరి 12న మాఘపౌర్ణమిస్నానం, 26వ తేదీ మహాశిరాత్రి స్నానం చివరి స్నానంగాచెపుతారు.

భద్రతాపరమైన ఏర్పాట్లలో లోపాలు రాకుండా మొత్తం 2750 సిసిటివికెమేరాలు ఏర్పాటుచేసింది. సమస్యాత్మక ప్రాంతంలో ఎఐ ఆధారిత కెమేరాలున్నాయి. 80కిపైగా విఎండి టివిస్క్రీన్లు ఏర్పాటుచేసింది. 1920 నంబరుతో హెల్ప్‌లైన్‌తోపాటు 50 మందితో ప్రత్యేక కాల్‌సెంటర్ ఏర్పాటుచేసింది. సుమారు 12వేలమందికిపైగా బందోబస్తుకు నియమితులవుతున్నారు. వీరుకాకుండా కొన్ని కేంద్ర బలగాలు కూడా వస్తున్నాయి. నిఘాకోసం డ్రోన్లు,ఎఐ సాయంతో కెమెరాలను వినియోగిస్తోంది. స్నానాల్లో ఎలాంటి అపశృతి చోటుచేసుకున్నా వెంటనే పసిగట్టి రక్షించేందుకువీలుగా నీటిలో నిఘా డ్రోన్లు కూడా అందుబాటులో ఉంచింది. సైబర్‌మోసాలకు తావులేకుండా 56మంది సైబర్ సెక్యూరిటీ నిపుణులు రంగంలో ఉన్నారు. మొత్తం 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లు ఏర్పాటుచేసారు. కుంభ్‌మేళాకు 40 కోట్లమంది వస్తారని అంచనా. ఒక్కప్రయాగరాజ్‌లోనే వసతులకోసం రెండులక్షలకుపైగా టెంట్లు నిర్మించారు. పారిశధ్యసిబ్బంది 15వేలమందివరకూ ఉన్నారు. 50వేల మంచినీటి కనెక్షన్లకు పైపులైన్లువేసారు. కాగాయుద్ధక్షేత్రాలయిన రష్యా, ఉక్రెయిన్‌లనుంచి కూడా ప్రయాగరాజ్‌కు యాత్రీకులు వచ్చారు. యునెస్కో వారసత్వ ఆధ్యాత్మిక పండుగగా పేరొంటున్న మహాకుంభ్‌లోప్రతిరోజూ ఒక పవిత్ర ఘట్టమేనని చెప్పతకప్పదు.

## వారాఫలం

**మేషం :** బంధువులు, మిత్రులతో విభేదాలు ఏర్పడతాయి. ఒప్పందాల విషయంలో ఆచితూచి వ్యవహరించండి.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో మరింత శ్రద్ధ అవసరం. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**మిథునం:** పేనుకు పెత్తనమిస్తే తలంతా కొరికిందన్న చందంగా ఇతరులకు బాధ్యతలను అప్పగించి నష్టపోతారు.

**కర్కాటకం :** మీ వ్యక్తిగత విషయములను బయటకు వెల్లడి చేసే వ్యక్తులతో జాగ్రత్త ఉండండి.

**సింహం:** బాధ్యతలు అధికమవడం వలన శ్రమఅధికంగా ఉంటుంది. మంచి మాట తీరును కనబరుస్తారు.

**కన్య :** చిన్న చిన్న వివాదాలు చిలికి చిలికి గాలివానగా మారకుండా జాగ్రత్తలు వహించండి.

**తుల :** నలుగురిలో నారాయణ, పదుగురితో గోవింద అన్న విధంగా మీ ప్రవర్తన, నడవడిక ఉంటాయి.

**వృశ్చికం:** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తొలగిపోతాయి. విద్యార్థులు అధికంగా శ్రమించవలసి వస్తుంది.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగించినా అవసరాలకు ఏదో విధంగా డబ్బు అందుతుంది.

**మకరం:** కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. మీ శక్తి సామర్థ్యాలు వెలుగులోనికి రాగలవు.

**కుంభం:** వృత్తి ఉద్యోగాలలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. క్రయవిక్రయాలలో లాభాలు.

**మీనం :** గృహం, స్థలాలు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొలి, హైదరాబాద్

13-1Pg3exHMNWJQE.qxd:13-1Pg3exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# పరకామణి సేవ చాటున బంగారు బిస్కెట్ చోరీ

## సిసి కెమెరాకు దొరికిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్య

### లోతుగా విచారణ చేపట్టిన పోలీసులు

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిచెంత చిన్నపాటి స్వీపర్ ఉద్యోగమైనా సంతోషంగా చేస్తామని విశ్వాసం, భక్తిభావం చాటుకుంటున్న సిబ్బంది ఉన్న టిటిడిలో అందుకు భిన్నంగా స్వామివారి కానుకలు లెక్కించే పరకామణిలో సేవచేసుకునే ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి 100గ్రాముల బంగారు బిస్కెట్‌ను చోరీ చేశాడు. అంతేగాక ఏమాత్రం భయం లేకుండా ఆ బిస్కెట్‌ను పరకామణికి నగదు తరలించే ట్రాలీలోనే పెట్టుకుని రావడం దొంగబుద్దినేర్చిన ఆ ఉద్యోగి తెలివిని పసిగట్టిన సిసికెమెరాలు విజిలెన్స్ వ్యూహంతో పట్టుబడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి టిటిడి ఆలయ విజిలెన్స్‌వర్గాలు తిరుమల క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది.





కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వస్తున్న వేలాది మంది భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలను హుండీలో సమర్పిస్తారు. ఈ కానుకలను ఆలయంలోపల నుండి వెలుపల ఉన్న పరకామణి భవనంకు పెద్దపెద్ద గంగాళాల్లో, గోనెసంచుల్లో తరలిస్తారు. పరకామణి భవనంలో నోట్లను, చిల్లరనాణేలను, విదేశీ కరెన్సీని, బంగారు, వెండి ఆభరణాలను వేరుచేసేందుకు గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని టిటిడి అధికారులు 2021లో ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఆయన 70మందిని ఔట్‌సోర్సింగ్ క్రింద నియమించుకుని వారికి టిటిడి శాశ్వత ఉద్యోగులతో, పరకామణి డిప్యూటీ ఇఒతో శిక్షణ ఇప్పించారు. ఇలా పాత అగ్రిబోస్(యూనియన్ బ్యాంకు)కాంట్రాక్టులోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తిరుపతి కొర్లగుంట మారుతీనగర్‌కు చెందిన వీలిశెట్టి పెంచలయ్య(40)పనిచేస్తున్నాడు. ప్రతిరోజూలాగే ఇటీవల ఒకరోజు క్రిందట అతను పరకామణిలో విధుల్లో ఉన్నపుడు కానుకలను తీసుకురావడానికి ఖాళీట్రాలీలో బంగారుబిస్కెట్ ఉండటాన్ని ఆలయ విజిలెన్స్ వర్గాలు గుర్తించాయి. అక్కడ విజిలెన్స్ సిబ్బంది పట్టుకున్నారు. ప్రాథమిక విచారణ తరువాత పూర్తిస్థాయిలో అతని వెనుక ఎవరైనా ఉన్నారా?సహకరించెందెవరు,గతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడ్డాడా అనే కోణంలో తిరుమల క్రైమ్ పోలీసులు పెంచలయ్యను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. కాగా నిజాయితీతో, సేవాభావంతో పనిచేయాల్సిన అతను ఈ మహాతప్పిదానికి పాల్పడటం భక్తులనుండి పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తిరుమల ఆలయంలోని హుండీలో చోరీలు జరగడం, పరకామణిలో సిబ్బంది చేతివాటంతో విలువైన, అమూల్యమైన కానుకలను కొట్టేయడం తొలిసారి కాదు. ఇలా పలువురు సిబ్బంది విజిలెన్స్‌కు దొరికిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. తిరుమలలోని పరకామణి భవనం పూర్తిగా సిసికెమెరాల నిఘాలోనే నడుస్తుంది. అలాంటిది ఈ దొంగతనాలను ఎలా చేసుకెళుతున్నారనేది ఆ వడ్డీకాసుల వెంకన్నే పట్టించాలి.

# స్వామివివేకానంద జయంతి సందర్భంగా యువతకు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన ఉత్సవం సందర్భంగా యువతకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ పునర్నిర్మాణం, పేదరిక నిర్మూలనలో యువశక్తి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. దేశంలో తొలిసారిగా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏకాదశ రుద్రప్రభల తీర్థ మహోత్సవానికి మరో అరుదైన గుర్తింపు

## కేంద్ర పర్యాటక శాఖ వెబ్ సైట్‌లో చోటు

### పండుగల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి నార్జించిన ఏకాదశ రుద్ర ప్రభల తీర్థ మహోత్సవానికి మరో అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ్ విభాగంలోని ఈవెంట్స్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో చోటుచేసుకొంది. ఈ మేరకు గంగలకుర్రు అగ్రహారంకు చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభలు, జగ్గన్నతోట తీర్థ విశిష్టత పై దేశ ప్రధాని



నరేంద్రమోదీ, కేంద్ర పర్యాటక,సాంస్కృతిక శాఖామంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు మరోసారి లేఖలు రాశారు. ఇదిలావుండగా గతంలో శివకేశవ యూత్ దేశ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాయగా మోడీ స్పందించి, 2020 జనవరి 13న ప్రత్యుత్తరంగా 'ఏకాదశ రుద్రుల' ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షిస్తూ లేఖ రాసారు. అతి ముఖ్యంగా 2023 జనవరి 26 జరిగిన 74 వ గణతంత్ర వేడుకలలో ఏకాదశ రుద్ర ప్రభల నమూనాను ఆంధ్రప్రదేశ్ శకటంగా ప్రదర్శించడంతో ఏకాదశ రుద్రులకు విశ్వవ్యాప్త ఖ్యాతి లభించింది. కాగా తాజాగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించే విభిన్న సంప్రదాయ పండుగలకు లభించే జాబితాలో ఏకాదశ రుద్రప్రభలకు,తీర్థానికి చోటు లభించడం ఎంతో గర్వ కారణం. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేసారు.


# నిర్మాణాలకు అనుమతుల అధికారం స్థానిక సంస్థలకే

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** నగరాభివృద్ది సంస్థలకు గతంలో అప్పగించిన భవన నిర్మాణాలు , లేఅవుట్లు ఇతర అనుమతుల మంజూరు అధికారాలను మున్సిపాలిటీలు కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలకు తిరిగి బదలాయిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. అన్ని రకాల కేటగిరీల భవన నిర్మాణాలకు మున్సిపాలిటీలు కార్పొరేషన్లు అనుమతులు మంజూరుచేస్తాయి. నగర పంచాయతీలు గ్రూప్ డెవలప్‌మెంట్ స్కీమ్ అండ్ హై రైజ్ భవన నిర్మాణాలకు మినహా మిగిలిన నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయి. నగర పంచాయతీల్లో మూడు ఎకరాలు దాటితే డీటీసీపీ అనుమతి అవసరం, గ్రామ పంచాయతీలు తమ పరిధిలోని 300 చదరపు మీటర్ల ప్లాట్ ఏరియా 10 మీటర్ల ఎత్తులోపు జరిగే నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తాయి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అన్ని రకాల లేఅవుట్‌లకు అనుమతులు ఇస్తాయి. నగరపంచాయతీల్లో 3 ఎకరాలు దాటితే డీటీసీపీ అనుమతి పొందాలి.

అనధికారిక కట్టడాలపై మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీలకు చర్యలు తీసుకునే అధికారం ఉంది. గ్రామ పంచాయతీల్లో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సహకారంతో చర్యలు తీసుకోవాలి. పాలనాప రమైన సౌలభ్యం కోసం ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు సవరిస్తున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ యాక్ట్-2016 లో పేర్కొన్న క్లాజులను అనుసరించి అధికారాల మార్పును గురించి ఉత్తర్వులో వివరించారు.

# ఎన్నికలంటేనే భయమేస్తోంది

## లూటీ చేసేవారే పోటీ చేస్తున్నారు: మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి



**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల అవుతున్నా ఇరు రాష్ట్రాలకు సంబంధించి పరిష్కరించుకోవాల్సిన అనేక సమస్యలు ఉన్నాయి. అవినీతి విపరీతంగా పెరిగిపోతుంది. ఎన్నికలంటేనే భయం వేస్తుంది. డబ్బులను లూటీ చేసే వారే ఎలక్షన్ లో పోటీ చేస్తున్నారు. అలాంటి వారికే మీరు ఓటు వేస్తున్నారు. పార్టీ వేరైనా నా సిద్ధాంతాలు మారవని మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయకులు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్ల అవుతున్నా ఇరు రాష్ట్రాలకు సంబంధించి పరిష్కరిం చుకోవాల్సిన అనేక సమస్యలు ఉన్నాయని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉందని, అందువలన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి చేయాలన్నారు. సంక్రాంతి సందర్భంగా విజయవాడలో సమతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి వెళ్లే విమానంలో తాను కూడా వెళ్లాల్సి ఉందని, కానీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ కూర్పు కోసం ఆగడం జరిగిం దన్నారు. తనకు ముఖ్యమంత్రి సీటు కావాలని ఎవరినీ అడగలేదన్నారు. రాత్రి 11 గంటల సమయంలో సోనియా గాంధీ ఫోన్ చేసి ఏపీకి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవాలని చెప్పారని పేర్కొన్నారు.

# ఏపిలో క్రీడారంగ అభివృద్ధికి నిధులు కేటాయించండి



## నేషనల్ యూత్ డే ఫెస్టివల్‌లో ప్రధాని మోడీని కలిసిన ఎంపి హరీష్ బాలయోగి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

**సచివాలయం, జనవరి 12. ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లోని యువతను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని అమలాపురం ఎంపీ, సెంట్రల్ స్పోర్ట్ పార్లమెంటరీ సభ్యులు జీఎమ్ హరీష్ బాలయోగి,శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ప్రధాని నరేంద్రమోడికి విన్నవించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం జరిగిన నేషనల్ యూత్ డే ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధాని నరేంద్రమోడిని కేంద్ర క్రీడాశాఖా మంత్రి మన్సుక్ మాండవీయ, అమలాపురం ఎంపీ, సెంట్రల్ స్పోర్ట్ పార్లమెంటరీ సభ్యులు జీఎమ్ హరీష్ బాలయోగి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఏపీలో క్రీడా రంగం అభివృద్ధికి కేంద్రం సహకరించాలని వినతిపత్రం అందజేశారు. గతంలో ఏపీలోని క్రీడాకారులకు యూత్ హాస్టల్స్ ప్రయోజనకరంగా ఉండేవని, ప్రస్తుతం అవి శిధిలావస్థకు చేరుకోని మరుగునపడటంతో క్రీడాకారులకు వసతి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నారని ప్రధానికి వివరించారు. క్రీడాకారుల ప్రయోజనార్ధం ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లోనూ యూత్ హాస్టళ్లను నిర్మించాలని కోరారు. ఏపీలోని యువతను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వైపు ప్రోత్సహించేందుకు కేంద్రం సహకరించి, క్రీడలను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని ప్రధానిని కోరారు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి ఆహ్వానం మేరకు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 కార్యక్రమానికి ఏపీ నుండి 68 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్‌ను కలిసి ఏపిలో విద్యాశాఖ మరియు క్రీడాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను కేంద్ర విద్యాశాఖ మంత్రికి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించినట్లు అధికారులు తెలిపారు.

# మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేత 'భావన రెడ్డి చిన్నతంబు'

## మలేసియాలో 40 దేశాలతో పోటీ..ఇండియా ఘన విజయం

### చంద్రగిరిలో భావన రెడ్డికి పట్టణ ప్రజల ఘన స్వాగతం



**చంద్రగిరి, జనవరి 12 ప్రభాతవార్త:** మిస్ గ్లోబల్ ఏసియా 2025 అందాల పోటీలలో చంద్రగిరికి చెందిన భావన రెడ్డి చిన్నతంబు (ఇండియా) విజేతగా నిలిచారు. నిక్సన్ సిమ్ అండ్ లియో రేనాల్డ్ వారి ప్రపంచ అందాల పోటీలు 40 దేశాలకు చెందిన యువతులతో జనవరి 9న మలేషియాలో నిర్వహించారు. ఈ పోటీలకు ఇండియా తరపున తిరుపతి జిల్లా, చంద్రగిరి, పాతపేట, బాలాజీ నగర్‌కు చెందిన ప్రముఖ రియల్టర్ సి.గోపికృష్ణ, లక్ష్మి దంపతుల కుమార్తె, 2023 మిస్ ఇండియా ఐకానిక్ దివా విజేత భావనరెడ్డి చిన్నతంబు దక్షిణ భారత దేశం నుండి ఎంపికయ్యారు. నిక్సన్ సిమ్ అండ్ లియో రేనాల్డ్ నిర్వహించిన ప్రశ్నల పరంపరలో అన్ని రౌండ్లు తనదే పైచేయిగా నిలిచిన భావన రెడ్డి సభికుల హర్షాతిరేకాల నడుమ యావత్ ప్రపంచం వీక్షిస్తుండగా ఇండియాను విజేతగా ప్రకటించారు. ఆ మేరకు మిస్ గ్లోబల్ ఏసియా 2025 కిరీటాన్ని ధరించిన భావన రెడ్డి ఆనందతో ద్రవించిన హృదయం, చెమ్మగిల్లిన కంటతడిని పంటిబిగువున దాచుకుని యావత్ జాతికి, ప్రపంచానికి తన కీర్తిని తెలియజేస్తూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. యావత్ దేశం గర్వించదగ్గ రీతిన భావనరెడ్డి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి పొదిగిన కిరీటాన్ని ధరించి ఆదివారం చంద్రగిరి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని ప్రజలు, స్నేహితులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తూ బ్యాండు భాజాలు, భాణా సంఛా పేళుళ్ళ నడుమ జరిగిన భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి కొత్తపేట నుండి పాతపేట వరకు అట్టహాసంగా సాగిన ఈ ర్యాలీలో "మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేత" మావూరి అమ్మాయి కావడం గర్వకారణం అంటూ ఆమెతో ఇంటికి చేరుకుని కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# తిరుమల సమాచారం

## సంక్రాంతి అందరి జీవితాల్లో సంతోషం నింపాలి

### వైకుంఠద్వార దర్శనంలో మంత్రి అనగాని

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలందరికీ సంక్రాంతి పండుగ ఆనందం కలిగించాలని, అందరి జీవితాల్లో సంతోషం నింపాలని రాష్ట్ర రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరువేలకోట్ల రూపాయలకు పైగా బకాయిలను విడుదల చేశారన్నారు. తిరుమల



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారంలో ఆదివారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మలివిడత కోలుకున్న భక్తులకు వైకుంఠద్వార దర్శనం

### పరిహారం అందజేసిన టిటిడి

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో టోకెన్లకోసం జరిగిన తొక్కిసలాటలో గాయపడి మెరుగైన వైద్యచికిత్స అనంతరం తాజాగా కోలుకున్న 28మంది భక్తులకు టిటిడి వైకుంఠద్వార దర్శనం చేయించింది. ఆదివారం ఉదయం వీరందరికీ ఆలయంలోపల మూలవిరాట్టుతోబాటు వైకుంఠద్వారదర్శనం సంతోషంగా, సాఫీగా చేయించడంతో గాయల నుండి కోలుకున్న భక్తులందరూ ఆనందం వ్యక్తం చేశారు. మాకందరికీ పరిహారం కూడా అందించారని, దేవుని దర్శనం చేయించడం జన్మలో మరచిపోలేమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు,ఆలయ వర్గాలు దగ్గరుండీ ప్రత్యేక దర్శనం కల్పించారు.

## మూడవరోజు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం



### టిక్కెట్, టోకెన్ ఉన్నవారికే దర్శనం

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు ఆదివారం భక్తుల సంఖ్య కొనసాగుతోంది. ఎంతో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ముందుగానే ఆన్‌లైన్‌లో300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు,శ్రీవాణి ,ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేసింది. ఈ టోకెన్లు పొందిన తెలుగురాష్ట్రాల భక్తులేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర ,ఒడిశ్శాకు చెందిన భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ఇలా కొండపైకి వచ్చిన భక్తులకు టిటిడి అధికారులు సాఫీగా, ప్రశాంతంగా మహాలఘులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. టిక్కెట్లు, టోకెన్లు, విఐపి బ్రేక్ దర్శనాలు సదుపాయం కల్పించినా సరాసరి 60వేలమంది వరకు భక్తులు శ్రీవారిని వైకుంఠద్వారంలో దర్శించు కోగలుగుతున్నారు. తొలిరోజు 60,094 మంది భక్తులు, రెండవ రోజు 53,013మంది. మూడవ రోజు ఆదివారం 37వేలమంది భక్తులకు సాయం త్రం వరకు మహాలఘులో వెంకన్నను దర్శిం చుకునేలా ఆలయ వర్గాలు చూశారు. వరుసగా నాలుగు రోజులు సెలవులొచ్చినా పండుగల నేపథ్యంలో తిరుమలలోనామమాత్రంగానే భక్తులు ఉన్నారు.

## చిత్తూరు ఎస్పీ మణికంఠకు అరుదైన అవకాశం

### టిటిడి సివిఎస్‌ఒగా అదనపు బాధ్యతలు

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరుజిల్లా ఎస్పీ,తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ విఎన్. మణికంఠచందోలుకు అరుదైన అవకాశం లభించింది. టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒగా కూడా ఆయనకు భాగ్యం కలిగింది. 2017లో అప్పటి చిత్తూరుజిల్లా ఎస్పీ ఎస్‌వి రాజశేఖరబాబుకు టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒగా అదనపు బాధ్యతల్ని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కల్పించిన విషయం విదితమే. ఇప్పుడు ఇటీవల టిటిడిలో జరిగిన పరిణామాలతో టిటిడి సివిఎస్‌ఒగా పనిచేసిన ఎస్. శ్రీధర్‌పై బదిలీ వేటుపడింది. ఆ స్థానంలో చిత్తూరుజిల్లా ఎస్పీ మణికంఠచందోలుకు డిజిపి ద్వారకా తిరుమల రావు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆదివారం ఉదయం ఆయన తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒగా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు.



ఆయనను మర్యాదపూర్వకంగా టిటిడి విజిలెన్స్ విఎస్‌ఒలు, ఏవిఎస్‌ఒలు, విఐలు కలిసి అభినందనలు తెలిపారు. కాగా 2018 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన చందోలు గత ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికల సమయంలో చిత్తూరుజిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆయన పనితీరు, అన్నివర్గాలను, అన్నిశాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణపై పట్టుసాధించడంతో ఒకేసారి రెండు కీలక అదనపు బాధ్యతలను నమ్మకంతో డిజిపి అప్పగించడం విశేషం.

## తిరుమల వినాయకగుడిలో హుండీ చోరీ



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం గోవిందనామస్మరణ, భక్తులరద్దీతో కిటకిటలాడే తిరుమలలోని బాలాజీనగర్‌లో ఉన్న సిద్దివినాయక ఆలయంలో చోరీ జరిగింది. శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయం ప్రధాన గేట్‌తాళాలను పగలగొట్టి లోపల సన్నిధి తాళాలను తొలగించారు. లోపల ఉన్న హుండీని ఎత్తుకెళ్ళి అందులోని సుమారు 50వేల రూపాయల వరకు కానుకల నగదును చోరీచేసుకెళ్ళారని ధర్మకర్త ధన తిరుమల క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తిరుమలలోని స్థానిక ఆలయంలో చోరీ జరగడం ఇదీ మరింత సంచలనంగా మారింది. తిరుమలలో కూలీ పనులు చేసుకునే బయటిప్రాంతాలవాళ్ళు గానీ, తమిళనాడుకు చెందిన దొంగలు గానీ ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# పోలీసుల వైఫల్యం: పట్టపగలే తమిళనాడుకు అక్రమంగా ఇసుక తరలింపు

**పాలసముద్రం, జనవరి 12 ప్రభాతవార్త:** పాలసముద్రం మండలం నుండి అక్రమంగా ఇసుక తమిళనాడు రాష్ట్రానికి తరలివెళ్తున్నప్పటికీ పోలీసులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇసుక అక్రమార్కులు ఇసుకను లారీలు, ట్రిప్పర్లతో పోలీసుల కళ్ళ ఎదుటే దర్జాగా ఇసుకను అక్రమంగా తమిళనాడు రాష్ట్రానికి తరలించుకు వెళ్తుండటంతో ప్రజలు ఔరా! అని ముక్కున వేలు వేసుకొనే పరిస్థితి ఏర్పడింది. పాలసముద్రం మండలం నుండి అధికార పార్టీకి చెందిన నాయకులు ఇసుకను ఎలా కొల్లగొడుతున్నారో దీనికి అధికారులు, పోలీసులు ఎలా వత్తాసు పలుకుతున్నారో చెప్పడానికి ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తోంది. మండల పరిధిలోని సింహరాజుపురం పంచాయతీలో శనివారం సాయంత్రం 3, 4 గంటల ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది ఇసుక అక్రమార్కులు ఒక ట్రిప్పర్ ద్వారా ఇసుకను తమిళనాడు రాష్ట్రానికి తరలిం చారు. వీరు ప్రతిరోజు జిడినెల్లూరు మండలం నీవానది నుండి పాలసముద్రం మండలం సింహరాజపురం గ్రామంలోని ఒక ప్రదేశంలో ఇసు డంప్‌ను నిల్వ చేస్తారు. ఇక్కడి నుండి పట్టపగలు ఇసుకను తరలిస్తే ఎవరికి అనుమానం రాదని భావించి ట్రిప్పర్‌ను ఇసుకతో నింపి తమిళనాడు రాష్ట్రానికి తరలించే పనిని అనునిత్యం పెట్టుకున్నారు. సింహరాజపురం నుండి ఇసుక అక్రమంగా తరలిస్తుండటంతో స్థానికులు కొంత మంది తమిళనాడు రాష్ట్ర సిఐడి పోలీసులకు సమాచారం అందించారు. ఇసుక తరలిస్తున్న ట్రిప్పర్ డ్రైవర్ తనను ఎవరో అనుసరిస్తున్నట్లు గుర్తించి డ్రైవర్ ట్రిప్పర్‌లోని ఇసుకను తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దుగా వున్న కోసరపల్లి గ్రామంలో ఇసుకను డంప్ చేసి అక్కడి నుండి ట్రిప్పర్‌తో పరారీ అయ్యాడు. అనంతరం తమిళనాడు పోలీసులు చిత్తూరు జిల్లా పోలీసులతో ట్రిప్పర్ విషయంపై మాట్లాడినట్లు తమిళనాడు పోలీసులు తెలిపారు. తమిళనాడు పోలీసుల నుండి తప్పించుకుని వెళ్ళిన ట్రిప్పర్ కోసం తమిళనాడు పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. పాలసముద్రం మండల ప్రజలు మాత్రం మండలం నుండి పట్టపగలు తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలివెళ్తున్నప్పటికీ ఇక్కడి పోలీసులు




పట్టించుకోకపోవడంతో తమిళనాడు రాష్ట్ర పోలీ సులు రంగంలోకి దిగి పట్టుకోవడం ఏమిటని! పాలసముద్రం మండల పరిధిలో పోలీసులు నిజంగానే అక్రమ ఇసుక రవాణా దారులకు వత్తాసు పలుకుతున్నారా! లేక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా! అనేది అర్థం కావడం లేదని గుసగుసలాడుతున్నారు.

వార్త


ఆరోగ్యం, మంచి శరీరం బంగారం కంటే మంచివి. మంచి మనసు అంతులేని సంపద కంటే విలువైనది.

-రాబర్ట్ ఫ్రాస్ట్

# ముప్పుతెచ్చిన అంతర్గత అసమ్మతి!

ఏ దేశంలో అస్థిరత పెరిగినా ఆదేశ పాలకులకు ప్రజల్లో విశ్వాసం పొందడం అనేది అగ్ని పరీక్షగానే మారుతుంది. పదవీచ్యుతి పొందిన నేతలు ఇతర దేశాల్లో ఆశ్రయం పొందుతున్నవారు కొందరైతే మరికొందరు జైళ్లలోనే మగ్గుతున్న వైనం ఇప్పటికీ మనం చూస్తూనే ఉన్నాం. పదవీకాంక్ష మిలిటరీ తిరుగుబాట్లతో కొన్ని దేశాలు రాజకీయ అస్థిరతతో అతలాకుతలం అవుతుంటే మరికొన్ని దేశాల్లో ప్రజల నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకత అధినేతలకు పదవీగండం తెచ్చిపెడుతోంది. విధిలేని పరిస్థితుల్లో రాజీనామా చేసిన నేతల గురించి చెప్పుకోవాలంటే ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌తోపాటు కెనడా కూడా నిలిచాయి. బంగ్లాదేశ్‌లో అయితే రిజర్వేషన్ల ఉద్యమం చివరకు ప్రధాని దేశంవీడివెళ్లేంత వరకూ దారితీసింది. ఇప్పుడున్న తాత్కాలిక ప్రభుత్వం మరోసారి ఆ పార్టీకానీ ఆమె కాని పాలనాపగ్గాలు చేపట్టేందుకు వీలులేని విధంగా వ్యూహాలు అమలు చేస్తున్నదన్నది మనం ప్రత్యక్షంగానే గమనిస్తున్నాం. ఇదేకోవలోకి వస్తున్నది. మరో అభివృద్ధి చెందిన దేశం కెనడా. ఉత్తర అమెరికా దేశంగా భాసిల్లుతున్న ఈదేశంలో ఇప్పుడు ప్రజల్లో తీవ్రవ్యతిరేకత నెలకొంది. దేశప్రధానిపాలనా తీరును ఎండగడుతున్నారు. కారణాల వరకూ వెళ్లితే ఇళ్ల సమస్య పెరిగిపోయింది. వలసదారులు పెరిగిపోతుండటంతో అనివార్యంగా భారీకోతలు వేసిన ప్రస్తుత లిబరల్ పార్టీ అధినేత ట్రూడో మరింతగా కోతలువిధించే పరిస్థితి కల్పించారన్నది ప్రతిపక్షాల వాదన. అంతటితో ఆగకుండా అమెరికాకు కొత్త అధ్యక్షుడుగా వస్తున్నడొనాల్డ్ ట్రంప్ ముందు నుంచే తమలో విలీనం కావాలన్న ఒత్తిడిని పెంచారు.వలస విధానాలు మార్చుకోకపోతేదిగుమతి సుంకాలు పెంచేస్తామని 25శాతం సుంకాలువేస్తామంటూ చేసిన హెచ్చరికలు కెనడా ప్రజలను కుదిపేస్తున్నాయి. మరోపక్క ట్రూడోపై సొంత పార్టీలోను వ్యతిరేకత పెరిగిపోతోంది. ముఖ్యంగా భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్నారన్న భావన కూడా పెరిగింది. తన ఖలిస్థానీ మద్దతు అజెండా వల్ల ఇప్పుడు దేశం అస్థిరతను ఎదుర్కొంటున్నదని, ధరలుపెరిగిపోయి, ఉపాధి తగ్గి, పక్కా గృహాలకు కొరత ఏర్పడటం వంటివి సొంతపార్టీలోట్రంప్ వైఫల్యాలుగానే చెపుతున్నారు. అంతేకాకుండాఆర్థికమంత్రి క్రిస్టినా ఫ్రీలాండ్ రాజీనామా చేయడం సొంతపార్టీలో మరింత వ్యతిరేకతను పెంచింది. ఇప్పటికే 27మంది ఎంపిలు రాజీనామా చేయాలని లేనిపక్షంలో అవిశ్వాసం ప్రవేశపెడతామన్న హెచ్చరికలు కూడా వెంటాడుతున్నాయి. ఈక్రమంలో ట్రూడో తను రాజీనామా చేయడమే సహేతుకమని భావించారోఏమోకానీ ప్రధాని పదవితోపాటు లిబరల్‌పార్టీ అధ్యక్ష పదవికి సైతం రాజీనామా చేసేస్తామని ప్రకటించడం అధికారపార్టీలో ఉన్న వ్యతిరేకతను కొంతమేర సర్దుబాటు చేసుకోగలిగినట్లు కనిపిస్తున్నా మళ్లీ ఎన్నికలంటూ వస్తే ట్రూడోకు పగ్గాలు దక్కడం అన్నది మాత్రం అసాధ్యమేనన్న భావన లిబరల్ పార్టీలో కనిపిస్తోంది. అగ్రరాజ్యం అమెరికాతో వివాదాలు, భారత్‌తో దౌత్యపరంగా విభేదాలు,మెక్సికోతో వాణిజ్యంవంటివి ట్రూడోకు చిక్కులే తెచ్చిపెట్టాయి.మరీ ముఖ్యంగా ట్రంప్ వచ్చిరావడంతోనే కెనడాపై ఎలాంటి వైఖరితో ఉంటారు? ఆయన విధించే సుంకాలు కెనడాకు ఏస్థాయిలో భారం అవుతాయి.ఎగుమతులపై పడేభారం వంటివాటితో కెనడా ఆర్థికవ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందన్న భావన ఆదేశ ప్రజల్లో పెరిపోతోంది. ప్రజల్లో పెరుగుతున్న అవిశ్వాసం చివరకు పార్టీకిసైతం ఎసరుతెస్తుందన్న ధ్యాసతో సొంతపార్టీ ఎంపిలే ఆయనపై అభిశంసనకు కూడా సిద్ధపడ్డారంటే దేశంలో ట్రూడోకు ఎంతమేర వ్యతిరేకత ఉన్నదోఅవగతం అవుతోంది. అతిపిన్న వయసులో ప్రధాని పదవిని చేపట్టి కెనడా చరిత్రలో రికార్డులు తిరగరాసిన ట్రూడో ఇప్పుడు రాజకీయంగా తీవ్ర ఆటు పోట్లను ఎదుర్కొంటున్నారు. 2015 నుంచి తన తండ్రి పియరీ ట్రూడో వారసత్వం పుణికిపుచ్చుకుని యధేచ్ఛగా కొనసాగిన ట్రూడో ఇప్పుడు వ్యతిరేక పవనాలకు తలొగ్గక తప్పడంలేదు. మరోపక్క ఇళ్ల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, కెనడాలో ఇళ్ల సమస్య మరింత తీవ్రతరం కావడం వంటివి 70శాతం కెనడా ప్రజల్లో ట్రూడో నాయకత్వంపై తీవ్ర వ్యతిరేకతను తెచ్చిపెట్టాయి. ఐదులక్షలవలస దారులకు ఇచ్చే అనుమతులు 3.95లక్షలకు కుదించారు. బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించాల్సిన తరుణంలో ఆర్థిక మంత్రిని మార్చడం పార్టీలో ఆయనపట్ల వ్యతిరేకతను మరింత పెంచింది. రాజకీయంగా ఎదుర్కొంటున్నముప్పేట దాడితోపాటువ్యక్తిగత చికాకులు కూడా వెంటాడాయి. భార్య సోఫీ గ్రెగోరీతో వేరుపడటం కొంత అప్రతిష్టను తెచ్చిపెట్టింది. కెనడా పరిణామాలను అన్నింటిని నిశితంగా గమనిస్తే అంతర్గతంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించకపోతే ఏ పార్టీ అయినా ఎంతటి నాయకుడు అయినాసరే ప్రజాగ్రహానికి తలొగ్గాల్సిందే.ఇప్పుడు కెనడా ప్రధాని ఈ వాస్తవాన్ని ఆలస్యంగా తెలుసుకోవడంతో పరిస్థితులు చేయి దాటిపోయాయి. దీనితో ఇప్పుడు కెనడాకు కొత్తనాయకుడి ఎన్నిక అనివార్యమైంది. కెనడా ప్రజల అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే నాయకునికే అవకాశాలెక్కువ.భారత్‌తో సత్సంబంధాలున్న దేశంగా అటు అమెరికాకు,ఇటు మెక్సికోకు కూడా వాణిజ్యపరంగా అతిముఖ్య దేశంగా కొనసాగిన కెనడాకువచ్చే ప్రధాని ఉభయకుశలోపరితారక మంత్రం పఠించాల్సిందే. లేనిపక్షంలో ఇప్పుడున్నప్రధాని ఎదుర్కొంటున్న పరిణామాలే మళ్లీపునరావృతమవుతాయి. ఏదేశం అయినాసరే ప్రజాగ్రహం ముందు ఎంతటి పలుకుబడి నేతలైనా దిగిరావాల్సిందే లేనిపక్షంలో ఆదేశంలో నిరంతర అనిశ్చితి,తిరుగుబాట్లు, ఆందోళనలు తప్పవని పాలకులు ఎంత సత్వరమే గుర్తిస్తే అంత మంచిది.

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

తమ కాళ్ల మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.



ట్రోయ్ మార్డెన్

# ప్రజావాక్కు



## మానవ తప్పిదమే

మానవ తప్పిదం కారణంగానే తిరుపతి నగరంలో తొక్కిసలాట సంఘటన జరిగిందన్నది విస్పష్టం. తిరుమలకు వైకుంఠ ఏకాదశి నాడుభక్తులు పోటెత్తడం ఆనవాయితీగా వస్తున్నది. అంతేకాక క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో టిటిడి ఉద్యోగులకు అపారమైన అనుభవంవున్నది. అయితే ఈ పరిస్థితిఎందుకు తలెత్తింది అన్నఅంశంపై ప్రభుత్వంలోతైన దర్యాప్తుజరిపించాలి. వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికైచేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యంగా కనిపిస్తున్నది. ప్రతి గంటకు భక్తుల సంఖ్య పెరగడం ఉదయం నుంచి జరుగుతూనే వున్నా, పెరుగుతున్న సంఖ్యను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వ యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే బాగుండేది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## ప్రాక్టీస్ ముఖ్యం

గత ఆరు నెలల నుంచి టీం ఇండియా క్రికెట్ వరుస పరాజయాలతో కుదేలవుతుంది. ముఖ్యంగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో3-0ఓటమిజీర్ణించుకోలేకున్నాం. మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంది. గంటల తరబడి నెట్ ప్రాక్టీస్‌లో చెమటోర్చి అపారమైన అనుభవం ఉంది కూడా. ఈ పేలవప్రదర్శనకు ముగింపు పలకలేకున్నారు. విదేశీగడ్డపై టెస్టువిజయం సాధించాలంటే పాస్టు, బ్రౌన్సీ పిచ్‌ల్లో క్రమం తప్పకుండా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## సహకార ఉద్యమం విస్తరించాలి

భారతదేశం ఎంత వైవిధ్యం ఉన్న ఏకత అనే భావన మాత్రమే ఇవ్వాళ భారత దేశంను ఒక విభిన్న పరిపూర్ణ దేశంగా ఉంచుతుంది. అయితేదానికి ప్రధానమైన మౌలిక భూమిక గాంధీజీ ప్రతిపాదించిన గ్రామ స్వరాజ్యం. అది గ్రామోదయంఉద్యమంలోను లేదాఅమూల్ ఉద్యమంలోను లేదా ముల్కనూర్ ఉద్యమ కోణం నుండి చూడాలిన అవసరం ఉన్నది.అయితే ఇందులో 60శాతం మహిళలు ఈ సహకార ఉద్యమంలో భాగంకావడం భారత్ సాధించిన గొప్ప ప్రగతికి నిదర్శనం. ఇలా చేసి వారు ప్రపంచానికి ప్రతీకలుగా నిలుస్తున్నారు. అయితే ఈ సహకార ఉద్యమం మరింత విస్తరించాలి.

- భారత అవినాష్, జనగామ

## ఎక్కడి విద్యా సంస్థలు అక్కడే ఉండాలి

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలు ఎక్కడ ఏ ప్రాంతంలో మంజూరు అయితే అక్కడనే విద్యాసంస్థలు నడవాలి. క్లాసులు కూడా మంజూరు అయినప్రాంతంలోనడవాలి.ప్రభుత్వ రికార్డులప్రకారం ప్రభుత్వ గురుకుల కళాశాలలు మంజూరు అయినది ఒక చోట క్లాసులు జరిగేది మరొకచోటకావడం వలనవిద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.లెక్చరర్స్ కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వపరంగా రికార్డులపరంగా టెక్నికల్ సమస్యలు ఎదురవుతున్నాయి.సర్టిఫికెట్స్ రాయడంలో పరీక్షలు నిర్వహించడంలో వసతి కల్పించడంలో అధికారులకు మరీ ముఖ్యంగా ప్రిన్సిపాల్‌లకునిర్వహణ చాలాకష్టం అవుతుంది. 2025-2026 విద్యా సంవత్సరం ప్రారంభంలో జూన్ నెల నుండి ఎక్కడి విద్యాసంస్థలు అక్కడనే నిర్వహించే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ప్రమాదకరం

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డు దాటుతున్న పాదచారులని ఢీకొడుతూవారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించమని, హెల్మెట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనం పైన ఇద్దరు కంటే ఎక్కువమంది ప్రయాణించవద్దని, అతివేగం వద్దని ఎంతగానో ప్రచారం కల్పించి, జరిమానాలు విధిస్తున్నా కొందరు అస్సలు లెక్కచేయడంలేదు.ఇప్పటికైనావారు మేల్కొని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

## నిర్లక్ష్యం ఎవరిదీ?

పవిత్రమైన తిరుమలలో వైకుంఠద్వారదర్శనం కోసం తిరుపతిలో టోకెన్లు జారీ కౌంటర్ల వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో ఆరుగురు చనిపోవడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. వైకుంఠఏకాదశి పర్వదినం సందర్భంగా లక్షలాది మంది భక్తులువస్తారని తెలిసి కూడా టోకెన్ల కోసం వచ్చే భక్తులను అంచనా వేయడంలో టి.టీ.డీ పూర్తిగా విఫలం అయింది అని చెప్పవచ్చు. ఎంత మంది భక్తులు వస్తారు? జాగ్రత్తలు తీసుకుంటే ఇటువంటి దుర్ఘటన జరగకపోవచ్చు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

**మనవి** | **ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# జీవోలు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు అనుకూలమా!ప్రతికూలమా?

*ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సామాజిక రిజర్వేషన్లు 50శాతం దాటకూడదనేది నిబంధన. 6శాతం నుండి 10శాతంకు ఎస్టీ రిజర్వేషన్‌ను పెంచడం ద్వారా 50శాతం కోటా దాటుతున్నది. రిజర్వేషన్ పెంపు ప్రక్రియ అనేది జీవోద్వారా సాధ్యంకాదనేది అటు రాజ్యాంగ నిపుణులు ఇటు న్యాయకోవిదులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో జీవో 130మీద దాఖలైన పిటిషన్‌ను శీఘ్రగతిన తేల్చాల్సిన ఆవశ్యకత ఉన్నదని పలువురు అభిప్రాయపడు తున్నారు.హైకోర్టులో దాఖలైన ఈ పిటిషన్ దాదాపు సంవత్సరం కాలంపాటు వాయిదాలతోనే సాగిపోతూనే ఉన్నది. ఇలాంటి సున్నితమైన కేసుల విషయంలో సుప్రీంకోర్టు వెలువరిచిన తీర్పులను పరిశీలించడంతోపాటు, రాజ్యాంగ నిపుణుల సలహాలను తీసుకొని సత్వరమేపరిష్కారం చూపాలి.*

**భాస్కర్ యలకంటి**

ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అమలు చేయడానికి వీలుగా ప్రభుత్వాలు జీవోలను విడుదల చేయడం పరిపాటి. అవే జీవోలు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే న్యాయస్థానాలు జోక్యం చేసుకొని వాటిని రద్దుచేసి రాజ్యాంగ పరిరక్షకులుగా నిలుస్తున్నాయి. గ్రూప్ 1 నియామక ప్రక్రియలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 29 తో పాటు వికలాంగుల రిజర్వేషన్లను అమలుకుగాను తెచ్చిన జీవో 96లు వివాదాస్పదంగా మారాయి. అట్లే గత ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్ల పెంపు విషయంలో తీసుకువచ్చిన జీవో 130 పై కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబడింది. జీవో 29, జీవో 96 విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు పూర్తిస్థాయిలో సమగ్ర పరిశీలన చేయకుండానే ఆలస్యం అనే కారణంతో ఆ పిటిషన్లను కొట్టివేయడం విస్మయాన్ని కలిగిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా ఇప్పటికే జీవో 130 మీద వెలువర్చాల్సిన ఏదో ఒక తీర్పు వాయిదాల పర్వంగా మారిందని రాజ్యాంగ నిపుణులు పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ జీవోల రాజ్యాంగ నిబద్ధతను పరిశీలిద్దాం! 2022 లో వేసిన గ్రూప్1 నోటిఫికేషన్‌లో రిజర్వేషన్ల వారీగా కేటాయింపు చేయబడ్డ పోస్టులను భర్తీ చేయుటకు జీవో 55 తెచ్చారు. వివిధ అనివార్య కారణాలవల్ల ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసి 2024 ఫిబ్రవరిలో కొత్త నోటిఫికేషన్ ఇచ్చారు. దానిలో పేర్కొన్న జీవో 29 ద్వారా ప్రిలిమ్స్ స్థాయిలో రిజర్వేషన్లను పాటించకుండా కేటాయింపు చేయబడ్డ పోస్టులకు తగిన అభ్యర్థులు లేనప్పుడు ఆయా రిజర్వేషన్ అభ్యర్థులను అదనంగా మెయిన్స్‌కు ఎంపిక చేశారు. అంటే ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వేషన్ అభ్యర్థులు ఓపెన్ కేటగిరి అభ్యర్థులుగా కాకుండా రిజర్వేషన్ అభ్యర్థులుగానే పరిగణించబడ్డారు. కానీ సౌరవ్ యాదవ్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఇది చెల్లుబాటు కాదు. కానీ ప్రభుత్వ వర్గాలు మాత్రం చివరి ఎంపిక ప్రక్రియలోనే రిజర్వేషన్లను పాటిస్తామని కోర్టుకు విన్నవిస్తూ రావడం జరిగింది. అన్ని స్థాయిలలో రిజర్వేషన్లను అమలు చేయాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. దీని ప్రకారం




ప్రభుత్వ వాదనను నిర్ద్వందంగా తోసి పుచ్చవచ్చు. కానీ ఇవేవీ పరిశీలించని హైకోర్టు డివిజన్ బెంచ్ జీవో 29 మీద దాఖలైన వివిధ పిటిషన్లను కొట్టివేసింది. దీంతో ఆ జీవో 29 వివాదం ఇప్పుడు మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. అత్యున్నత న్యాయస్థానం అందులోనూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి వెళుతుండడం వల్ల ఈ కేసు ప్రాధాన్యతను సంతరించుకున్నది. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు దేశవ్యాప్తంగా వర్తించడమే కాకుండా రిజర్వేషన్ ప్రక్రియమైన పెను ప్రభావాన్ని చూపనున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. మహిళా రిజర్వేషన్లతో పాటు స్పోర్ట్స్ కోటాను, వికలాంగుల కోటాను కూడా హారిజాంటల్ గానే భర్తీ చేయాలని 2007 లో రాజేష్ కుమార్ దారియ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువర్చింది. తెలంగాణ ప్రభుత్వం వివిధ ఉద్యోగాల భర్తీలో భాగంగా వికలాంగుల కోటాను అమలుపరిచే ఉద్దేశంతో జీవో 96 తెచ్చింది. దీని ప్రకారం, వికలాంగుల కోటా భర్తీ విధానం హారిజాంటల్‌గా కాకుండా వర్టికల్‌గా ఉన్నది. ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉన్నది. ఇట్టి విషయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ సైతం హైకోర్టు డివిజన్ బెంచ్‌లో డిస్మిస్ కావడంలో ఆంతర్యం ఏమిటని న్యాయ నిపుణులు ఇతరులు ప్రశ్నిస్తున్నారు. 2022లో వెలువడ్డ అన్ని నోటిఫికేషన్లలో మహిళా రిజర్వేషన్లను కూడా వర్టికల్‌గానే ఇచ్చినప్పటికీ రాజేష్ కుమార్ దారియా కేసులో ఇచ్చిన తీర్పు మేరకు ఆ రిజర్వేషన్లను వర్టికల్‌గా కాకుండా హారిజంటల్ గా మార్చారు. అదే సమయంలో వికలాంగుల కోటాను కూడా హారిజంటల్ గానే భర్తీ చేయవలసి ఉన్ననూ జీవో 96 ద్వారా వర్టికల్ విధానంలోనే అమలు పరుస్తున్నారు. ఇక ఎస్టీ రిజర్వేషన్ పెంపు కొరకు తెచ్చిన జీవో 130కూడా వివాదాస్పదంగా మారింది. ఎస్టీ రిజర్వేషన్ పెంపు ప్రక్రియ పార్లమెంటు సవరణ అనంతరం రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడ్డ తరువాత మాత్రమే అమలకు నోచుకుంటుంది. అంతేకాకుండా ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సామాజిక రిజర్వేషన్లు 50శాతం దాటకూడదనేది నిబంధన. 6శాతం నుండి 10శాతంకు ఎస్టీ రిజర్వేషన్‌ను పెంచడం ద్వారా 50శాతం కోటా దాటుతున్నది.రిజర్వేషన్‌పెంపు ప్రక్రియ అనేది జీవోద్వారా సాధ్యంకాదనేది అటు రాజ్యాంగ నిపుణులు ఇటు న్యాయ కోవిదులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో జీవో 130మీద దాఖలైన పిటిషన్‌ను శీఘ్రగతిన తేల్చాల్సిన ఆవశ్యకత ఉన్నదని పలువురు అభిప్రాయపడుతున్నారు.హైకోర్టులో దాఖలైన ఈ పిటిషన్ దాదాపు సంవత్సరం కాలంపాటు వాయిదాలతోనే సాగిపోతూనే ఉన్నది. ఇలాంటి సున్నితమైన కేసుల విషయంలో సుప్రీంకోర్టు వెలువర్చినతీర్పులను పరిశీలించడంతోపాటు,రాజ్యాంగ నిపుణుల సలహాలను తీసుకొని సత్వరమేపరిష్కారం చూపాలి. ●

# వ్యవసాయ యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా!

**డాక్టర్ సంగని మల్లేశ్వర్**

ప్రతి మనిషికి పట్టెడు అన్నం పెట్టె రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ పునర్నిర్మాణంలో రైతే అజెండాగా రేవంత్ ప్రభుత్వం విధి, విధానాలు రుపొందిస్తున్నది. ఇప్పటికే రైతు సంక్షేమాన్ని సాధిస్తున్న రాజ్యంగా దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. నేడు రైతును రాజు చేయాలనీ ముఖ్యమంత్రి కంకణం కట్టుకొని రైతు రుణమాఫీ, రైతు భరోసా తన భుజస్కందాలపై వేసుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేసి తీరుతున్నారు. మొన్నటికి మొన్న ఏకకాలంలో 25లక్షల మందికి రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడం జరిగింది. నాడు తెలంగాణ రైతాంగం పంట సాయం కోసం పడరాని తంటాలు పడి ఆఖరికి పుస్తెలతాడు అమ్ముకొన్న పరిస్థితి నుండి గట్టెక్కించేందుకు భూమి ఉన్న ప్రతి రైతుకు కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు అందించింది. దశాబ్ద కాలంగా ప్రభుత్వంపై వ్యతిరేకతను గమనించి నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ ఎన్నికల ప్రచారంలో ఎకరాకు 15వేలు ఇస్తానని, 2లక్షల రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు.రైతన్నలు నమ్మి అధికారం ఇచ్చారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుండి రైతును రాజునూ చేయాలనే తండ్లాటతో వ్యవసాయ రంగానికి రూ.57,280కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం రైతు పండుగ చేసింది. దంబాచారం కాళేశ్వరం ప్రాజెక్టు సాగునీరు లేకుండానే ఖరీఫ్‌లో 66లక్షల ఎకరాల్లో వరివేసి,కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికార్డు స్థాయిలో నమోదైంది. ఖరీఫ్ సీజన్లో దేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. నాడు ఎన్నికల ప్రచారంలో ఇప్పుడైతే 10వేలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు, కౌలు రైతులకు 15వేలు ఇస్తామని కాలుకు బల పం కట్టుకొని తిరిగి భరోసా ఇచ్చినందుకే అధికారాన్ని కట్ట బెట్టారు. అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలో వ్యవసాయ,ఇతర అనుబంధ రంగానికి బడ్జెట్‌లో 72వేల కోట్లు సింహ భాగం కేటాయించింది. దళారుల ప్రమేయం లేకుండా రైతు నేరుగా తన ఉత్పత్తులను అమ్ముకునే సదుపాయం కల్పించింది. విపత్తుల వల్ల పంట నష్టపోకూడదని పంట భీమా పునరుద్ధరించింది. రైతు భరోసా కోసం విధి,విధానాలు ఖరారు వల్ల ఆలస్యం అయ్యిందని,సంక్రాంతికి భరోసా ఇస్తామని ఖరాఖండిగా చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన భూమికే రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించి,దరఖాస్తులు లేకుండానే రైతు భరోసా అందించేందుకు మంత్రివర్గం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదనే ప్రకటన చేసింది. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే హామీ 15వేలు కాకుండా ఎకరాకు 12 వేలు ప్రకటించడం విపక్షాలకు కోతికి కొబ్బరికాయ ఇచ్చినట్టు అయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నాలుగు ఓట్లు సంపాదించుకునే అవకాశం కల్పించింది. ఇదే అదనుగా బీఆర్ఎస్, బీజేపీ దూకుడు పెంచింది. అయితే సాగు భూమికి రైతు భరోసా ఇచ్చినట్టే 10ఎకరాలకు పరిమితి విధించితే ప్రభుత్వానికి ఆర్థికభారం లేకుండా కాంగ్రెస్ మాట దక్కేదని, ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం ఉంటుందనే అభిప్రాయం నెలకొంది. కౌలు రైతుల సమస్యకు పరిష్కారం చూపలేదనే భావంతో గుర్రుగా ఉన్నారు. వెంకీ పెళ్లి సుబ్బు చావుకొచ్చినట్టు ఎన్నికల వేళ ఏమి జరుగుతుందోనని క్యేడర్ తలపట్టుకుంది. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేలు ప్రకటించడం వల్ల నిరుపేదలు సంతోషంగా ఉన్నారంటే అతిశయోక్తికాదు. దేశంలో వ్యవసాయరంగం అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. రైతన్నల సాగు గిట్టుబాటుకాక,పెట్టుబడి లేక అగమ్యగోచరంగా ఉన్నది. కౌలు రైతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. ఓ వైపు ప్రభుత్వ పథకాలు అందక, మరో వైపు పెట్టుబడికి ఆర్థికవనరులు లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధారపడుతున్నారు. దేశంలోని కౌలురైతుల్లో 36 శాతం భూమిలేనివారే. 56శాతం హెక్టారు కంటే తక్కువ భూమి కలిగిన వారు ఉన్నారు. కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ భూమిలో 50శాతంపైగా కౌలు రైతులే సాగుచేస్తున్నారు. తెలంగాణలోని ప్రతి ముగ్గురు సాగుదారుల్లో ఒకరు కౌలు రైతేనని వెల్లడైంది. సమత్వం, సమర్ధత లక్ష్యంగా కౌలు చట్టాలు రూపొందించాలని నీతిఆయోగ్ నియమించిన కమిటీ గతంలోనే సూచించింది. దేశ వ్యవసాయ రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న కౌలురైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. దేశంలో కౌలు రైతులు ఎంత మంది ఉన్నారనే తాజా సమాచారం కేంద్రం దగ్గర లేదు. భూ యజమానులు కౌలు అంగీకార పత్రాలు ఇవ్వకపోవడం అడ్డంకిగా మారిందని కుంటిసాకులు చెప్పుతున్నారు.దానితో ప్రకృతి విపత్తుల దాడిలో పంట నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు అందజేసే పరిహారం అందడంలేదు. దేశంలో కౌలు రైతుల పరిస్థితి నానాటికి దిగజారుతోంది.వీరికి సంబంధించి పలు చట్టాలు తెచ్చినా,ప్రభుత్వాలు మారిన వారి జీవితాల్లో వెలుగులు నిండడం లేదనే విమర్శ ఉంది. ●

# డాలర్ ఆధిపత్యం, రూపాయి విలువ పతనం

**బొల్లిముంతసాంబశివరావు**

పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదంతో రాజీపడి దేశసహజ వనరులను కట్టబెట్టటమే కాక, దేశ కరెన్సీ అయిన రూపాయి విలువను కూడా అమెరికా సామ్రాజ్యవాదుల దయకు వదిలివేశారు. దానిఫలితమే రూపాయి విలువ పతనమై నేడు డాలర్కు 85.7 రూపాయలగాఉంది. ఇది అమెరికా డాలర్ ఆధిపత్యానికి నిదర్శనం. అధికార మార్పిడి జరిగిన తర్వాత 1947లో ఒకడాలర్తో రూపాయి మారకం విలువ 3.50 రూపాయల ఉంది. 1948 నుండి 1980వరకు కొంచెం అటుఇటుగా ఉంది. ఆర్థికసంస్కరణలు ప్రారంభమైన తర్వాత రూపాయి విలువ పతనం ఎక్కువగా జరిగింది. అధికార మార్పిడి దగ్గర నుంచి 2022 వరకు రూపాయి విలువ 79సార్లు పడిపోయింది. నేడు రూపాయి విలువ పతనం తారాస్థాయికి చేరింది. సామ్రాజ్యవాదం ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదంపై ఎక్కువగా ఆధారపడటం, నూతన ఆర్థిక విధానాల అమలు, ఎగుమతి, దిగుమతుల్లో ఉన్నవ్యత్యాసం, పెద్దనోట్లరద్దు, కరోనా సంక్షోభం, ఉక్రెయిన్ రష్యా యుద్ధం, తాజాగా ముడి చమురు ఉత్పత్తిని తగ్గించాలన్న ఒపెక్ దేశాల నిర్ణయం రూపాయి విలువ పతనానికి కారణంగా ఉంది. ప్రపంచ చమురు వినియోగించే దేశాల్లో 3వస్థానంలో ఉన్న భారత్ 85శాతం చమురు దిగుమతిగా ఉంది. చమురే కాకుండా ఫార్మా, టెక్నాలజీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు అవసరమైన ముడిసరుకులు, వంటనూనెలు, ఆహార ధాన్యాలు, పప్పులు, లోపాలను భారతదేశం దిగుమతి చేసుకుంటున్నది. ఈ దిగుమతులకు చెల్లింపులు డాలర్లలోనే జరపాలి. రూపాయి విలువ తగ్గిన ప్రతిసారి దిగుమతుల కోసం చెల్లించాల్సిన మొత్తం పెరుగుతూ ఉంటుంది. రూపాయి విలువ పడిపోవటం వల్ల దిగుమతి అయ్యే అన్ని వస్తువుల ధరలుపెరుగుతాయి. ధరల పెరుగుదల భారం ప్రజలపైనే పడుతుంది. డీజిటల్ ధరలుపెరిగితే, రవాణా చార్జీలు పెరిగి ఉప్పు, పప్పు, ఆహారధాన్యాల ధరలు పెరుగుతాయి. అంతేకాకుండా ప్రయాణఖర్చులు, ఆటోచార్జీలు, బట్టలు, పిల్లల స్కూలు ఫీజులు, ఫోన్లు, టీవీలు, ల్యాప్టాపుల, వాహనాల ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారుతుంది. రూపాయి పతనం ఫలితంగా బడ్జెట్ లెక్కలు, అంచనాలు మారిపోతాయి. విదేశాలకు ఎగుమతిచేసే వారికి మాత్రం ఆదాయం పెరుగుతుంది. ప్రపంచ దేశాలపై ఏదేశ పెత్తనం ఉంటుందో, ఆదేశ కరెన్సీ ఆధిపత్యం చలాయిస్తుంది. 1947 దాకా ప్రపంచ ఆధిపత్యం బ్రిటన్ చేతుల్లో ఉంది. దాని ఫౌండ్ కరెన్సీ, ఇతర దేశాల కరెన్సీపై ఆధిపత్యం చలాయించింది. బ్రిటన్ బలహీనపడిన తర్వాత అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యహరిస్తూ, తన డాలర్ కరెన్సీ ఆధిపత్యాన్ని ఇతర దేశాలపై నెలకొల్పింది.చమురును డాలర్లలో చెల్లించాలనే ఒప్పందం కుదరటానికి ముందు అమెరికా కరెన్సీ విలువ ఆదేశం వద్దనున్న బంగారం నిల్వలతో ముడిపడి ఉంది. 1974లో సౌదీఅరేబియా తదితర దేశాలు చమురు ఉత్పత్తిని పరిమితం చేయటంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. దీంతో అమెరికా రంగంలోకి దిగింది. సౌదీఅరేబియా డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపాలని, మిగులు ఆదాయాన్ని అమెరికా ప్రభుత్వబాండ్లలో మదుపు చేయాలని, దానికిబదులుగాసైనిక, ఆర్థికసహాయం అందిస్తామని ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంద్వారా సౌదీ అరేబియాను తనవ్యూహంలో అమెరికా ఇరికించింది.అప్పటి



నుండి చమురు ఉత్పత్తిదేశాల్లో డాలర్లలోనే చమురువిక్రయం కొనసాగింది. ముడిచమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలరు ప్రాధాన్యత బాగాపెరిగింది. ముడి చమురుకు అన్నిదేశాలు డాలర్లలో చెల్లించాల్సి వచ్చింది. ఫలితంగా ప్రపంచవాణిజ్యంలో డాలర్ ప్రాచుర్యం పొందింది. అంతర్జాతీయ మార్కెట్లో వస్తువులఅమ్మకాలు, కొనుగోళ్ల డాలర్లలోనే కొనసాగటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికాకు ఆధిపత్యం ఏర్పడింది.డాలర్ గిరాకివల్ల ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దానివిలువ బాగా పెరిగింది. అందరికీ డాలర్లు అవసరంకాబట్టి, దానినే తన ఆయుధంగా వాడుకునేందుకు అమెరికాకు అవకాశం ఏర్పడింది. ఉక్రెయిన్‌తో యుద్ధంవలన రష్యా మీద ఆర్థిక ఆంక్షలు విధించటం డాలర్ ఆయుధీకరణకు నిదర్శనం. అమెరికాకు ఎదురుతిరిగే దేశాలకు డాలర్లు చిక్కకుండా చేస్తేవాటి ఎగుమతులు, దిగుమతులకు విఘాతంఏర్పడుతుంది. పెట్టుబడులు ఆగిపోతాయి. డాలర్ కారకంలో ఆయాదేశాల కరెన్సీ విలువ పడిపోయి విదేశీరుణాలపై అసలు,వడ్డీల చెల్లింపులు మోయలేని భారంగామారుతుంది. ఆయాదేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమదేశాల బ్యాంకుల్లో భద్రపర్చటం జరుగుతుంది. అందువల్ల అమెరికా తనకు నచ్చినదేశానికి కావాల్సినంత మేర డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు, నచ్చనప్పుడు ఆదేశపు బ్యాంకు ఎకౌంట్లను స్తంభింప చేసి డాలర్ల కొరత సృష్టించవచ్చు. ప్రస్తుతం మూడవ వంతు ప్రపంచదేశాలు అమెరికా నుండి ఇటువంటి సమస్యలనే ఎదుర్కొంటున్నాయి. ఇతరదేశాల మెడలువంచి అవి తన పెత్తనానికి లోబడి ఉండేలా చేయటానికి కూడా డాలర్ పెత్తనంఅమెరికాకు తోడ్పడుతుంది. అమెరికాకుఆయా దేశాలుచేసే ఎగుమతులు కుదించుకుపోతే, ఆదేశాల దగ్గర ఉన్న డాలర్‌నిల్వలు తరిగిపోతాయి.ఫలితంగా ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవిడాలర్ ప్రమేయంలేని వ్యాపారం ద్వారా పొందవచ్చుకాని ఇప్పటికే ఆదేశాలు ఐఎమ్ఎఫ్ లేదాప్రపంచ బ్యాంకు దగ్గర పొందిన రుణాలు డాలర్లలోనే చెల్లించాల్సి ఉంది. అప్పుడు డాలర్ల అవసరం ఆదేశాలకు తప్పదు. ఆ విధంగా ఐ.ఎం.ఎఫ్ అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని మద్దతుగా ఉంది. అంతర్జాతీయ వాణిజ్యం డాలర్లలోనే సాగాలనే నిబంధన లేకపోతే చాలాదేశాలు తమ,తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్‌పై ఆధార పడటం అనేదితగ్గితే, అదిఅంతర్జాతీయ వాణిజ్యాన్నిసులభం చేస్తుంది. అది అమెరికాకు ఇష్టంఉండదు. వాణిజ్యంలో అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు బ్రెజిల్, రష్యా, చైనా,భారత్, దక్షిణాఫ్రికాదేశాలు బ్రిక్స్ దేశాల శాలకూటమిగా ఏర్పడ్డాయి. ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ ఎమిరేట్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంకా 30 దేశాలు బ్రిక్స్‌లో చేరాలనే ఆలోచనచేస్తున్నాయి. ఐఎంఎఫ్‌కు ప్రత్యామ్నాయంగా ప్రత్యేకఆర్థికవ్యవస్థ దీని ఏర్పాటులక్ష్యం. అంతర్జాతీయ వాణిజ్యం ఆయాదేశాల కరెన్సీలలోనే జరగాలనే డిమాండును బ్రిక్ ఎందుకు తెచ్చింది. బ్రిక్స్ దేశాల జనాభా 310 కోట్లకుపైగా ఉంది. ఇదిప్రపంచ జనాభాలో 41శాతం, ప్రపంచ వ్యవసాయంలో 45 శాతం కలిగిఉన్నాయి. బ్రిక్స్ దేశాలు,తమ ద్వైయపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకోని, సమానత్వంతో కూడిన, పరస్పర ప్రయోజనాల ఆధారంగా నిర్వహించుకుంటాయి. అంతర్జాతీయ బ్యాంకులకు దీటుగా ప్రత్యేక అభివృద్ధిబ్యాంకును నెలకొల్పేందుకు బ్రిక్స్ దేశాలు సన్నద్ధమోతున్నాయి. వీటి ప్రయోజనాలు వీటికి ఉన్నా, అమెరికా డాలర్‌ఆధిపత్యాన్ని అడ్డుకోగలిగితే ప్రపంచ వాణిజ్యంలో మార్పులు సంభవిస్తాయి.డాలర్‌ఆధిపత్యాన్ని సహించని రష్యా, చైనాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఆదేశాల కరెన్సీలోనే చెల్లింపులు జరపాలని నిర్ణయించాయి.బ్రిక్స్ వేదికగా సమరశంఖం పూరించాయి.పెట్రోలిం విక్రయంలో డాలరుకు సౌదీ అరేబియా స్వస్తిచెప్పటం బ్రిక్స్‌కు బలంచేకూరుతుంది. ఇక నుంచి డాలర్లతోపాటు చైనా యువాన్, ఐరోపా సమాఖ్య (ఈయు) యూరో, జపానీస్యెన్లలోను చెల్లింపులు స్వీకరిస్తామని చెప్పింది. వివిధదేశాల కేంద్రబ్యాంకులు కలిసి ఉమ్మడికరెన్సీ వెలువరించే ప్రయత్నంలో ఉన్నాయి.ఆకరెన్సీ స్వభావం గురించి ఉమ్మడి అభిప్రాయం రావాల్సి ఉంది. ●

# అటు కార్చిచ్చు..ఇటు మంచు తుఫాను

## అమెరికాలో విభిన్న పరిస్థితితో ప్రజలు ఉక్కిరిబిక్కిరి, లాస్‌ఏంజెల్స్‌లో 52వేల ఇళ్లకు కార్చిచ్చు ముప్పు



**లాస్‌ఏంజెల్స్, జనవరి 12:** దేశంలోని కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్‌లో కార్చిచ్చు మరింతగా విస్తరిస్తోంటే టెక్సాస్, ఓక్లహోమా వంటి రాష్ట్రాల్లో మంచుతుపాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇళ్లపైనా రోడ్లపైనా మంచు కుంభవృష్టిగా కురుస్తుండటంతో మొత్తం జనజీవనం స్తంభించిపోయింది. కాగా కార్చిచ్చు పరంగా ఇప్పటివరకూ జరిగిన మరణాల సంఖ్య 16కి పెరిగింది. ఒక్క ఎటోన్‌ఫైర్‌లోనే 11 మంది చనిపోయారు. తీవ్రమైన గాలులు వీస్తుండటంతో మంటలు ఒకవైపునుంచి మరోవైపునకు వేగంగా వ్యాపిస్తున్నాయి. పాలిసేడ్స్ ఫైర్‌ను 11శాతం మాత్రమే అదుపు చేయగలిగినట్లు అధికారులు చెపుతున్నారు. ప్రస్తుతం ఇది బ్రెంట్‌వుడ్‌వైపు మళ్లిందని అంచనా. ఈ ప్రాంతంలోనే లబ్రోన్ జేమ్స్, ఆర్నాల్డ్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ నివాసాలున్నాయి. ఇక్కడిపరిస్థితి కారణంగా ఆమె తన చిట్టచివరి విదేశీపర్యటనను రద్దుచేసుకున్నారు. మరోవైపు ఎటోన్‌ఫైర్ ఇప్పటికీ కట్టడిలోకి రాలేదు. హాలీవుడ్ స్టార్లు లాస్‌ఏంజెల్స్‌లో జలాలను ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేయడంతో ఇపుడు వేల ఇళ్లను మంటల బారినుంచి కాపాడేందుకు నీటికొరత ఎదురవుతోంది. ఈ స్టార్లు తమకు కేటాయించిన నీటకంటే కొన్ని రెట్లు అదనంగా వాడేసుకుని తమ గార్డెన్లను పెంచుతున్నారని ఆంగ్లపత్రికల్లో విమర్శలు వెలువడ్డాయి. 2022నుంచి లాస్ ఏంజెల్స్‌లో నీటివినియోగంపై ప్రభుత్వం నిబంధనలు కఠినం చేసింది. తోటకు నీరుపెట్టాలంటే వారానికి రెండుసార్లు ఎనిమిది నిమిషాలు మాత్రమే వాడుకోవాలని సూచించింది. నటి కిమ్ కర్దాషియన్ ది ఓక్స్‌లోని తన 60 మిలియన్ డాలర్ల ఇంటిచుట్టూ తోటను పెంచేందుకు తనకు కేటాయించిన నీరుకంటే 2.32 లక్షల గ్యాలన్లను అదనంగా వాడుకున్నట్లు అధికారులు గుర్తించారు. కండలవీరుడు సిల్వెస్టర్ స్టాలోన్, కెవిన్ హార్ట్ వంటివారు అదనంగా నీరు వాడుకుని జరిమానాలు చెల్లించారు. కార్చిచ్చు ప్రారంభమైన ప్రదేశానికి సమీపంలోనే కిమ్ కర్దాషియన్ ఇల్లు ఉంది. ఇపుడు ఆమె ఆ ఇంటిని ఖాళీచేసింది. హాలీవుడ్ స్టార్లు గంటకు రెండు వేలు డాలర్లు చెల్లించి ప్రైవేటు ఫైర్‌ఫైటర్లను నియమించుకున్నారు. ప్రస్తుతం లాస్‌ఏంజెల్స్ నగరంలో 57వేల ఇళ్లకు కార్చిచ్చు ముప్పు పొంచి ఉంది. పసిఫిక్ పాలిసేడ్స్‌లో అన్ని హైడ్రెంట్లు పనిచేస్తున్నాయని డిపార్టుమెంట్ ఆఫ్ వాటర్ అండ్ పవర్ పేర్కొంది. కానీ 20శాతం హైడ్రెంట్లలో నీటి ప్రెషర్ చాలడంలేదని కొనిన చోట్ల ట్యాంకర్లతో నీటిని తరలిస్తున్నారని వెల్లడించింది. ఇప్పటికే సుమారు 13 వేల ఇళ్లు ఇతర కట్టడాలు బూడిదగా మారాయి. బ్రెంట్‌వుడ్ గెట్టీ సెంటర్లు వదిలి వెళ్లాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ అయ్యాయి. టెక్సాస్ ఓక్లహామా మరికొన్నిరాష్ట్రాలను ఇపుడు మంచుతుపాను కూడా వణికిస్తోంది. ఓవైపు కార్చిచ్చు మరోవైపు మంచుతుపానుతో అమెరికా అల్లకల్లోలం అవుతోంది. మంచుతుపానుతో విమానసేనలకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది.



## తొలిరోజే విస్తృత మార్పులకు ట్రంప్ శ్రీకారం

### 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు రెడీ

**వాషింగ్టన్, జనవరి 12:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన మొదటిరోజే పెనుమార్పులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఏకంగా 100 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను ఆయన కార్యవర్గం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బైడెన్ జారీ చేసిన ఆదేశాల్లో చాలా వాటిని ట్రంప్ వెనక్కి తీసుకొనే అవకాశాలున్నాయి. ముఖ్యంగా సరిహద్దు భద్రతకు సంబంధించిన కీలక విధానపరమైన నిర్ణయాలు దీనిలో ఉంటాయని భావిస్తున్నారు. క్యాపిటల్ హిల్‌లో జరిగిన ఓ ప్రైవేటు సమావేశంలో ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల గురించి ట్రంప్ తన పార్టీ సెనేటర్లకు వెల్లడించినట్లు సమాచారం. సరిహద్దులపై తీసుకునే నిర్ణయాలను ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ ఇప్పటికే సెనేటర్లకు చెప్పారు. ఈ ఆర్డర్లలో అమెరికా-మెక్సికో సరిహద్దును కట్టడి చేయడం, ఫెడరల్ షెడ్యూల్ ఎఫ్‌లో ఉద్యోగుల నిబంధనలు మార్చడం, స్కూల్ జెండర్ పాలసీలు, టీకాలపై నిర్ణయం వంటివి ఉన్నాయి. ట్రంప్ సహచరులు ఇప్పటికే వీటిని తయారుచేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రమాణ స్వీకారం రోజునే వీటన్నింటిపై ఆయన ఆదేశాలు జారీ చేసేలా నిర్ణయం తీసుకోనున్నారు. శ్వేతసౌధంలో కొత్త అధ్యక్షుడు అడుగుపెట్టాక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేయడం సహజం. కానీ, ట్రంప్ కార్యవర్గం మాత్రం ఇటీవలి కాలంలో ఎన్నడూ చూడని స్థాయిలో వీటిని జారీ చేయనుంది.

## ట్రంప్ ప్రమాణ స్వీకారానికి విదేశాంగమంత్రి జైశంకర్ హాజరు



**న్యూఢిల్లీ, జనవరి 12:** అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్‌ట్రంప్ ఈనెల 20వ తేదీ అధ్యక్షుడుగాప్రమాణస్వీకారం చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్‌ప్రతినిధిగా కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ హాజరవుతున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. జైశంకర్ అమెరికా కొత్త పరిపాలనాధికారులతోపాటు వివిధ దేశాధినేతలతో చర్చల్లో పాల్గొంటారని తెలిపింది. నవంబరులోజరిగినఅమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌ను రిపబ్లికన్ పార్టీనేత డొనాల్డ్‌ట్రంప్ ఓడించి ఘనవిజయం సాధించారు. ఈనెల 20న అమెరికా 47వ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్‌ఫ్రంట్ ప్రాంతం వేదిక అవుతుంది. ఇందుకోసం భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అదినేతలు ట్రంప్ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరుకానున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో భారతీయ అమెరికన్ డోల్ బ్యాండ్ సందడిచేయనున్నది.



## నిరుద్యోగులకు ఉడాన్ కింద రూ.8500 సాయం

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఢిల్లీ ఎన్నికలు మరికొన్ని వారాల్లో జరగనుండటంతో ప్రచారాన్ని ఉధృతం చేసింది. నిరుద్యోగులకు యువ ఉడాన్ యోజన కింద రూ.8,500 ఇస్తామని ప్రకటించింది. ఇది ఉచితంగా ఇచ్చే మొత్తం కాదని వెల్లడించింది. ఆ పార్టీనేత సచిన్ పైలట్ మాట్లాడుతూ ఏదైనా కంపెనీ లేదా ఫ్యాక్టరీలో తమకు ఉన్న నైపుణ్యాలను చూపించిన యువతకు ఆర్థికసాయం చేస్తాం. వారు ఈ కంపెనీల నుంచి ఆ సొమ్మును పొందుతారు. ఇది ఇళ్లల్లో ఖాళీగా కూర్చునేవారికి ఉచితంగా సొమ్ములు ఇచ్చే పథకం కాదని, ప్రజలు శిక్షణపొందిన రంగాల్లో స్థిరపడేలా సాయంచేయడానికే ఈ పథకం తెచ్చినట్లు పైలట్ తెలిపారు. ఈనెల 6వ తేదీ పార్టీ దీదీ యోజనను ప్రారంభించింది. కాంగ్రెస్ విజయం సాధిస్తే ఈపథకం కింద మహిలలకు రూ. 2500 ఇస్తామని వెల్లడించింది. 8వ తేదీ పార్టీ జీవన్‌రక్షా యోజనను ప్రకటించింది. దీనికింద రూ.25లక్షల వరకూ ఉచితబీమా సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లను ఫిబ్రవరి 8వ తేదీ లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నారు.

# రాజ్యాంగాన్ని అవమానించే అహంకారమా?

## సిఎం స్టాలిన్‌పై గవర్నర్ చురకలు



**చెన్నై, జనవరి 12:** తమిళనాడులో అధికార డిఎంకె ప్రభుత్వానికి గవర్నర్ ఆర్‌ఎన్ రవికి మధ్య అభిప్రాయబేధాలు తారస్థాయికి చేరాయి. అసెంబ్లీ తొలిసమావేశం సందర్భంగా జాతీయ గీతం ఆలపించలేదన్న కారణంగా తన ప్రసంగం చదవకుండానే గవర్నర్ వెళ్లిపోయారు. ఈపరిణామం గవర్నర్; సీఎం స్టాలిన్‌కుమధ్య మరింత అంతరాలను పెంచింది.సీఎంకు అంత అహంకారం మంచిదికాదంటూ తమిళనాడు రాజ్‌భవన్ తాజాగా ప్రకటించింది. జాతీయ గీతాన్ని గౌరవించాలని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాతమిక విధులను నిర్వర్తించాలని చెప్పడాన్ని అసంబద్ధ చరనయగా చిన్నపిల్లలచ ప్పష్టగా సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. దేశమే సర్వోన్నతం రాజ్యాంగమే అత్యున్నత విశ్వాసమనే విషయాన్ని ఆయన మరిచిపోవద్దని వాటిపట్ల అవమానాన్ని దేశప్రజలు సహించరని రాజ్‌భవన్ ప్రకటించింది. భారత్‌నున ఒకదేశంగా గుర్తించని, ఆదేశ రాజ్యాంగాన్ని గౌరవించని నేత వాటి వెనక ఉన్న ఉద్దేశ్యాలను వంచించడం సరికాదని ఇటువంటి అహంకారం మంచిదికాదని వెల్లడించింది. అన్ని శాసనసభల్లోను గవర్నర్ ప్రసం గానికి ముందు తర్వాత జాతీయ గీతాన్ని ఆలపిస్తారని ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని కోరినా ఉద్దేశ్యపూర్వకంగానే నిరాకరించారని రాజ్‌భవన్ ప్రకటించింది. రాజ్యాంగం, జాతీయ గీతాన్ని అవమానించే చర్యలకు తోడుగా ఉండకూడదనే సభనుంచి గవర్నర్ వెళ్లిపోయారని వివరణ ఇచ్చింది. గవర్నర్ చర్యలు ఆయన పదవికి వన్నె తీసుకురావని సీఎం స్టాలిన్ తన సోషల్‌మీడియా ఖాతాలో స్పందించారు. రాష్ట్రాభివృద్ధిని గవర్నర్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఆ క్రమంలోనే రాజ్‌భవన్ ఈమేరకు స్పందించింది.

# సంపన్నుల పార్టీ బిజెపి



## ఆప్ అధినేత కేజ్రీవాల్ విమర్శ

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీలో ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీల్లో ఉత్సాహం పెరుగుతోంది. పార్టీలు ఒకరిపై ఒకరు పోటీకి దిగుతూ విమర్శలు సంధించుకుంటున్నారు. ఈక్రమంలో బిజెపిపై ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ తన వాణి బాణి పెంచారు. బిజెపి అధికారంలోకి వస్తే మురికవాడలను పూర్తిగా తొలగించేస్తుందని హెచ్చరించారు. ఐదేళ్లుగా మురికివాడల్లోని ప్రజలవదనదకు బిజెపి వెళ్లలేదని కానీ ప్రస్తుతం వారిచుట్టూతిరుగోతందని, ఎన్నికల్లో వారి ఓట్లు పొందేందుకు ఆపార్టీ ప్రయత్నిస్తోందని ఒకవేళ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఢిల్లీలోని అన్ని మురికి వాడలను కూల్చివేస్తుంది. అక్కడి ప్రజలపై ఆ పార్టీకి ఎలాంటి ప్రేమలేదని విలేకరుల సమావేశంలోకేజ్రీవాల్ ఆరోపణలుచేసారు. సంపన్నుల పార్టీ బిజెపి అని అలాంటి నాయకులు మురికివాడల్లోని ప్రజలగురించి ఎందుకు పట్టించుకుంటారని వారిని చులకనగా చూస్తుంటారని ఎన్నికలవేళ వారి ఓట్లతోనే బిజెపికి పని అని అన్నారు. ఆ తర్వాత వారిభూములు లాగేసుకుంటుందని కేంద్ర మంత్రి అమిత్‌షా మురికివాడల్లోని ప్రజల నుద్దేశించి మాట్లాడారని అదే సమయంలో ఆయన నన్ను ఉద్దేశిస్తూ వాడిన పదజాలం అభ్యంతరకరమని అన్నారు. ఆయనతో నాకు ఎలాంటి శతృత్వంలేదని, నేను ప్రజాప్ర యోజనాల కోసమే రాజకీయాల్లోకి వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

# ఏ పదవికి నేను హక్కుదారు కాదు..



## కేజ్రీవాల్ వ్యాఖ్యలకు బిధూరి కౌంటర్

**న్యూఢిల్లీ, జనవరి 12:** బిజెపి తనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేసిందంటూ అరవింద్ కేజ్రీవాల్ చెప్పడాన్ని ఆ పార్టీ మాజీ ఎంపి రమేష్ బిధూరి తోసిపుచ్చారు. తనపై తప్పుదారి పట్టించే ప్రచారం చేస్తున్నారంటూ కేజ్రీవాల్‌పై మండిపడ్డారు. ఏ పదవికి తాను హక్కుదారుని కాదని, పార్టీకి విధేయ కార్యకరనతను మాత్రమేనని చెప్పారు. 'పార్టీ నాకెంతో ఇచ్చింది. ఏ పదవిని నేను కోరడం లేదు. అరవింద్ కేజ్రీవాల్ నిరంతరం నాపై తప్పుడు ప్రచారం సాగిస్తూనే ఉన్నారు. నావైపు నుంచి ఆయన సిఎం అభ్యర్థిత్వాన్ని ప్రకటించడం చూస్తే ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం రాబోతోందని ఆయన అంగీకరించినట్లు అర్థమవుతోంది. తన ఓటమిని కూడా ఆయన అంగీకరించారనే అనుకోవాలి. ఎందుకంటే ఢిల్లీ ప్రజలు ఆయనపై చాలా ఆగ్రహంతో ఉన్నారు. లిక్కర్ కుంభకోణం, విద్యా కుంభకోణం, హెల్త్ స్కామ్, శీషమహల్ స్కామ్, రోడ్ల దుస్థితి, కలుషిత మంచినీటి దుస్థితి నుంచి విముక్తి పొందాలని ఢిల్లీ ప్రజలు కోరుకుంటున్నారు' అని బిధూరి ఒక ప్రకటనలో తెలిపారు.

**బిజెపికి అధికారమివ్వండి:** కేజ్రీవాల్ మాయలో ఢిల్లీ ప్రజలు చిక్కుకోవద్దని బిధూరి సూచించారు. ఢిల్లీ ప్రజల కోసం అంకితమైన బిజెపికి మెజారిటీ ఇవ్వాలని కోరారు. బిజెపి అంటే తనకు ఎంత అంకితభావం ఉందో ప్రజల పట్ల కూడా అంతే అంకితభావం ఉందని, ముఖ్యమంత్రి పదవి తనకేననడం పూర్తిగా నిరాధారమని ఆయన వివరించారు. బిజెపికి విధేయ సేవకుడిగానే కొనసాగుతానని చెప్పారు. దీనికి ముందు, బిజెపి సిఎం అభ్యర్థిగా రమేశ్ బిధూరిని ఎంపిక చేసినట్లు తనకు ఆ పార్టీ వర్గాల నుంచే తెలిసిందని, ఒకటి రెండు రోజుల్లో బిధూరి సిఎం అభ్యర్థిత్వాన్ని ఆ పార్టీ ప్రకటించనుందని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై కేంద్ర హోం మంత్రి ఆక్షేపణ తెలిపారు. మా పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్తి ఎవరో ఆయన (కేజ్రీవాల్) చెప్పడం ఏమిటని ప్రశ్నించారు.



# ఢిల్లీ ఎన్నికల్లో అజిత్‌వర్గం ఎన్సీపీ పోటీ

**న్యూఢిల్లీ, జనవరి 12:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుండటంతో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఈ ఎన్నికల బరిలోకి ఇపుడు మహారాష్ట్ర డిప్యూటి సీఎం అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ దిగుతోంది. 25నుంచి 30స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దింపుతోంది. ఇప్పటివరకూ ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెసన బిజెపిలమధ్యనే త్రిముఖపోటీ ఉంటుందని భావించారు. ఇకపై ఎన్సీపీ కూడా పోటీకి వస్తుండటంతో చతుర్ముఖపోటీ అవుతుంది. ఎలాంటి పొత్తులేకుండా ఒంటరిగా పోటీచేసేం దుకు సిద్ధం అయింది. వివిధ కమ్యూనిటీలకు చెందిన ఓటర్లున్న ప్రాంతాలపై దృష్టిపెట్టింది. కొన్ని ప్రాంతాల్లో తమ అభ్యర్థులను ఖరారు చేసింది. రాజధానిలో తమ పార్టీని బలోపేతం చేసుకునేందుకు తీవ్రస్థాయిలోప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది ఎన్సీపీ ఢిల్లీ ఎన్నికల బరిలో దిగడం ఇదేమీ తొలిసారి కాదు. 2020లోనూ ఆపార్టీ ఐదుస్థానాల్లో పోటీచేసింది కానీ ఒక్క సీటుకూడా రాబట్టలేదు. అయితే 2023లో ఎన్సీపీలోని ఎమ్మెల్యేలతో కలిసి అజిత్‌పవార్ తన బాబాయ్ శరద్‌పవార్‌పై తిరుగుబాటు చేయడంతో పార్టీలో చీలిక ఏర్పడింది. ఆసంఘటన తర్వాత ఢిల్లీ ఎన్నికల్లో ఎన్సీపీ పోటీకి దిగడం ఇదే మొదటిసారి. ఢిల్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించేదిశగా ఆప్ కృషిచేస్తుంటే రాజధాని గద్దె ఎక్కేందుకు కాంగ్రెస్, బిజెపిలు విశ్వప్రయత్నాల్లో తలమునకలయ్యాయి. ఇపుడు ఎన్సీపీ కూడా పోటీచేస్తుండటంతో ఢిల్లీలో పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి.



## కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకుంటున్నా

### భారత సంతతి ఎంపి అనితా ఇందిరా ఆనంద్

**ఒట్టావో, జనవరి 12:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. లిబరల్ పార్టీ నాయకత్వ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలిపారు. దీంతో కెనడా ప్రధానిగా పోటీపడే మొదటి ఐదుగురిలో ప్రస్తుత రవాణా శాఖ మంత్రి, భారత సంతతి ఎంపి అనితా ఇందిరా ఆనంద్ పేరు కూడా ఉంది. కాగా తాజాగా ఆమె కీలక ప్రకటన చేశారు. కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకొంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఓక్విల్లే పార్లమెంట్ ఎంపి మరలా ఎన్నికవ్వాలని కోరుకోవట్లేదని తెలిపారు. అయితే తదుపరి ఎన్నికల వరకు ప్రస్తుతం తనకు ఉన్న బాధ్యతలను నిర్వర్తిస్తానన్నారు. పార్లమెంటు సభ్యురాలిగా లిబరల్ టీమ్‌లో తనను స్వాగతించినందుకు కీలకమైన కేబినెట్ పోర్ట్‌ఫోలియోలను అప్పగించినందుకు ట్రూడోకు, తనను ఎన్నుకున్నందుకు ఓక్‌విల్లే ప్రజలకు అనిత కృతజ్ఞతలు తెలిపారు.

'మనం దేశానికి, సమాజానికి అనేక విధాలుగా సేవ చేయవచ్చు. ప్రజా ప్రతినిధిగా కెనడాను సురక్షితంగా, బలంగా, స్వేచ్ఛగా ఉంచడానికి చేయాల్సినవన్నీ చేశారు. నేను పుట్టకముందే కెనడాకు వలస వచ్చిన నా తల్లిదండ్రులు ఈ దేశ గొప్పదనాన్ని మాకు అందించిన సహకారాన్ని చెప్తూ పెంచారు. మా లిబరల్ టీమ్ కోసం, ఓక్‌విల్లే కోసం అన్నింటికంటే కెనడా కోసం నేను ఇక్కడ ఉంటాను' అని అనిత పేర్కొన్నారు.

**ఎవరీ అనితా ఆనంద్?:** తమిళ్, పంజాబీ మూలాలున్న 57 యేళ్ల అనితా ఆనంద్ ఆక్స్‌ఫర్డ్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. 2019లో ఓక్‌విల్లే నుంచి ఎంపిగా ఎన్నికైన వెంటనే ట్రూడో కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. 2019 నుంచి 2021 వరకు ప్రజాసేవల మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత రెండేళ్లపాటు రక్షణమంత్రిగానూ వ్యవహరించారు. ఆమె రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. గత నెలలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా, అంతర్గత వాణిజ్యవ్యవహారాలమంత్రిగా బాధ్యతలు అందుకున్నారు. అనిత తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబ్‌కు చెందిన వారు.

# మానవ కవచాలు వాడుతున్న హమాస్

## పాలస్తీనా అథారిటీ ధ్వజం



**వెస్ట్‌బ్యాంక్(పాలస్తీనా), జనవరి 12:** హమాస్ మానవకవచాలను వాడుతోందని పాలస్తీనా అథారిటీ సంస్థ తీవ్ర ఆరోపణలు చేసింది. వెస్ట్ బ్యాంక్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు ఎంత మాత్రం అంగీకరించబోమని తెలిపింది. అయితే హమాస్‌నేత అబ్దుల్‌రహ్మాన్ షడిడ్ ఈ ఆరోపణలు ఖండించారు. పాలస్తీనా అతారిటియే తమ సభ్యులను హత్యచేసేందుకు యత్నిస్తోందని ఆరోపిస్తూ టెలిగ్రామ్‌ఛానెల్‌లో ప్రకటించారు. తుల్కార్మ్ గవర్నరేట్ వద్ద ఏంజరిగిందో చూసారని, భద్రతా దళాలు హమాస్ వాహనంపై కాల్పులుజరిపాయని అందులోని వారిని హత్యచేసేందుకు యత్నించినట్లు ఆరోపించారు. కొన్ని రోజులవ్యవధిలోనే జరిగిన రెండో దాడి అని వెస్ట్‌బ్యాంక్‌లో హమాస్ సభ్యులను చంపాలని పాలస్తీనా అథారిటీసూచనలు చేసిందని ఈసంఘటనలు రుజువుచేస్తున్నాయన్నారు. గత 38 రోజుల్లో జెనిన్ శరణార్థి శిబిరంలోజరిగిన ఘటనలను చూస్తే పాలస్తీనీయుల రక్తంచిందించడానికి పిఎ కుట్రపన్నుతున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. అక్కడ 19 మంది మరణానికి ఆ సంస్థకారణమని తెలిపారు.పాలస్తీనా అథారిటీని నియంత్రించే ఫతా సంస్థ స్పందిస్తూ హమాస్‌ను వెస్ట్‌బ్యాంక్‌లోకి అనుమతించబోమని ఇరాన్‌కోసం ఇక్కడి ప్రజలప్రయోజనాలు ఆస్తులను నాశనం చేసిందని, గాజా వినాశనానికి కారణమైందని, ఇజ్రాయెల్‌యుద్ధంచేయడానికి అవసరమైన కారణాలు హమాసే ఇచ్చిందని ఆ సంస్థప్రజలను కవచాలుగా వాడుకోవడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. గాజాలోని మాన వీయ సంక్షోభానికి హమాసేకారణమని, వెస్ట్ బ్యాంక్‌లో మళ్లీ హమాస్ కార్యకలాపాలు ప్రారం భించనీయమని ఇరాన్ విస్తరణ కాంక్షకోసం పాలస్తీనాలోప్రభావాన్ని పెంచుకుందని ఆరోపిం చింది. ప్రస్తుతం పాలస్తీనా అతారిటీ ఆధ్వర్యం లోని దళాలుజెనిన్ క్యాంప్‌లో హమాస్‌ను నిర్మూలించే చర్యలు చేపట్టాయని ఫతా తెలిపింది.

# పదేళ్లయినా చల్లారని పగ..యుపిలో పరువు హత్యలు

## కుమార్తె లేచిపోయిందన్న కక్షతో మనవరాలు, వృద్ధురాలు హత్య

**హాయత్‌నగర్(యుపి), జనవరి 12:** పక్కింటి యువకుడితో తమ కుమార్తె పారిపోవడాన్ని తలవంపులుగా భావించిన కుటుంబం పదేళ్ల గడిచినా ప్రతీకారేచ్ఛతో రగిలిపోయింది. అదునుచూసి మూడేళ్ల పాపను, 55 ఏళ్ల వృద్ధురాలిని దారుణంగా హత్య చేసారు. ఆ పసికందు తమ కూతురు సంతానమేనని కూడా పట్టించుకోలేదు. ఉత్తరప్రదేశ్‌లోని హాయత్‌నగర్ గ్రామంలో ఈ సంఘటన జరిగింది. గ్రామంలోని రామ్‌నాథ్, ప్రేమ్‌పాల్ ఇద్దరూ ఒకే కమ్యూనిటీ వ్యక్తులు. పదేళ్లక్రితం ప్రేమ్‌పాల్‌కూతురు ఆశాదేవి రామ్‌నాథ్‌కొడుకు విజయ్‌కుమార్‌తో పారిపోయింది. ఇద్దరూ పెళ్లిచేసుకుని చెన్నైలో కాపురం పెట్టారు. కూలి పనిచేస్తూ బతుకుతున్నారు. మూడేళ్లక్రితం ఈ జంటకు కూతురుపుట్టగా కల్పన అని నామకరణం చేసారు. భార్యాభర్తలు ఇద్దరూ పనిచేస్తుండటంతో కల్పనకు ఆరునెలలు నిండగానే తీసుకెళ్లి నాయనమ్మకు అప్పగించారు. అప్పటినుంచి కల్పన హాయత్‌నగర్‌లో తాత రామ్‌నాథ్, నాయనమ్మ గీతాదేవి వద్ద పెరుగుతోంది. అయితే కూతురు ఆశాదేవి లేచిపోయి పెళ్లిచేసుకోవడం తమకు అవమానంగా భావించిన ప్రేమ్‌పాల్ పగతో రగిలిపోయాడు. పదేళ్లు గడిచినా ఆ కుటుంబంలో పగ చల్లారలేదు.

ఈక్రమంలోనే రామ్ నాథ్‌లేని సమయంలో ఆయన భార్య గీతా దేవిని,మనవరాలు కల్పనను ప్రేమ్‌పాల్ ఆయన కొడుకు కలిసి దారుణంగా హత్యచేసారు. కల్పన తనకూ మనవరాలేననే విషయంకూడా ప్రేమ్ పాల్‌కు పట్టలేదు. ఈ హత్యలపై విజయకుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పాక్‌తో జట్టు కట్టిన బంగ్లాదేశ్

**ఢాకా, జనవరి 12:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవిని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందడం ఆదేశంలోని హిందువులు మైనార్టీలపై దాడి నేపథ్యంలో భారత్ బంగ్లామధ్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పాకిస్థాన్ అనుకూలంగా అనేక చర్యలు తీసుకుంటున్నది. ఆ దేశంతో వాణిజ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు వీసా ప్రక్రియను యూనస్ ప్రభుత్వం సులభతరంచేసినట్లు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్ రాయబారులు ఉన్నతాధికారులకు వీసాలు జారీచేసే సమయంలో ఢాకా నుంచి క్లియరెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. వీటిని తొలగిస్తున్నట్లు ప్రస్తుతప్రభుత్వం ప్రకటించినట్లు పాకిస్థాన్‌లోని బంగ్లాదేశ్ హైకమిషనర్ ఇక్బాల్ హుస్సేన్ లాహోర్ ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార వర్గాలకు వెల్లడించారు. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ఆసక్తి చూపిస్తోందని అన్నారు. ఇందులోభాగంగానే ఇరుదేశాలమధ్య వాణిజ్యం పెట్టుబడులను పెంచడంకోసం ఈచర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరస్పర వాణిజ్యం సహకారానికి ఉన్న అడ్డంకులను తొలగించడం ఇరుదేశాల బాధ్యత అన్నారు. 18 కోట్లజనాభా ఉన్న బంగ్లాదేశ్ పాకిస్థాన్‌కు ముఖ్యమైన వాణిజ్య మార్కెట్‌గా మారుతుందని హుస్సేన్ అన్నారు. ఈ అవకాశం పాక్ సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ప్రపంచం వ్యాప్తంగాప్రాంతీయ సహకారం పెరుగుతున్నా దక్షిణాసియా ఇప్పటికీ సవాళ్లను ఎదుర్కొంటున్నదని వీటిని అధిగమించేందుకు సమిష్టికృషి అవసరమని అన్నారు. ప్రాంతీయ వాణిజ్యం సహకారాన్ని పెంపొందించేందుకు దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం కీలకపాత్ర పోషిస్తున్నదన్నారు. షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత తాత్కాలిక సారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో పూర్తిగా మార్పులు వచ్చాయి. ఈ క్రమంలోనే రెండుదేశాలమధ్య వాణిజ్య సంబందాలు బలోపేతం అవుతున్నాయి. అందులో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి గతనెల పాక్‌నుంచి నేరుగా బంగ్లాకు కార్గోషిప్ సరకు రవాణా నౌకలు చేరుకున్నాయి. హసీనా ప్రభుత్వం ఉన్నపుడు పాకిస్తాన్‌నుంచి వచ్చే కార్గోను భౌతికంగా తనిఖీచేయాలనే నిబంధన ఉండేది. ప్రస్తుత ప్రభుత్వం దానిని తొలగించింది. దాంతో కార్గో తరలింపు పాక్‌నౌకలకు సులభం కానుంది. అయితే సరకు రవాణా ముసుగులో ఈశాన్యరాష్ట్రాల్లోని వేర్పాటు వాద గ్రూపులకు ఆయుధలు అందే ప్రమాదం ఉందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

# కాశీవిశ్వనాధుని చెంత యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్ సతీమణి

**వారణాసి, జనవరి 12:**మహాకుంభ్‌మేళాకు విదేశీ యాత్రీకులు, ప్రముఖులు కూడా వస్తున్నారు. యాపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్ సతీమణి లారెన్ పావెల్ జాబ్స్ కాశీలోని విశ్వనాథ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రయాగరాజ్‌కు వెళ్లేముందు లారెన్స్ కాశీ విశ్వనాథ మందిరంలో ప్రత్యేక పూజలు చేసారు. భారతీయ సాంప్రదాయ దుస్తులు దరించిన ఆమె కాశీ దేవాలయం పవిత్ర శివునికి పూజలు చేసారు. ఆమె హిందూ సాంప్రదాయాన్నే గౌరవిస్తారు. అదే సాంప్రదాయం ఆచరిస్తున్నట్లు తెలుస్తోంది. హిందువులు తప్ప మరే ఇతర మతస్తుడు కూడా శివలింగాన్ని స్పృశించే అర్హత ఉండదని చెపుతారు. అందువల్లనే ఆమె బయటినుంచే శివలింగాన్ని చూసి ప్రత్యేకప్రార్థనలు చేసారు. స్వామికైలాసానంద్ గిరిజి మహారాజ్ ఆమెను దేవాలయానికి తోడ్కొని వచ్చారు. ఎలాంటి ఇబ్బందులు, కష్టాలు లేకుండా మహాకుంభ్ సజావుగా సాగాలని దేవదేవుడిని కోరినట్లు చెప్పారు. అమెరికానుంచే మాతోపాటు మహర్షి వ్యాసానంద్ వచ్చారు. లారెన్ తన పేరును కమలాగా మార్చుకున్న సంగతి తెలిసిందే. ఆమె ప్రయాగరాజ్‌లోని మహాకుంభ్‌ప్రాంతానికి వెళతారని కైలాసానంద్ గిరి మహరాజ్ చెప్పారు. గంగా నదిలో పవిత్రస్నానం ఆచరించి త్రివేణిసంగమంలోకూడా స్నానంచేస్తారని ఆయన చెప్పారు.



13-1Pg6exHMNWJQE.qxd:13-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





ఆదివారం అధికారులు,అర్చకులతో సమీక్షిస్తున్న ఇఓ బాపిరెడ్డి

# గిరి ప్రదక్షిణకు విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు విస్తృతస్థాయి ఏర్పాట్లను ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం ఆలయ పరిపాలనా భవనంలోని తన ఛాంబర్‌లో అర్చకులు అధికారులతో సమీక్షించారు. ఆలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించటం ఆనవాయితి. ధనుర్మాసం ప్రారంభం అయినప్పటి నుంచి పట్టణంలో ప్రతి రోజూ గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణ భారీ ఎత్తున నిర్వహించాలని సంక్రాంతి, శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భారీ ఎత్తునజనం హాజరౌతారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులను పరుగులు తీయిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 15న కనుమ సందర్భంగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 14న గిరిప్రదక్షిణకు ముందు శూలం పల్లకి గిరి ప్రదక్షిణను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ నెల 14న సంక్రాంతి పర్వదినం సందర్భంగా అమ్మవారిని గొబ్బెమ్మగా బంగారు సింహావాహనంపై గ్రామోత్సవం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**మూడు రోజులు ఆర్జిత సేవలు రద్దు:** గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉత్సవర్లు ప్రదక్షిణకు వెళతారు కాబట్టి మూడు రోజుల పాటు భక్తుల ఆర్జీత సేవలు రద్దు చేసినట్లు ఆలయాధికారి టి.బాపిరెడ్డి ఓప్రకటనలో తెలిపారు. 14,15 తేదుల్లో మూడు కాలాల అభిషేకాలను దేవస్థానం రద్దు చేసినట్లు వివరించారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ సమీక్షల్లో ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్‌ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీ ధర్‌రెడ్డి, ఎఇఓలు లోకేష్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి ఎస్ఓ నాగభూషణం యాదవ్, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్‌లు పాల్గొన్నారు.

# టిటిడి పాలనలో ప్రక్షాళన తప్పదా!?

## అధికారుల 'పెత్తనం'పై పాలకమండలి ఆగ్రహం

## సిఎం ఎదుటే ఛైర్మన్, ఇఓ వాగ్వాదం ఉదంతం మరింత సీరియస్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ళలో జరిగిపోయిన నష్టాన్ని, తప్పిదాలపై ప్రక్షాళన చేసేదిశగా ఎనిమిదినెలల ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్న సమయంలో ,దేవస్థానం పరిపాలనలో కీలకంగా వ్యవహరించే పాలకమండలితో అధికారులు విభేధించడం ఇప్పుడు ఎక్కడకు దారితీస్తుందనేది పెద్ద చర్చనీయాంశంగా మారింది. టిటిడిలో గత నిర్ణయాలపై ప్రక్షాళనకంటే తాజా పరిణామాలతో పాలనలో అధికారుల ప్రక్షాళన చేయాల్సిన దిశగా ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఇందుకు నిదర్శన ఘటనగా ఐదురోజుల క్రిందట తిరుపతిలో తొక్కిసలాట ఘటనతో ఆరుగురు భక్తులు మృతి చెందడం చోటుచేసుకున్న అంశం తీవ్రంగా దేశవ్యాప్తంగా కలచివేసింది. మృతుల కుటుంబాలను ఓదార్చేందుకు, క్షతగాత్రులను పరామర్శించేందుకు గత గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతికి వచ్చారు. ఆ సందర్భంలో సిఎం ముందే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఓ జె.శ్యామలరావు మాటామాటా పెరిగి గట్టిగా విభేధించారు. ఈ పరిణామాన్ని గమనించి ఇద్దరినీ వారించిన చంద్రబాబు దీన్ని సీరియస్‌గానే తీసుకున్నారు. ఇదే ఘటనపై ఏకంగా టిటిడి ఇఓ,అదనపు ఇఓ మధ్య అవగాహనలేదని, సమన్వయంలేకపోయిందని విరుచుకుపడ్డారు. తప్పిదం జరగడానికి ఇఓ,అదనపు ఇఓ పనితీరు ,పర్యవేక్షణ సరిగా లేదనే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత స్వయంగా సిఎం నే, సీనియర్ ఐఎఎస్ అధికారి.మంచివ్యక్తిత్వం ఉన్న శ్యామలరావును ఇఓగా నియమించారు.ఆ తరువాత అదనపు ఇఓగా సీనియర్ ఐఆర్ఎస్ అధికారి, భక్తిభావం, విశ్వాసం ఉన్న సిహెచ్. వెంకయ్యచౌదరిని తీసుకువచ్చారు. కొంతకాలానికి తనకు నమ్మకస్థుడైన, దేవునిపట్ల విశ్వాసం, భక్తిభావం ,చిత్తూరుజిల్లా వాసిగా ఎంతో అనుభవం ఉన్న బిఆర్ నాయుడును పాలకమండలి ఛైర్మన్‌గా నియమించి టిటిడిలో పాత విధానాలను మార్పుచేసి, కొత్తవిధానాల అమలుచేయాలని, సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం చేయించాలనే దిశగా అడుగులు వేయాలని స్పష్టమైన సంకేతాలిచ్చి పంపారు. ఆదిలోనే టిటిడిలో అధికారులు, పాలకమండలి మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే స్థాయిలో వివాదం రాజుకుంది. దీనికి తోడుగా మండేమంటకు ఆజ్యంపోసినట్లు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో ఉచిత టోకెన్లు జారీచేసేందుకు తీసుకున్న చర్యల్లో వైకుంఠద్వారాలు తెరచుకోకముందే విషాద ఘటన జరిగిపోయింది. తదనంతరం పాలకమండలి, అధికారుల మధ్య సమన్వయంలేదని, ఆధిపత్యపోరు ఉందనేది రాజకీయ చతురత కలిగిన సిఎం చంద్రబాబుకు అర్థమైంది. దీంతో ఈ వివాదం పెద్ద తలనొప్పిగా మారకముందే ఇప్పుడు టిటిడి పరిపాలనలో పూర్తిస్థాయిలో మార్పులు చేసేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఆరుగురు మృతికి, 40మందివరకు క్షతగాత్రులవడానికి టిటిడి ఇఓ పనితీరులో లోపాలు కూడా ఒక కారణమని పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సిఎంకు విన్నవించారు. సిఎం పరామర్శ సందర్భంలోనే ఇఓపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వెలిబుచ్చారు. అయితే ఇప్పటికే ఈ ఘటనలో టిటిడి జెఇఓ గౌతమి, సివిఎస్ఓ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు బదిలీ అనివార్యమయ్యాయి. మరో ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటుపడింది.

**ఆయన బదలీ తప్పదా!?:** తనెంతో నమ్మికొలిచే ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచుకోకముందే తిరుపతిలో జరిగిన విషాధ ఘటనపై తీవ్ర ఆగ్రహం, అసహనం చెందిన సిఎం చంద్రబాబునాయుడు నిశితంగా పరిణామాలను గమనించారు. టిటిడి ఇఓ పనితీరు ఆగ్రహం తెప్పించింది. టిటిడి పరిపాలనలో సుప్రీమ్ అయిన పాలకమండలితో సఖ్యతగా వ్యవహరించలేకపోవడం,భక్తులకు సేవలందించడంలో సహకరించడంలేదనే అంశంపై ఇఓను తప్పించాలని ఛైర్మన్ కూడా గట్టిగా సిఎంకు విన్నవించారు. తిరుమలలో ఆ ముగ్గురు కీలకుల మధ్య సమన్వయం లేదని, ఎవరికి వారే నిర్ణయాత్మక శక్తులుగా ఎదగాలని వ్యవహరిస్తుండటంతో సమస్య మరింత జఠిలమై చెడ్డపేరు మూటగట్టుకోకముందే పరిష్కారం చూపే దిశగా ఆలోచనచేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇఓను మార్పుచేసి మరింత సఖ్యతగా ,అనుభవం ఉన్న ఐఎఎస్ అధికారిని నియమించడమే మంచిదనే నివేదికలు కూడా ప్రభుత్వానికి అందాయి. ఈ నివేదిక ఆధారంగా ఆయనను తప్పించేందుకే చూస్తున్నారనేది టిటిడి వర్గాల్లో పెద్ద చర్చ జరుగుతోంది. ఇదేగాక గతనెలలోనే ఛైర్మన్ నాయుడు అమరావతి వెళ్ళి సిఎంను కలసి ఇఓ తీరుపై ఫిర్యాదు చేయడం, ఇఓను పిలిచి కలసి పనిచేసుకోవాలని ,సమన్వయం అవసరమని తనదైన మాటగా సూచించారు. అయినా మార్పు కనిపించకపోవడంతో కొంతకాలం ఉంచినా చెడ్డ పేరు వస్తుందని, బదిలీనే శరణ్యమన్నట్లు సమాచారం.

# తెలుగు రాష్ట్రాల రైల్వే డీజిల్ షెడ్డులలో పెరుగుతున్న సూపర్‌వైజర్ ఖాళీలు

## పనిభారంలో డీజిల్ షెడ్ సెక్షన్ ఇంజినీర్లు



**గుంతకల్లు రైల్వే,జనవరి 12,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని డీజిల్ షెడ్‌లలో కీలకమైన సూపర్‌వైజర్ కేటగిరిలో ఖాళీల స్కోర్ ఏరోజుకారోజు పెరుగుతూనే ఉంది. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిది లోని కాజీపేట రైల్వే డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో-7,ఎలక్ట్రికల్ వింగ్‌లో మరో 4వెరసి మొత్తంగా 11సెక్షన్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని గుత్తి డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో-10, ఎలక్ట్రికల్ వింగ్‌లో-3 వెరసి మొత్తం 13సెక్షన్ ఇంజనీర్ పోస్టులు,గుంతకల్లు డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో-6,ఎలక్ట్రికల్ వింగ్‌లో-7 వెరసి మొత్తం 13సెక్షన్ ఇంజనీర్ పోస్టులు, మౌలాలి డీజిల్ షెడ్‌లో మెకానికల్ వింగ్‌లో 2,విజయవాడ డీజిల్ షెడ్‌లో మెకానికల్, ఎలక్ట్రికల్ వింగ్‌లలో ఒక్కోక్కటి చొప్పున రెండు సెక్షన్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెరసి మొత్తం దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మెకానికల్ వింగ్‌లో 26,ఎలక్ట్రికల్ వింగ్‌లో మరో 15 చొప్పున మొత్తం 41సెక్షన్ ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే వర్గాల సమాచారం. వీటిని తక్షణమే భర్తీ చేసి సిబ్బందిపై అదనపు పనిభారాన్ని నివారించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# నేటి నుంచి పలు రైళ్ల రద్దు..

**గుంతకల్లు రైల్వే,జనవరి 12,ప్రభాతవార్త:** నిర్వహణ పరమైన కారణాల వల్ల తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07032ఎక్స్‌ప్రెస్‌ను సోమవారం ఈ నెల(13)న రద్దు చేశారు. అలాగే చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07031ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14న,మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07122ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 13న సోమవారం,షోలాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 01437ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16న,తిరుపతి నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 01438ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17న,గుంటూరు నుంచి కొల్లం వెళ్లే నెంబర్ 07181ఎక్స్‌ప్రెస్‌ను, కొల్లం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07182 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 20న రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

# తిరుచానూరులో డొమెస్టిక్ గ్యాస్ పైప్‌లైన్ సరఫరాను ప్రారంభించిన సిఎం

## లబ్దిదారుల కుటుంబతో మాట్లాడి తక్షణమే ఇల్లు మంజూరు చేసిన సిఎం చంద్రబాబు



**తిరుపతి కలెక్టరేట్, జనవరి 12 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా తిరుచానూరులో నివాసం ఉంటున్న శరవణ ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులను కలిసి వారి ఇంటికి అమర్చిన డొమెస్టిక్ పైప్ లైన్ నేచరల్ గ్యాస్ (పీఎన్‌జీ) సరఫరాను సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించి స్వయంగా చంద్రబాబు టీ పెట్టాడు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ గ్యాస్ పైల్ లైన్ గురించి అడగగా వారు ఈ గ్యాస్ పైప్ లైన్ చాలా ఉపయోగకరంగా ఉందని ప్రతి సారి సిలిండర్లు అయిపోతే మళ్ళీ సిలిండర్ తెచ్చుకునే అంత వరకు ఇబ్బంది ఉండేదని ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేదని, 24 గంటలు గ్యాస్ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. మీటరు అమర్చుతారని ఎంత గ్యాస్ వాడితే దానికి మాత్రమే ప్రతి నెల కరెంటు బిల్లు లాగా గ్యాస్ బిల్లు కట్టుకోవడానికి చాలా సులభతరంగా ఉందని తెలిపారు. వారి వృత్తి, ఆర్థిక పరమైన విషయాలను గురించి అడుగగా తాను కార్పెంటర్ పని చేస్తున్నానని ప్రస్తుతం పనులు లేక రెండు ఆవులు ఉన్నాయని తెలిపారు. వారు తమ సొంత ఇల్లు లేదని తెలుపగా అప్పటికప్పుడే రూ.3లక్షల రూపాయలు గృహ నిర్మాణ సంస్థ ద్వారా గృహాన్ని మంజూరు చేస్తూ అదనంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయలు మంజూరు చేసి పీఎంఈజీపీ క్రింద నాలుగు ఆవులకు రెండు లక్షల రూపాయలు మంజూరు పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఏపీ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, ఆర్ అండ్ బి మినిస్టర్ బీసీ జనార్ధన్‌రెడ్డి, చంద్రగిరి, తిరుపతి, నగరి, శ్రీ కాళహస్తి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరని శ్రీని వాసులు, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జేసీ శుభం బన్సల్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందుని కానుకలకే కన్నం వేస్తున్న కంత్రీగాళ్లు!

## ఆధునిక పరకామణి భవనంలోనూ సిబ్బంది చేతివాటం



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు ముడుపులను కానుకలుగా సమర్పించుకున్న నగదునే తస్కరించే కంత్రీగాళ్ళు పరకామణిభవనంలో తిష్టవేశారంటే ఆశ్చర్యం కలిగించడం లేదు. ఆపదమొక్కులవాడికి ఎంతో భక్తివిశ్వాసాలతో భక్తులు తమ కష్టార్జితాన్ని కానుకలుగా రోజుకు సరాసరి 3.50కోట్లరూపాయల నుండి 4కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తోంది. ఇందులో దేశ,విదేశీ భక్తులు తమతమ కరెన్సీని సమర్పించుకుంటారు. కోట్ల రూపాయల కానుకల లెక్కింపుకు అధునాతన టెక్నాలజీ పరకామణి భవనం ఉంది. సుమారు 25కోట్లు రూపాయలు వ్యయంతో చుట్టూ నిఘానేత్రాలతో నిరంతరం పర్యవేక్షణ సాగించేలా లెక్కింపు జరుగుతుంది. విదేశీ కానుకలకు ఎంతో విలువ. ఈ కానుకలు లెక్కించేందుకు పరకామణిలో ఔట్‌సోర్సింగ్ క్రింద సిబ్బందిని నియమించుకుంటారు. ప్రస్తుతం 105మంది వరకు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉండగా వీరిలో 70మంది నాలుగేళ్ళక్రిందట అప్పటి వైసిపి ప్రభుత్వంలోని టిటిడి పెద్దలు అప్పగించిన కాంట్రాక్టర్ ద్వారానే పనిచేస్తున్నారు. ఆరునెలల క్రిందట ప్రస్తుత ప్రభుత్వం మరో కాంట్రాక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించింది. వీరిలో 35మంది కొత్తవారు ఉన్నారు. మరో 35మంది తిరుపతిలోని పరకామణిలో సేవలందిస్తున్నారు. వీరికి సహాయకులుగా పరాకమణి సేవకులు ఉంటారు. ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే వారిపై పర్యవేక్షణకు డిప్యూటీ ఇఓ అధికారి, 15మంది వరకు శాశ్వత ఉద్యోగులు ఉంటారు. పరకామణి భవనంలోపల, వెలుపల నిరతంరం నిఘానేత్రాలతో విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుంది. మరీ ఇంత పటిష్ట నిఘా సమయంలోనే పరకామణిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్య 100గ్రాముల బంగారు బిస్కెట్‌ను చోరీ చేయడం దొరికిపోవడం విశేషం. ఈ కానుకల బంగారు నగలు,నగదును లెక్కించే సిబ్బంది పలువురు గతంలో చేతివాటం చూపించి విదేశీ కరెన్సీని అందినకాడికి దండుకున్న సందర్భాలు, కేసులు ఉన్నాయి. మరీ తాజాగా పట్టుబడిన పెంచలయ్యకు ఎవరు సహకారం అందిస్తున్నారనేది ఇప్పుడు సంచలనంగా మారింది. కాగా రెండు షిఫ్టుల్లో ఉద్యోగులు సేవలందిస్తున్నా, పకడ్బందీగా నిఘానేత్రాలతో 24గంటలూ పర్యవేక్షిస్తూన్నా దొంగలు దేవుని సొమ్మునే కాజేస్తున్నారంటే వీరికి ఏ శిక్ష వేయాలనేది ఆ వడ్డీకాసులవాడే నిర్ణయించాలి. ఆలయంలోపల ఉన్న ప్రధాన హుండీ కానుకలతో నిండిపోతుంటుంది. సరాసరి రోజుకు 9దఫాలుగా హుండీలోని కానుకలు పరకామణికి తరలించి లెక్కిస్తుంటారు.

# పాతబకాయిలు విడుదల చేసిన సిఎంకు ధన్యవాదాలు

**విజయవాడ, జనవరి 12, ప్రభాతవార్త :** సంక్రాంతి కానుకగా రు.1300 కోట్ల పాతబకాయిలు విడుదల చేసిన ఆంధ్రరపదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లకు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు మాట్లాడుతూ ఉద్యోగులకు మేలు చేసిన ముఖ్యమంత్రి ఐఆర్ ప్రకటిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని, రు.25వేల కోట్ల బకాయిలకు గాను రు.1300 కోట్లు మాత్రమే విడుదల చేశారని మిగిలిన మొత్తాన్ని విడుదల చేయాలని కోరారు. అలాగే రిటైరైనవారి బెనిఫిట్స్ చెల్లింపు, ఏపిజిఎల్ఐ బాండ్స్ ద్వారా రావాల్సిన నగదు చెల్లింపు, సరెండర్‌లీవ్‌లకు సంబంధించిన బకాయిల చెల్లింపు, పెండింగ్ డిఏలు చెల్లింపు లు చేయాలన్నారు. అలాగే పిఆర్‌సి కమిటీరిపోర్టు వెంటనే ప్రభుత్వానికి నివేదించేలా ఆదేశాలిచ్చి ఉద్యోగులకు మంచి ఫిట్‌మెంట్ ఇవ్వాలని సిఎంను కోరారు.



# నకిలీ సిగరెట్ల విక్రయ ముఠా పట్టివేత

## రూ.2 కోట్ల విలువ చేసే సరుకు స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, జనవరి 12, ప్రభాత వార్త:** ప్రముఖ బ్రాండ్లకు చెందిన సిగరెట్లకు నకిలీలు తయారు చేసి విక్రయాలు జరుపుతున్న ముఠా సభ్యుడు ఒకరిని నెల్లూరు జిల్లా విజిలెన్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం నగరంలోని రామలింగాపురం సమీపంలో ఉన్న ఒక గోదాముతో పాటు నగర శివాలల్లోని ఇనమడుగు సెంటర్ వద్ద ఉన్న ఒక ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలోనూ సోదాలు నిర్వహించారు. రామలింగాపురం గోదాములో విక్రయాలు జరిపేందుకు సిద్ధంగా ఉంచిన ప్రముఖ బ్రాండ్లకు చెందిన రూ. 1,73,59,600 విలువచేసే సిగరెట్ ప్యాకెట్లను, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో రూ. 47,52,000 విలువచేసే నకిలీ సిగరెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

చెన్నై నగరానికి చెందిన కమల్ తివారి అనే వ్యక్తి గత కొంతకాలంగా ఉత్తరాది రాష్ట్రాల నుండి ఈ నకిలీ బ్రాండ్ సిగరెట్లు ఇక్కడకు తీసుకొచ్చి విక్రయాలు జరుగుతున్నాడని విజిలెన్స్ సిబ్బంది విచారణలో వెల్లడైంది. ఇక్కడ విక్రయాలు నిర్వహించేందుకు జగదీష్ అనే వ్యక్తిని మేనేజర్‌గా ఏర్పాటు చేసు కొని నెల్లూరు జిల్లాతో పాటు పక్క జిల్లాలకు కూడా ఈ నకిలీ సిగరెట్లను సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నామని, కమల్ తివారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుని విచారిస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

# డాక్టర్ ప్రభావతిపై లుక్ అవుట్ నోటీసులు

## త్రిబుల్ ఆర్ కేసులో బిగిస్తున్న ఉచ్చు

**విజయవాడ, జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభ ఉపసభాపతి, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజును గత ప్రభుత్వ హయాంలో సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి, అంతమొందిం చేందుకు యత్నించిన కేసులో కీలక నిందితురాలైన గుంటూరు జీజీహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిపై లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. ఆమె విదేశాలకు పారిపోయే అవకాశం ఉండటంతో కేసు దర్యాప్తు అధికారి,ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం.డాక్టర్ ప్రభావతి అరెస్టుకు నాలుగు ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలిస్తున్నారు. అప్పట్లో వైకాపా ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజును సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి, తీవ్రంగా గాయపరిచారు. ఆయన శరీరంపై గాయాలేమీ లేవంటూ డాక్టర్ ప్రభావతి తప్పుడు ధ్రువీకరణ పత్రం జారీ చేశారన్నది అభియోగం. జీజీహెచ్‌లో అప్పట్లో రఘురామకు వైద్యపరీక్షలు చేసిన వైద్యు లు ఆయన రెండు పాదాలు కమిలిపోయి ఉన్నట్లు కేస్ షీట్‌లో పేర్కొనగా, ఆ వాస్తవాలన్నింటినీ మెడి కల్ బోర్డు కప్పిపుచ్చుతూ రఘురామ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, బయటకు కనిపించే గాయా లేవీ లేవని, కొట్టడం వల్ల ఎలాంటి గాయాలు కాలేదని మోసపూరిత నివేదిక సమర్పించింది. రఘురా మను కోర్టులో హాజరుపరచడానికి ముందు వైద్యపరీక్షల నిమిత్తం జీజీహెచ్ కార్డియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బేతం రాజేంద్రను సీఐడీ కార్యాలయానికి పిలిపించారు. ఆయనపై నాటి ఏఎస్పీ విజయ్‌పాల్‌తో పాటు సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రభావతి ఒత్తిడి తెచ్చి , మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌పైసంతకం చేయించుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంతో ఆమె పాత్ర కీలకమని పోలీసులు దర్యాప్తులో తేల్చారు. ముందస్తు బెయిల్ కోసం ప్రభావతి దాఖలుచేసిన పిటిషన్‌ను ఈ నెల 10న ఏపీ హైకోర్టు కొట్టేసింది.దీంతో తనను ఏ క్షణమైనా అరెస్టుచేసే అవకాశముందనే ఉద్దేశంతో ఆమె అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

# నేటి నుండి దుర్గమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 12, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం కమనీయంగా శ్రీ శివకామసుందరి, నటరాజస్వామివార్ల దివ్యలీలా కళ్యాణోత్సవం నిర్వహించారు. శనివారం నుండి వేదోక్తంగా ప్రారంభమైన ఆర్ద్రోత్సవాల్లో భాగంగా ఉదయం నుండి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్లకు కళ్యాణక్రతువును నిర్వహించారు. అనంతరం శ్రీ శివకామ సుందరి సమేత నటరాజస్వామివార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకులు, వేదపండితులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది



పాల్గొన్నారు. ఈనెల 13వ తేదీ వరకు ఆర్ద్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్ర మోహన్ వెల్లడించారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్సవర్లకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు.

దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి: దుర్గమ్మవారిని ఆదివారం కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లలిత దరి్శంచుకున్నారు. వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశ్వీచనాలు పలికారు.

**దుర్గమ్మవారికి వెండిబిస్కెట్లు కానుక:** దుర్గమ్మవారికి విజయవాడకు చెందిన చల్లపల్లి అనీశ్వర కృష్ణ, కుటుంబసభ్యులతో కలిసి 3192గ్రాముల బరువైన వెండి బిస్కెట్లను ఇఓ కె రామచంద్రమోహన్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, వేదాశ్వీరచనాలు పలికారు.

**దుర్గమ్మ ఆలయంలో నేటినుండి సంక్రాంతి ఉత్సవాలు:** దుర్గమ్మవారి ఆలయంలో సోమవారం నుండి 3 రోజులపాటు సంక్రాంతి ఉత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. సోమవారం ఉదయం బోగిమంటలు చినరాజగోపురం వద్ద నెలవైయున్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి మందిరం వద్ద నిర్వహిస్తామన్నారు. హరిదాసు సంకీర్తనలు, బసవనల (గంగిరెద్దుల) విన్యాసాలు, పలు సాంస్కృతిక కార్యరకమాలు నిర్వహిస్తామన్నారు. 7వ అంతస్తు శ్రీ మలికార్జున మహామండపం వద్ద బొమ్మల కొలువు, సాయంత్రం 5.30 గంటలకు గొబ్బెమ్మల ఏర్పాటు, బోగిపండ్లు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మ వారి ఆలయం, ఆలయప్రాంగణంలోని ఉపాలయాలన్నింటిని పూలదండలతో చూడముచ్చటగా అలంకరించారు.

# విద్యుత్ వాహనాలకు లైఫ్ ట్యాక్స్ నుంచి ఊరట..

**విజయవాడ జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తుకార్లు, ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి నూరుశాతం లైఫ్‌ట్యాక్స్ మినహాయిస్తూ ఉత్తర్వు జారీచేసింది. గత ఏడాది డిసెంబరు 11న ఏపీ సస్టెయినబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 4.0 ని ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. అది కొనసాగినంత కాలం అంటే 2029 వరకు ఈ రాయితీ వర్తిస్తుందని పేర్కొంది.

ప్రస్తుతం ద్విచక్ర వాహనాలకు లైఫ్‌ట్యాక్స 12% ఉంది. ఈవీలకు ఈ పన్ను ఉండదు. ఉదాహరణకు ఓలా ఎస్ 1 ప్రో ధర రూ.1.35 లక్షల వరకు ఉంది. దీనికి 12% అంటే. రూ. 16200 మేర ఊరట లభిస్తుంది. కార్లకు నాలుగు శ్లాబుల్లో ఈ పన్ను వసూలు చేస్తున్నారు. రూ.5 లక్షలలోపు ధర ఉన్న కారుకు 13% రూ.5-10 లక్షల మధ్య కార్లకు 14%. రూ.10-20 లక్షల మధ్య కార్లకు 17% రూ.20 లక్షల కంటే ఎక్కవ ధర ఉండే కార్లకు 18% లైఫ్‌ట్యాక్స్ ఉంటుంది. ఈవీలకు ఈ పన్ను మినహాయిస్తారు. ఉదాహరణకు టాటా నెక్సాన్ ఈవీ కారు ధర రూ.12.5 లక్షలు ఉండగా దీనికి రూ.2.12 లక్షలు పన్ను మినహాయింపు లభిస్తుంది. బీవైడీ సీల్‌ఈవీ ధర రూ.41లక్షలు ఉండగా దీనికి రూ.7.38 లక్షలు పన్ను చెల్లించాలి.

ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఆ సొమ్ము కొనుగోలుదారుకు మిగిలినట్లే. జీవితపన్ను రాయితీ హైబ్రిడ్ విద్యుత్ నాలుగు చక్రాల వాహ నాలకు వర్తించదని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. బ్యాటరీతోపాటు,పెట్రోల డీజిల్‌తో కూడా నడిచే వాహనాలు ఈ కోవలోకి వస్తాయి.



# ఎట్టకేలకు విశాఖ నుండి అంతర్జాతీయ ఎయిర్ కార్గో సర్వీసులు ప్రారంభం

### పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:** విశాఖలో పారిశ్రామిక రంగానికి కొత్త శోభను తీసుకురావడానికి అంతర్జాతీయ ఎయిర్ కార్గో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రణాళికకు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ముందుకు రావడం విశేషం. ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా మాత్రమే ఎగుమతులు, దిగుమతులు జరుపుకుంటున్న పరిశ్రమలకు ఇది పెద్ద ఊరటగా నిలవనుంది. ముఖ్యంగా ఫార్మా ఉత్పత్తులు, దుస్తులు, రొయ్యలు వంటి వస్తువుల రవాణా సౌకర్యం లేకపోవడం పారిశ్రామిక రంగానికి తీవ్ర ఇబ్బందిగా మారింది. 2019-20లో 470 టన్నుల అంతర్జాతీయ కార్గో రవాణా జరిగిన విశాఖ విమానాశ్రయంలో ఇప్పుడు అంతర్జాతీయ కార్గో లేకపోవడం చర్చ కు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఎంపీ శ్రీభరత్ పలు సందర్భాల్లో ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సానుకూలంగా స్పందించేలా చేయడం జరిగింది. ప్రత్యేకంగా కేంద్ర మంత్రి శ్రీ రాంమ్మోహన్ నాయుడు, ఎయిర్పోర్టు అధికారులు, కమిటీ సిఫార్సుల మేరకు మరింత అధ్యయనం చేయడం జరిగింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశాన్ని వివరించి, ఎయిర్ కార్గో సేవల అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్గో నిర్వహణ బాధ్యతలు స్వీకరించేందుకు ముందుకు రావడం విశాఖ అభివృద్ధికి కీలకమైన ముందడుగుగా నిలుస్తుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, విశాఖపట్నం పారిశ్రామిక ప్రాధాన్యాన్ని మరింతగా పెంచేలా చర్యలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఎయిర్ కార్గో సేవలు విశాఖపట్నం పారిశ్రామిక రంగానికి మరింత ఊతం ఇస్తుంది, . పరిశ్రమలకు సమర్థవంతమైన రవాణా సేవలను అందించడమే కాకుండా, విశాఖలో ఉత్పత్తి అయిన వివిధ రకాల వస్తువులను ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం ఇది. ఎయిర్ కార్గో సేవలను మళ్ళీ పునరుద్ధరించడం కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి, మంత్రి నారా లోకేష్ కి శ్రీ భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం

### టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ



**నర్సీపట్నం జనవరి, 12, ప్రభాతవార్త**

తిరుపతి దుర్ఘటనలో మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. ఈ ఘటనలో మృతి చెందిన నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లికి చెందిన నాయుడుబాబు కుటుంబాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడితో పాటు టీడీపీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో పరామర్శించారు. నాయుడుబాబు చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.25లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన సంఘటనలో మృతుడు స్పీకర్ అయ్యన్నకు ఆప్తుడన్నారు. ఈ ఘటనలో నాయుడుబాబుతో పాటు ఆరుగురు మృతి చెందారన్నారు. వీరికి ముఖ్యమంత్రి ప్రకటించినట్టుగా రూ.25లక్షల చొప్పున నష్టపరిహారం అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇదే కాకుండా కుటుంబ సభ్యుల్లో అర్హులుంటే, కాంట్రాక్ట్ ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పాటు బాధిత కుటుంబంలో చదువుకునే పిల్లలుంటే, టీటీడీ ఆర్థిక సాయంతో చదివించేందుకు పాలకమండలి నిర్ణయించినట్టు నెహ్రూ చెప్పారు. వీరితో పాటు ఘటనలో క్షతగాత్రులైన వారికి ఎక్కువగాయాలైన వారికి రూ. 5 లక్షలు, స్వల్ప గాయాలతో బయటపడ్డ వారికి రూ. 2లక్షలు చొప్పున పరిహారం అందజేసినట్టు ఆయన వివరించారు. ఈ విధంగా మొత్తం 21 మందికి చెక్కుల పంపిణీ చేశామన్నారు. కర్ణాటక, తమిళనాడుకు రాష్ట్రాల బాధిత కుటుంబాలకు సైతం పాలకమండలి ఆధ్వర్యంలో పరిహారం పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. గతంలో ఎన్నడూలేని విధంగా దురదృష్టవశాత్తూ ఘటన జరిగిందన్నారు. వెంకటేశ్వరస్వామి వెన్నంటి ఉంటారని చెప్పడానికే బాధిత కుటుంబాలకు భరోసాగా ఉ టున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పరిహారంతో పాటు పాలకమండలి సభ్యులు రాజు రూ. 50వేలు, కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రూ. 2 లక్షల సాయాన్ని బాధిత కుటుంబాలందరికీ అందజేయనున్నట్టు చెప్పారు. నాయుడుబాబు కుటుంబానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మృతుడు నాయుడుబాబు మాతో కుటుంబ సభ్యునిగా కలిపి ఉండేవారన్నారు. పార్టీతో పాటు స్వంత కార్యక్రమాల్లో పాలు పంచుకునేవారని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికే పాలకమండలి పరామర్శిస్తున్నట్టు పేర్కొన్నారు. నాయుడుబాబు కుటుంబానికి చివరి వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఘటన జరిగిన వెంటనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ తిరుపతి వెళ్లి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారన్నారు. వెంటనే పాలకమండలి సమావేశం నిర్వహించి నష్టపరిహారం ప్రకటించారని పేర్కొన్నారు. ఈ పరిహారంతో పాటు టీడీపీ సభ్యుడైన నాయుడుబాబుకు పార్టీ నుంచి మరో ఐదు లక్షల నష్టపరిహారం అందజేయనున్నట్టు అయ్యన్న వివరించారు. టీటీడీ పాలకమండలి సభ్యులు పనబాక లక్ష్మి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాలతో బాధిత కుటుంబాలకు పరామర్శించి, భరోసా ఇస్తున్నామని మాజీ కేంద్ర మంత్రి, పేర్కొన్నారు. పాలకమండలితో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కుటుంబాలను తగిన రీతిలో ఆదుకుంటాయని హామీ చ్చారు. దీంతో పాటు భవిషత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాలవర్గ సభ్యులు, సభ్యులు రాజు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 50వేల చొప్పున ఆర్థిక సాయం కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతరెడ్డి, బోర్డు సభ్యురాలు, ఒక్కొక్కరికి రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు మరో ఐదుగురు పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన చందన దీక్షలు

### సింహగిరికి పోటెత్తిన చందన స్వాములు

**సింహాచలం, జనవరి,12, ప్రభాతవార్త**



శ్రీ వరహాలక్ష్మి నరసింహ స్వామి చందన దీక్షలు ఆదివారంతో ముగు సాయి చందనదీక్ష పొందిన స్వాములు ఇరుముడులతో తెల్లవారుజామున మూడు గంటల నుండి సింహగిరి ఘాట్ రోడ్డు నడుచుకుంటూ స్వామి సంకీర్తనలతో వేలాది మంది భక్తులు సింహగిరి చేరుకున్నారు. దేవస్థానం ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదిక వద్ద భక్తులు దీక్షలను విరమించారు . ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ప్రధానంగా గిరిజన ప్రాంతం నుండి పెద్ద ఎత్తున దీక్షాపరులు శనివారం రాత్రికి సింహాచలం చేరుకున్నారు కసిరెడ్డి సురేంద్ర స్వామి నేతృతంలో శ్రీ సింహాద్రి మఠం, సానబోయిన రాజు స్వామి ఆధ్వర్యంలో శ్రీ చందన పెరుమాల పీఠం దీక్షాపరులు అందరికీ సౌకర్యం కల్పించారు గురుస్వాములు ఆధ్వర్యంలో శోభాయాత్ర ప్రారంభమైంది. మరి కొంతమంది మెట్లు మార్గంలో సింహగిరి చేరుకున్నారు దారి పొడవునా నరసింహ నామ భజనలు చేసుకుంటూ గరిడి బృందాలుగా భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకున్నారు. ఈవో త్రినాధరావు ఆదేశాలతో ఏఈఓ ఆనంద్ కుమార్, దేవస్థానలకు అధికారులు దీక్షాపరులందరికి మూలవిరాట్ దర్శన భాగ్యం కల్పించారు. దర్శనం చేసుకుని వచ్చిన భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంగణంలో దీక్షలు విరమించారు శాంతి హెూమం నిర్వహించారు . ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు మార్గ నిర్దేశం చేశారు. సింహాద్రి నాథుడు నేడు వెంకటేశ్వర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ,ఈవో త్రినాధ రావు పల్లకి సేవలో పాల్గొన్నారు .సాంప్రదాయ సాంప్రదాయ నృత్యాలతో స్వామివారికి స్వాగతం పలుకుతూ ముందుకి సాగారు భక్తులు స్వామివారి దర్శించుకుని తరించారు.

## టిడిపిలో చేరిన సర్పంచ్ రెడ్డి వరహాలు



వివరాలు 8లో..

## జీవీఎంసీని సందర్శించిన 42 మంది ట్రైనీ ఐఎఎస్ అధికారులు

జీవీఎంసీ అభివృద్ధి పనులను, ప్రాజెక్టులను వివరించిన అధికారులు.

-జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి.



వివరాలు 8లో..

# బిజెపి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

**విశాఖపట్నం, జనవరి,12, ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాత సౌత్ జైలు రోడ్ వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం జాతీయ యువజన దినోత్సవంగా జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జ్ నీలాపు విజయానందరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి ఎన్. మధుకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ ఎన్. మధుకర్ మాట్లాడుతూ, స్వామి వివేకానందుడు భారతదేశం గర్వపడే గొప్ప తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు అని కొనియాడారు. ప్రశ్నించే స్వభావం, జ్ఞానం తెలుసుకోవాలనే ఆసక్తి ఆయనను ప్రత్యేక వ్యక్తిగా తీర్చిదిద్దాయి. రామకృష్ణ పరమహంసను గురువుగా స్వీకరించి ఆధ్యాత్మిక జీవనంలో అనుభవాలు పొందారు. 1893లో శికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభలో భారత ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేసి, అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ, స్వామిజీ 'యువతే దేశ భవిష్యత్తు' అనే నమ్మకంతో యువతను ప్రేరేపించారు. రామకృష్ణ మిషన్ స్థాపించి సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయన జీవితంలో పాటించిన ఆదర్శాలు, ఉపదేశాలు నేటికీ కోట్లాది మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, పార్వతీపురం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్‌వీఎస్ ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ, డా. సుహాసిని ఆనంద్, ఎన్. గజపతి రావు, కురాడ పావని, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం దనేశ్వరరావు, పొలిమేర శ్రీనివాసరావు, దాము యాదవ్ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, జనవరి,12, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో సీగ్రీన్ హెూటల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖపట్నం అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో సంక్రాంతి పాటను వంశీకృష్ణ శ్రీనివాస్ బటన్ ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలుకు అనుగుణంగా, తెలుగువారి జీవితాలను ప్రతిబింబించేలా ప్రాచుర్యం పొందిన సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ,అందరి జీవితాలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం క్లబ్ సభ్యులు వేద ఆశీర్వచనం చేసి, వంశీకృష్ణ శ్రీనివాసును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ నీరజ, సెక్రటరీ కామేశ్వర రావు ,సీనియర్ సభ్యులు రాంబాబు, చంద్రశేఖర్ గారు పాల్గొన్నారు. సంక్రాంతి పాట గీతా ఆలాపన చేసి, సంక్రాంతి పాటలను అద్భుతంగా రూపొందించిన తాతాజీ , పద్మజ దంపతులకు క్లబ్ సభ్యులను ఎమ్మెల్యే వంశీ అభినందించారు.



## బాలికపై లైంగిక దాడి కేసు నమోదు...

పరవాడ డి.ఎస్.పి కెవి సత్యనారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు..

వివరాలు 8లో..



## ఉక్కులో స్వచ్ఛంద పదవీ విరమణ పథకంపై భిన్నాభిప్రాయాలు

-వ్యతిరేకించిన ఉక్కు పోరాట కమిటీ

- మిగతా 8 లో..

# చింతూరు ఏజెన్సీలో.. ఏరులై పారుతున్న మద్యం

### నాలుగు మండలాల్లో 200 బెల్ట్ షాపులు - చింతూరులో కొనసాగుతున్న దాడులు



**చింతూరు, జనవరి, 12, ప్రభాతవార్త**

చింతూరు మన్యంలో మద్యం ఏరులై పారుతుంది. వైన్ షాపుల వద్ద నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్ లు నిర్వహిస్తున్నారు. నాలుగు మండలాల్లో సుమారు 200 బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్టు ప్రాథమిక అంచనా. నాలుగు రాష్ట్రాల సరిహద్దులు, నాలుగు మండలాలు. ఒరిస్సా సరిహద్దుల్లో ఒరిస్సా మద్యం, చత్తీస్గఢ్ సరిహద్దు చత్తీస్గఢ్ మద్యం, తెలంగాణ సరిహద్దులో తెలంగాణ మద్యం. ఇవి కాక అసలు ఏపీ మద్యం. ఇలా నాలుగు మండలాల్లో బెల్ట్ షాపుల హవా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్టు మద్యం ప్రియులు వాపోతున్నారు. వైన్ షాపుల వద్ద వాటర్ బాటిల్, గ్లాసులు, కూల్ డ్రింకులు, చికెన్ మటన్, చేప, పల్లీలు, పకోడీలు వంటి నంజు పదార్థాలు అమ్మటం నిషేధం. కానీ నాలుగు మండలాల్లో ఉన్న తొమ్మిది వైన్ షాపుల వద్ద సకలం అందుబాటులో ఉన్నాయి.వీటికి ఎవరు అనుమతి ఇచ్చారో సంబంధిత అధికారులకే తెలియాలి. నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు నిర్వహిస్తే మొదటి సారి పట్టుబడితే రూ 5లక్షలు ఫైన్, రెండు మూడు సార్లు పట్టు పడితే లైసెన్సు రద్దు చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. కానీ చింతూరు డివిజన్లోని చింతూరు కూనవరం, విఆర్ పురం,ఎటపాక, మండలాల్లో ఉన్న తొమ్మిది షాపుల వద్ద ఏ ఒక్కరు నిబంధనలను పాటించిన దాఖలాలు లేవు. మద్యం షాపుల వద్ద అక్రమ సిట్టింగులతో పాటు సిట్టింగు కు కావలసిన సకల ఏర్పాట్లను వైన్ షాపులు వాళ్ళు కల్పించడంతో మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది.వాటిని నియంత్రణ చేయాల్సిన అధికారులు నెమ్మక్కు నీరేత్తి నట్టు వ్యవహరిస్తున్నారు



# మహిళా నైపుణ్యానికి ప్రతీకలు ముగ్గులు

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందజేసిన నగర సీపీ సంకబ్రత బాగ్చి



**విశాఖపట్నం, జనవరి,12, ప్రభాతవార్త**

దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో నియోజకవర్గ నలుమూలల నుంచి మహిళలు పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులను మహిళలు వేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల్లో ఉన్న సమర్థత , నైపుణ్యానికి గొప్ప నిదర్శనమని , మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని , మహిళ అత్యంత శక్తివంతులని అన్నారు. కార్యక్రమంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ నియోజకవర్గంలో భారీ ఎత్తున ముగ్గులు పోటీలు నిర్వహించిన ఎమ్మెల్యే వంశీ గారికి ధన్యవాదాలు తెలిపారు .కార్యక్రమంలో కార్పొరేటర్ లు, కూటమి శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి లభించిన లక్ష్మి దేవికి 50 వేల రూపాయలను నగర పోలీస్ కమిషనర్ అందజేశారు. రెండవ బహుమతి గెలుపొందిన శ్రీమతికి 30 వేల రూపాయలను ఆర్డీవో అందజేశారు. తృతీయ బహుమతి గెలుపొందిన పద్మావతికి 20 వేల రూపాయలను ఎమ్మెల్యే అందజేశారు.



# ధారాలమ్మ ఘాట్ రోడ్‌లో పెద్దపులి సంచారం



### ప్రయాణికులకు భయం భయం

### ఉదయం ఆరు గంటలకు ఆర్టీసీ బస్సుకు తారస పడిన వైనం

### రంగంలో ఫారెస్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు పిలుపు

**గూడెం కొత్తవీధి, జనవరి, 12, ప్రభాతవార్త**

మండలంలో దారాలమ్మ ఘాట్ రోడ్లో పెద్దపులి సంచారం వణుకు పుట్టిస్తుంది. ప్రయాణికుల గుండెల్లో గుబులు రేపుతుంది. ఆదివారం దారాలమ్మ ఘాట్ రోడ్ రైన్ గేజ్ మధ్యలో ఉదయం ఉదయం 6 గంటలకు డొంకరాయి నుండి పాడేరు వెళుతున్న ఆర్టీసీ బస్సుకు పెద్ద పులి తారస పడింది.బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడి కాస్త కంగారు పడ్డారు.పరిస్థితిని గమనించి చాకచక్యంగా వ్యవహరించిన బస్సు డ్రైవర్ ప్రయాణికులను అప్రమత్తం చేసి కిటికీలను మూయించారు. ఎటువైపు తప్పుకోవాలో తెలియక కొంత సమయం అటుఇటు తిరిగిన పెద్దపులి బస్సు డ్రైవర్ పెద్దగా హార్న్ మోగించడంతో కొండవైపుకి పరుగులు తీసింది.ఈ సంఘటనను ప్రయాణికులు తమ సెల్ ఫోన్లతో చిత్రీకరించి వీడియోలు బయట పెట్టడంతో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. దీంతో విషయం తెలుసుకున్న సీలేరు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి చిట్టపులి సింహాచలం పడాల్ తన సిబ్బందితో దారాలమ్మ తల్లి ఘాటీ రోడ్ నుండి రైన్ గేజ్ వరకు పులి ఆచూకీ కోసం గాలించారు. రైన్ గేజ్ వ్యూ పాయింట్ నుండి అటువైపు కొండల వైపు పోయినట్టు పెద్ద పులి అడుగుల ద్వారా గుర్తించారు. వెంటనే పరిసర గ్రామాలైన ధర్మాపురం దారపురం పట్టమర్రి రైన్ గేజ్ గ్రామాల గిరిజనులకు అప్రమత్తంగా ఉండాలని ఒంటరిగా తిరగవద్దని సూచించారు.దారకొండ వారపు సంతలో ఫారెస్ట్ సిబ్బంది పెద్ద పులి సంచరిస్తుందని ఘాట్ రోడ్ లో ప్రయాణించే ప్రయాణికులు అప్రమత్తంగా ఉంటూ రహదారిని పరిశీలిస్తూ ప్రయాణించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పుడి.వివేకానందరావు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రీమల.రాకేష్ కుమార్ ఫారెస్ట్ బీట్ అధికారి బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల పాలిట కంసమామ జగన్

### వి ఏం అర్ డి ఎ చైర్మన్ గోపాల్

**విశాఖపట్నం, జనవరి,12, ప్రభాతవార్త**

గడిచిన ఐదేళ్లు జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల పాలిట కంస మామలా వ్యవహరించారని వి ఏం ఆర్ డి ఏ ప్రణవ్గోపాల్ విమర్శించారు. కనీసం ఉపకార వేతనాలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడమే కాకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని అన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకుని, 6.5 లక్షల మంది విద్యార్థులు జీవితాల్లో వెలుగు నింపేలా 788 కొట్లు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ఇచ్చారని ప్రణవ్గోపాల్ వివరించారు. గాడి తప్పిన విద్యా వ్యవస్థను ఆరు నెలలు కాలంలో అద్భుత సంస్కరణలు తెచ్చి బలోపేతం చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి యావత్ విద్యార్థి లోకం తరుపున ప్రణవ గోపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# బాలికపై లైంగిక దాడి కేసు నమోదు...

## పరవాడ డి.ఎస్.పి కెవి సత్యనారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తు..

ఎలమంచిలి, జనవరి, 12, ప్రభాతవార్త

సర్కిల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శనివారం సాయంత్రం బాలికపై లైంగిక దాడి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ మాట్లాడుతూ 5 సంవత్సరాల బాలికపై, అదే గ్రామానికి చెందిన 14 సంవత్సరాల మైనర్ బాలుడు లైంగిక దాడి చేసినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. పరవాడ డి ఎస్ పి సత్యనారాయణ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఉపేంద్ర తెలిపారు. ఆదివారం డిఎస్పి సత్యనారాయణ రూరల్ ఎస్ఐ ఉపేంద్ర ఆధ్వర్యంలో బృందం ఆ గ్రామంలో వెళ్లి విచారణ చేపట్టారు.

## ఉక్కులో స్వచ్ఛంద పదవీ విరమణ పథకంపై భిన్నాభిప్రాయాలు

గాజువాక, జనవరి,12, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారంలో వి ఆర్ ఎస్( స్వచ్ఛంద ఉద్యోగ విరమణ)పథకాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఉక్కు యాజమాన్యం శనివారం సర్క్యులర్ ను విడుదలజేసింది. దీని ప్రకారం 1 జనవరి 1 2026 తర్వాత ఉద్యోగ విరమణ చేస్తున్న అర్హత కలిగిన , ఆసక్తిగల ఉద్యోగుల నుంచి సవరించిన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఉద్యోగులు వి ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ పి ఎస్ ఎస్ స్క్రీన్‌లో లాగిన్ అవ్వాలని,దరఖాస్తులు ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే అంగీకరించబడతాయని,ఆన్‌లైన్ లో దరఖాస్తులు జనవరి 15 నుండి 31వరకు అంగీకరించబడతాయని తెలిపారు. ఈ పథకం ఉక్కు లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఉక్కులో కనీసం 15 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి, 45 సంవత్సరాల వయస్సు నిండిన ఉద్యోగులు మాత్రమే వి ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ప్రతిపాదనను అంగీకరించిన ఉద్యోగి ,ఉద్యోగ విరమణ పరిహారం (ఎక్స్-గ్రేషియా): గుజరాత్ నమూనా ప్రకారం పొందేందుకు అర్హులని ప్రకటించారు. గుజరాత్ నమూనా ప్రకారం వి ఆర్ పరిహారంలో పూర్తి చేసిన ప్రతి సంవత్సరానికి 35 రోజుల జీతం, ఉద్యోగ విరమణ వరకు మిగిలిపోయిన సేవకు 25 రోజుల జీతం ఉంటుంది. అయితే, ఈ మొత్తం పరిహారం ఉద్యోగి మిగిలిపోయిన సేవకు ప్రస్తుత స్థాయిలో పొందే జీతం మొత్తానికి మించకూడదన్నారు. వి ఆర్ పరిహారం కోసం జీతం నెలలో 30 రోజుల ఆధారంగా లెక్కించబడుతుంది. వి ఆర్ ను ఎంచుకున్న ఉద్యోగికి కంపెనీ 30 రోజుల నోటీసు వ్యవధిని ఇవ్వుచుంది, గడువు నోటీసు ఇవ్వకపోతే 30 రోజుల వేతనానికి సమానమైన నోటీసు చెల్లింపు చెల్లించబడుతుందని తెలిపారు. స్వచ్ఛంద పదవీ విరమణ కోసం ఉద్యోగి దరఖాస్తును తక్షణమే ఆమోదించి, అదే రోజున యాజమాన్యం చెల్లింపును ఏర్పాటు చేస్తే, సంబంధిత వ్యక్తి నోటీసు వ్యవధి చెల్లింపుతో పాటు వి ఆర్ (గ్రేషియా)ను చెల్లించడానికి అర్హులన్నారు.

**ఉక్కు పరిరక్షణ కమిటీ వ్యతిరేకత స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లో భాగమే వి ఆర్ ఎస్ ప్రకటన ..**

కాగా,ఉక్కులో వి ఆర్ ఎస్ ను విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని నిర్ధయించి భాగమే వీఆర్ఎస్ ప్రకటన అని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ భావిస్తోందని, కాంట్రాక్ట్ వాలంటరీ రిట్రైర్మెంట్ స్కీమ్ ని తక్షణం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం , యాజమాన్యాలను డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎవరూ కూడా ఈ వాలంటరీ రిట్రైర్మెంట్ స్కీమ్ తీసుకోకూడదని పిలుపు ఇచ్చారు. ఈ మేరకు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశం ఉక్కునగరం స్టీల్ సిఐటియు కార్యాలయంలో సిఐటియు గౌరవ అధ్యక్షులు అయోధ్యా రామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, జె ఎస్ ఎస్ రావు, జె అయోధ్య రామ్, యు రామస్వామి, వైద దాస్, వి ప్రసాద్, రమణమూర్తి, బి.యస్ రాజు, గణపతి రెడ్డి,విల్లా రామ్మోహన్ కుమార్, దాలి నాయుడు,వరసాల శ్రీనివాస్, డి సురేష్ బాబు, దేవిడ్, కామేశ్వరరావు, అట్ల అప్పారావు, అచ్చిబాబు, రాజా, అప్పలరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీని సందర్శించిన

# 42 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు

విశాఖపట్నం, జనవరి,12, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థను 42 మంది ట్రైనీ ఐ.ఎ.ఎస్ అధికారులు ఆదివారం సందర్శించారని , జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అభివృద్ధి పనులు, ప్రాజెక్టుల పరిశీలన, ఇతర వివరాలను జీవీఎంసీ ఉన్నతాధికారులు వారికి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో వివరించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా ట్రైనీ ఐ. ఎ . ఎస్ అధికారులు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరం, మేయర్, కమిషనర్ ఛాంబర్ లను సందర్శించారని, అనంతరం జీవీఎంసీ సమావేశ మందిరంలో ట్రైనీ ఐ. ఎ . ఎస్ అధికారులు ,జీవీఎంసీ ఉన్నతాధికారులతో జీవీఎంసీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు , ప్రాజెక్టుల పనితీరు తదితర వివరాలు కొరకు సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో 620 స్క్వేర్ కిలోమీటర్లు కలిగిన విశాఖ నగరంలో 8 జోన్లలో, 98 వార్డులలో, 13,904 మంది జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు 24 లక్షల నగర ప్రజలకు నిత్యం సేవలందించడం జరుగుచున్నది వివరించడం జరిగిందన్నారు. నగరంలో 3087 కిలోమీటర్ల రోడ్లు, వాటి నిర్వహణ, ఇంజనీరింగ్ పనులు, టెండర్ ప్రక్రియ విధానం , 15 వ ఆర్థిక సంఘం నిధులు, చేపడుతున్న అభివృద్ధి పనులు, ఫ్లై ఓవర్లు, రోడ్ల జంక్షన్ అభివృద్ధి, నగరంలో విద్యుత్ ఆదాకు జీవీఎంసీ చేపట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల వివరాలు ,ప్రజలకు నిత్యం కల్పిస్తున్న 400 %నీరు% పంపిణీకి సరఫరా, వాటి వివరాలు, నీటి శుద్ధి కర్మాగారాలు, శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించడం,వాటి వివరాలు , జీవీఎంసీ కి చేకూరుతున్న ఆస్తి , ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు , ఇతర చార్జీల వివరాలు, నగరంలో గల గృహాలు వాణిజ్య సముదాయాల నుండి నిత్యం సేకరిస్తున్న వ్యర్థాలు, వాటి పునరుత్పాదన, వేస్ట్ టు ఎనర్జీ కర్మాగారం ద్వారా విద్యుత్తు తయారీ , సీవరేజ్ వ్యర్థాల నిర్వహణకు చేపడుతున్న కార్యక్రమాలు,నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం ప్రజలు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగించేలా చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, నగరంలో ప్రజలను ,గేటెడ్ కమ్యూనిటీలు, పట్టణ బిల్డింగుల నిర్మాణాలకు ఆన్లైన్ ద్వారా మంజూరు చేస్తున్న ప్లాన్ వివరాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో పరిశుభ్ర నగరంగా విశాఖ నగరానికి లభిస్తున్న సింగిల్ డిజిట్ ర్యాంక్ లు, సాధించిన అవార్డులు, నగర సుందరీకరణ, పెంపొందించడంలో మిద్దెతోటల నిర్వహణ , ప్రకృతి వైపరీత్యాలు సంభవించేటప్పుడు ముందస్తుగా జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమాలు తదితర వివరాలను ట్రైనీ ఐఏఎస్ అధికారులకు జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివ ప్రసాదరాజు , ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్ నరేష్ కుమార్ ,పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్.రవి, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, ఎన్ ఆర్ యు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రాజమణి క్షుణ్ణంగా వివరించారని అదనపు కమిషనర్ తెలిపారు. అనంతరం వి ఎమ్ ఆర్ డి ఎ చే చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై వి ఎమ్ ఆర్ డి ఎ జాయింట్ కమిషనర్ రమేష్ కుమార్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ రాజమణి వారికి వివరించారన్నారు. అనంతరం ఖాళీ స్థలాల పన్నుల విధింపు , మంచినీటి సరఫరా తదితర వివరాలపై పలు సందేహాలను వ్యక్తం చేసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులకు సంబంధిత అధికారులు వివరాలను తెలియపరచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలనాయుడు , ఎస్ ఆర్ యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన సర్పంచ్ రెడ్డి వరహాలు

నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

మండలంలోని న్యాయం పూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సర్పంచ్ రెడ్డి వరహాలు టిడిపిలో చేరారు. ఆదివారం న్యాయం పూడి గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేకమైన కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. జాతీయ స్థాయిలో గ్రామానికి గుర్తింపు తెచ్చిన వరాహాలు లాంటి సర్పంచ్ టిడిపిలో చేరడం సంతోషిదాయకమని ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరహాలకు అండగా ఉంటామని న్యాయం పూడి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. రెడ్డి వరహాలతో పాటు మాజీ సర్పంచులు ఆకేటి సోములు, కొత్తల వెంకటరమణ, దళిత నాయకుడు గోరింట వెంకటరమణ తో పాటు పలువురు టిడిపిలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, వైబోయిన వెంకటరమణ ,ఆకేటి శాంతి రమా కుమారి, నాగలక్ష్మి, కర్రి ఆంజనేయులు, గింజల లక్ష్మణరావు, మెరుగు నాగేశ్వరరావు, వెలగ శ్రీనివాసరావు లు ఉన్నారు.

## భారతీయ సంస్కృతికి నిదర్శనంగా సంక్రాంతి పండుగ

జగదాంబ, జనవరి, 12, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ మరియు ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మకర సంక్రాంతి సంబరాలు స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీవీపీ ప్రాంత్ అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన భారతీయ సంస్కృతికి నిదర్శనంగా సంక్రాంతి పండుగ నిలిచిందని తెలిపారు . యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని ఉజ్వల భవిష్యత్తును పొందే దిశగా పయనించాలని పేర్కొన్నారు . బి.వి.పి జాతీయస్థాయి ప్రతినిధి రమేష్ చంద్ జైన్ , ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎం వివి సత్యనారాయణ , రాష్ట్రస్థాయి ప్రతినిధి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బివిపి సీనియర్ సభ్యులు ఎం వి రాజశేఖర్ స్వాగత ఉపన్యాసం చేయగా సిహెచ్వి సత్యనారాయణ , పేర్ల భాస్కరరావు , జి ఎస్ వి మాణిక్యాలరావు , ఇరు సంస్థల సభ్యులు పాల్గొన్నారు .

## యువకులు స్వామి వివేకానందుని మార్గదర్శకంలో నడవాలి

పద్మనాభం, జనవరి, 12, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ విద్యాపీఠ్ లో ఆదివారం రూపాకుల విశాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవాలలో బాగంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను బి.జె.పి.నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ ట్రస్ట్ ముఖ్యప్రతిని రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందుని మార్గదర్శకంలో నడవాలని ఆయన అన్నారు.దేశ సంపద యువతేనని అన్నారు. విశ్రాంతి ఉపాధ్యాయులు బి.సన్యాసినాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశనుండి దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అలాగే వివేకానందుని జయంతి సందర్భంగా సీనియర్ టీడీపీ నాయకులు అప్పలరమణ పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. అలాగే ఇసుకలపాలెం బిజెపి నాయకుడు హంస మహేష కూడా వివేకానందుని జయంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు క్రిష్ణారావు,వెంకట్రావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

# కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవు

## ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు



ఆరిలోవ, జనవరి,12, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు, పేకాట నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ మల్లేశ్వరరావు తెలిపారు. దారపాలెం, పైనాపిల్ కాలనీ, రామకృష్ణాపురం ఇసుక ర్యాంపు, బిటి ఆర్ నగర్, విశాలాక్షి నగర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే నిఘా పెట్టి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు. కోడిపందాలు చట్టరీత్యా నేరమని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎంతటి వారైనా పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కోడిపందాల రాయుళ్లను అదుపులో తీసుకున్న ఆరిలోవ పోలీసులు

ఆరిలోవ, జనవరి,12, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బిటీఆర్ నగర్ లో ఉన్న నిర్మానుష ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా కోడిపందాలు నిర్వహిస్తున్న ముగ్గురిని ఆరిలోవ పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. వీరి వద్ద నుండి మూడు పందెంకోళ్లను , 1500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగీచీ ఆదేశాల మేరకు ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్ మల్లేశ్వరరావు తెలిపారు.

# పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

ఆనందపురం, జనవరి, 12, ప్రభాతవార్త

ఆనందపురం లో పేకాట ఆడుతున్న ఐదుగురిని ఆదివారం ఆనందపురం పోలీసులు అరెస్టు చేశారు. సిఐ చింతా వాసు నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆనందపురంలో గల విల్లాస్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు ఎస్ఐ గంట్యాడ సంతోష్ తన సిబ్బందితో దాడి చేయగా ఐదుగురు పట్టుబడ్డారు. ఈ మేరకు వారు వద్ద నుంచి తొమ్మిది వేల రూపాయలు నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసుని సీఐ వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

## పండుగ సందర్భంగా పోషకాల బాదంతో విభిన్న తరహా వంటకాలు

విశాఖపట్నం, జనవరి,12, ప్రభాతవార్త

భారతదేశం అంతటా ప్రస్తుతం పంట కోత కాలాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని, మకర సంక్రాంతి, దక్షిణాన పొంగల్ మరియు ఇతర ప్రాంతాలలో లోహ్రీ, బిహు లేదా బైసాఖి వంటి వివిధ పేర్లతో జరుపుకునే ఈ పండుగలో బాదం తరహా పోషకాహారాన్ని భాగం చేయాల్సిందిగా మ్యాక్స్ హెల్త్‌కేర్, డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ ఫిట్‌నెస్ మాస్టర్, పిలేట్స్ బోధకురాలు యాస్మిన్ కరాచీవాలా, న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి పిలుపునిచ్చారు. కాలిఫోర్నియా ఆల్మండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన బాదం అయిన కాలిఫోర్నియా బాదంలను చేర్చడం ద్వారా పండుగ విందుకు ఆరోగ్యకరమైన మలుపును అందిద్దామన్నారు. డ్రై ఫ్రూట్స్ రాజుగా, కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఆహార ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలు సహా 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయని, ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయన్నారు. భారతదేశంలో మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధుల ప్రాబల్యం పెరుగుతున్నందున ఆహార ఎంపికల పట్ల జాగ్రత్త వహించడం కూడా ముఖ్యం. కాలిఫోర్నియా బాదంలను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల బరువు నిర్వహణకు కూడా తోడ్పడుతుందన్నారు. వాటి అధిక ఫైబర్ కంటెంట్ తో ఇది సాధ్యమవుతుందని, విటమిన్ ఈ , ఇనుము, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్ మరియు జింక్‌తో సమృద్ధిగా ఉన్న బాదం గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు నిర్వహణ మరియు మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇస్తుంది. అవి రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసిఎంఆర్–ఎన్ఐఎన్) ఇటీవల ప్రచురించిన భారతీయుల ఆహార మార్గదర్శకాలు బాదంను మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినగల పోషకమైన గింజగా బాదమును గుర్తించాయని చెప్పారు.

# యువత క్రీడలు పట్ల ఆసక్తి చూపాలి

## గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



గాజువాక, జనవరి,12, ప్రభాతవార్త

యువత క్రీడలు పట్ల ఆసక్తి చూపాలని,సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. పాత గాజువాక లంకా మైదానంలో మూడు రోజుల పాటు దివంగత మణి యాదవ్ మెమోరియల్ పేరిట వింద్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో మొదటి స్థానాన్ని వేమన ఐటీఐ, ద్వితీయ స్థానాన్ని దేవాడ, తృతీయ స్థానాన్ని థర్డ్ ప్లేస్ కివిస్ జట్లు గెలుచుకున్నాయి. విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సామాజిక సేవే ధ్యేయంగా పనిచేసిన మణి యాదవ్ అందరి హృదయాల్లో చిరస్మరణీయుడని,అతని ఆశయాలను పాటిస్తూ ఏటా ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెదేపా గాజువాక సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్,ఏఆర్ కనస్ట్రక్షన్స్ ప్రతినిధి రాజు,70 వ వార్డు తెదేపా ఇంచార్జ్ చట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తులను తయారు చేసే మిషన్ 'విజ్ఞాన విహార '

### కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

ఆనందపురం, జనవరి, 12, ప్రభాతవార్త




ఆదర్శవంత మైన విద్యను అందిస్తూ భారత దేశానికి సేవా తత్పరత గల దేశ భక్తులను అందించే మిషన్ విజ్ఞానవిహార పాఠశాల అని కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కొనియాడారు. ఆనందపురం మండలంలోని గుడిలోవలో ఆదివారం జరిగిన విజ్ఞాన విహార 45 వ వార్సికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిదిగా హాజరయ్యారు. విద్యాభారతి అధ్యక్షులు పి.వి. నారాయణరావు అధ్యక్షత వహించిన ఆ సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల నైతిక విలువలు పెంపొందిస్తు ఒక ప్రయోజనంతో విజ్ఞాన విహార్ ను 40 ఏళ్ళ క్రితం ప్రారంభించారన్నారు. దేశంలో అనేక విద్యా సంస్థలు ఉన్నా కేవలం మార్కుల కోసమే విద్యార్థులను తయారు చేస్తుండగా విజ్ఞాన విహర అందుకు భిన్నంగా విద్యార్ధు లో దైర్య సాహసాలు నింపి ఒక ప్రత్యేక శిక్షణను అందించడం విశేషంగా చెప్పారు. విద్యార్థులు దేశ పరిస్థితులను అవగాహన చేసుకొనే విధంగా ప్రోత్సా హించాలని తల్లితండ్రులను అయన కోరారు. సమాజం పట్ల భాద్యత గల పౌరులను అందించడంలో విజ్ఞాన విహార చేస్తున్న కృషిని అయన అభినందించారు. ఈ సంస్థ అభివృద్ధిలో ఎంతో మంది మహానుభావులు కృషి ఫలితం ఉందన్నారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ విజ్ఞాన విహార లాంటి గొప్ప సంస్థలో పిల్లలను చదివిస్తున్న వారు ఎంతో అదృష్టవంతులన్నారు. శాసనసభ బిజెపి ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ విజ్ఞాన విహార లాంటి పాఠశాలను విద్యా సంస్థలు ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. యన్.ఎస్.టి.ఎల్. అసోసియేట్ డైరెక్టర్ జి.వి.కృష్ణ కుమార్, అగర్తల సెంట్రల్ యూనివర్సిటీ ఉపకులపతి గంగా ప్రసాద్ ప్రసైన్, ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ పాల్గొన్నారు.

# రాజుగారి దొంగలు వచ్చేస్తున్నారు

విశాఖపట్నం, జనవరి,12, ప్రభాతవార్త



హీటాసో ఫిల్మ్ కంపెనీ బ్యానర్ పై..లిఖిత నడిమింటి సమర్పణలో నడిమింటి బంగారునాయుడు నిర్మించిన రాజు గారి దొంగలు చిత్ర యూనిట్ విశాఖలో సందడి చేసింది. లోహిత్ కళ్యాణ్, రాజేష్ కొంచాడ, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టివి రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్ర ధారులుగా తెర కెక్కించిన మంచి ఎంటర్టైనర్ సినిమా రాజుగారి దొంగలు సినిమాను తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని చిత్ర దర్శకుడు లోకేష్ రనల్ హిటాసో కోరారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా సినిమా టీం ఆదివారం నగరంలోని దొండపర్తి ద్వారక ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో డబ్బు యొక్క ప్రాధాన్యత తెలుపుతూ, నలుగురు స్నేహితుల మధ్య డబ్బు విషయంలో జరిగే పలు సంఘటనలతో సూరాడ బ్రహ్మ అజయ్, సుమంత్ పల్లటి రచించగా నడిమింటి బంగారు నాయుడు దీన్ని నిర్మించా రన్నారు. విశాఖ పరిసర ప్రాంతాల్లోనే, విశాఖ వాసులతోనే సుమారు ఒకటిన్నర సంవత్సరం శ్రమించి ఈ చిత్ర నిర్మించా మన్నారు. ఈ చిత్రంలోని గేయ రచయిత భాస్కర్ భట్ల రచించిన పైసలేరా... పైసలేరా అనే పాటను సంక్రాంతి సందర్భంగా ఈ రోజు విడుదల చేశా మన్నారు. ఈ పాటకు ప్రజల నుంచి మంచి రెస్పాండ్ వచ్చిందన్నారు. అలాగే త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించి దీన్ని మంచి విజయ వంతం చేయాలని కోరుతున్నా మన్నారు.


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, NARAMSETTY DILLESWARARAO S/O NARAMSETTY BHAVAN NARAYANA previously called NARAMSETTY BABU RAO R/O MUNCHANGI PUT, VIZAG, now changed my name from NARAMSETTY BABU RAO to NARAMSETTY DILLESWARARAO Henceforth I will be called as NARAMSETTY DILLESWARARAO for all purposes. (Ro.No.38345)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# గగుర్పాటు కలిగించిన విద్యార్థులు విన్యాసాలు

ఆనందపురం, జనవరి, 12, ప్రభాతవార్త





సాహసమే ఊపిరిగా , ధైర్యమే వారి సొంతంగా విజ్ఞాన విహార విద్యార్థుల చేసిన వివిధ రకాల క్రీడా విన్యాసాలు గగుర్పాటు కలిగించాయి. బాలుర తో సమానంగా బాలికలు కూడా మోటార్ బైక్ లపై చేసిన ఫీట్స్ అందరినీ అలరించాయి. గుడిలోవ విజ్ఞానవిహార ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు క్రీడా విన్యాసాలు చేశారు. ముఖ్యంగా మలకంబ్ పై బాలురు, బాలికలు చేసిన విన్యాసాలు, బాలికలు మోటార్ సైకిల్ నడుపుతూ చేసిన ఆసనాల విన్యాసాలు, మోటార్ సైకిల్ బాలన్స్ తప్పకుండా చేసిన జంపింగ్ విన్యాసం ఔరా అనిపించాయి. మోటార్ బైక్ తో 30 అడుగులు గాలిలో చేసిన విన్యాసాలు , నిప్పు చక్రంలోనుంచి దూకడం, బాణా సంచా శరీరానికి చుట్టుకొని దానిని వంటిపై అంటించడం విజ్ఞాన విహార విద్యార్థుల మనో ధైర్యాన్ని నిరూపించించింది. ముఖ్యంగా మల్లకంబ పైకి త్రాడుతో 40 అడుగుల పైన పాకుతూ ఎక్కడం చూసేవారికి భయం కల్పించింది. యోగాసనాలు, ట్యూబ్ లైట్ పగులగొడుతూ మోటార్ సైకిల్ పై నుంచి దూకడం వంటి అంశాలను విద్యార్థుల చక చకా కనురెప్ప పాటులో చేసి నేవీ డే విన్యాసాలను తలపించే విధంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ టిఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.వి.కృష్ణ కుమార్ , అగర్తల సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గంగా ప్రసాద్ ప్రసైన్, బి.జె.పి. ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు, విద్యాభారతి అఖిలా భారత అధ్యక్షులు దూసి రామకృష్ణ రావు , విద్యా భారతి అధ్యక్షులు పి.వి.నారాయణరావు, కార్యదర్శి జి.సుబ్రహ్మణ్యేశ్వర రావు పూర్వ విద్యార్థి మాజీ యమ్.ఎల్.సి. మాధవ, బి.జె.పి. రాష్ట్ర


**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

**ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం**
డి.నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. ఫోన్: 0891-2547922

## స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం-1, విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 29.01.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 29.01.2025 మ॥ 12.00 గం.ల నుండి మ॥ 01:00 గం.ల వరకు**
ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 28.01.2025, సా॥ 5.00 గం.ల లోపు

**కెనరా బ్యాంక్, దువ్వాడ బ్రాంచ్ (13599), విశాఖపట్నం, ఫోన్: 8500190990/8331019134**

1 ఋణగ్రహీత/హామీదారు: శ్రీమతి బుద్ధా సత్య వరలక్ష్మి, భర్త: బి. పార్వతీశం లేటు & శ్రీ యల్లపు ప్రకాష్ శివసూర్య, తండ్రి: సూర్యనారాయణ.
బకాయి మొత్తం: రూ.6,87,272.11/- తేది 16.03.2022 + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గుళ్లలపాలెం గ్రామం, జవహర్ నగర్, సర్వే నెం. 33/1 పరిధిలోని మొత్తం 690 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 36 చ॥గ॥ లేదా 30.10 చ॥మీ॥ విస్తీర్ణం వాటాతో "శంకర్ ఎన్‌క్లేవ్" (స్టిల్ట్, గ్రౌండ్ + 3 అంతస్తులు) మొదటి అంతస్తులో 900 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) అనంపూర్తిగానున్న రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. బి-1. హద్దులు: తూర్పు: ఎస్. రామారావు & కృష్ణ యొక్క స్థలం, దక్షిణం: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: పి.ఎస్. రాజు స్థలం. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. బి-1కు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 2, పశ్చిమం: ఉమ్మడి వరండా & ఫ్లాట్ నెం. 3, ఉత్తరం: శూన్యాకాశం & ఇతరుల భవనం.
రిజర్వు ధర: రూ. 12,92,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,29,200/-

**కెనరా బ్యాంక్, పరవాడ బ్రాంచ్ (13586), విశాఖపట్నం, ఫోన్: 9440821029/8331019134**

2 ఋణగ్రహీత/హామీదారు: శ్రీ బానవత్ వెంకటేశ్వర్లు, తండ్రి: బాలునాయక్, హామీదారు: శ్రీ కె. సీతారామయ్య, తండ్రి: సింహాచలం.
బకాయి మొత్తం: రూ. 15,44,787.37/- + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
లంకెలపాలెం సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పరవాడ మండలం, చీపురుపల్లి పంచాయితీ, మెట్టు సర్వే నెం. 280/2 నందు మొత్తం 684.40 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 26 చ॥గ॥లు లేదా 21.74 చ॥మీ॥ల స్థలం వాటాతో అందలి "అమృత ఆర్కేడ్", 2వ అంతస్తు నందు 835 చ॥అ॥లు (కామన్ ఏరియాలు, బాల్కనీలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥ల కారు పార్కింగ్ కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ నెం.301. మొత్తం విస్తీర్ణానికి హద్దులు: తూర్పు: మాసవరపు ఈశ్వర రావు గారి మిగతా స్థలం, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మాసవరపు దేముడమ్మ గారి మెట్ట భూమి. 2వ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.301కు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, పడమర: లిఫ్ట్ తరువాత ఫ్లాట్ నెం. 302, ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: ఉమ్మడి వరండా.
రిజర్వు ధర: రూ. 11,85,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,18,500/-

**కెనరా బ్యాంక్, కూర్మన్నపాలెం బ్రాంచ్ (2991), విశాఖపట్నం, ఫోన్: 8331015620/8331019134**

3 ఋణగ్రహీత/హామీదారు: 1) శ్రీమతి జుబేదా బేగం, భర్త: మస్తాన్ వలీ, 2) శ్రీ మస్తాన్ వలీ షేక్, తండ్రి: షేక్ మస్తాన్ మరియు 3) శ్రీ సత్తి సోమి రెడ్డి, తండ్రి: వీరా రెడ్డి సత్తి.
బకాయి మొత్తం: రూ.10,41,632.54/- + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
విశాఖపట్నం, గాజువాక ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, కూర్మన్నపాలెం రెవెన్యూ గ్రామం, డోర్ నెం: 31-17-7/5, జిరాయితీ పట్టా నెం. 2515, ఎస్.నెం. 118/2, ఫ్లాట్ నెం 30 నందు మొత్తం 257.27 చ॥గ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 1/6వ వాటా 42.87 చ॥గ॥ లేదా 35.844 చ॥మీ॥ స్థలంతో "శ్రీ సూర్య నిలయం" రెండవ అంతస్తులో 900 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం.S-1. హద్దులు: తూర్పు: షేక్ ఇమామ్‌కు చెందిన ఆస్తి, దక్షిణం: తోలేటి వీరాదారికు చెందిన ఆస్తి, పడమర: 15 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం. 29.
రిజర్వు ధర: రూ. 27,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,70,000/-

4 ఋణగ్రహీత/హామీదారు: శ్రీ గొందేసి మల్లిక్, తండ్రి: శ్రీ అప్పారావు మరియు శ్రీమతి రజిత ఐద్దు, భర్త: జె రామ కృష్ణ ప్రసాద్.
బకాయి మొత్తం: రూ.10,82,025.49/- + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**
విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గుళ్లలపాలెం గ్రామం, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 76008, పాత డి. నెం. 62-1-7, కొత్త డోర్ నెం. 62-1-18, సర్వే నెం. 59/C, ఫ్లాట్ నెం. 13 నందు 70.00 చ॥గ॥ లేదా 58.528 చ॥మీ॥ విస్తీర్ణంలోని క్రింది అంతస్తు 900 చ॥అ॥ మరియు 1వ అంతస్తు 900 చ॥అ॥ కలిగిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: కాకి నాగి రెడ్డి భూమి, దక్షిణం: 3 అ॥ వెడల్పు లేన్, పడమర: దుంగ సింహాచలం భూమి, ఉత్తరం: ట్రంక్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 46,17,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 4,61,700/-

**కెనరా బ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్ (13582), విశాఖపట్నం, ఫోన్: 9902264766/8331019134**

5 ఋణగ్రహీత/హామీదారు: శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి మరియు హామీదారు: శ్రీ రామ ప్రసాద్ అమ్ము.
బకాయి మొత్తం: రూ.3,26,53,122.63/- + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఛార్జీలు.
**ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు**

ఐటమ్ నెం-1: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 242.22 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి24. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. డి-23లో ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం. డి-25లో ఖాళీ భూమి, తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర: 30 అ॥ వెడల్పు లేఅవుటు రోడ్డు.
రిజర్వు ధర: రూ. 11,76,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,17,600/-

ఐటమ్ నెం-2: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 228.88 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి25. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. డి-24లో ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం. డి-25ఎలో ఖాళీ భూమి, తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర: 30 అ॥ వెడల్పు లేఅవుటు రోడ్డు.
రిజర్వు ధర: రూ. 11,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,10,000/-

ఐటమ్ నెం-3: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 217.77 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి25ఎ. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. డి-25లో ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం. డి-26లో ఖాళీ భూమి, తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర: 30 అ॥ వెడల్పు లేఅవుటు రోడ్డు.
రిజర్వు ధర: రూ. 10,57,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,05,700/-

ఐటమ్ నెం-4: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 207.23 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి26. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. డి-25ఎ లో ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం. డి-26ఎ లో ఖాళీ భూమి, తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర: 30 అ॥ వెడల్పు లేఅవుటు రోడ్డు.
రిజర్వు ధర: రూ. 10,07,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,00,700/-

ఐటమ్ నెం-5: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 291.66 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి26ఎ. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. డి-26లో ఖాళీ భూమి, దక్షిణం: ఫ్లాట్ నెం. డి-27లో ఖాళీ భూమి, తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర: 30 అ॥ వెడల్పు లేఅవుటు రోడ్డు.
రిజర్వు ధర: రూ. 14,16,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,41,600/-

ఐటమ్ నెం-6: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 266.66 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి27. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. డి-26ఎ లో ఖాళీ భూమి, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ఇతరుల ఆస్తి, పడమర: 30 అ॥ వెడల్పు లేఅవుటు రోడ్డు.
రిజర్వు ధర: రూ. 12,95,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,29,500/-

ఐటమ్ నెం-7: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 266.66 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి28. హద్దులు: ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. డి-29లో ఖాళీ భూమి, పడమర: ఫ్లాట్ నెం. డి-27 లో ఖాళీ భూమి.
రిజర్వు ధర: రూ. 12,95,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,29,500/-

ఐటమ్ నెం-8: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 203.33 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి29. హద్దులు: ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. డి-30లో ఖాళీ భూమి, పడమర: ఫ్లాట్ నెం. డి-28లో ఖాళీ భూమి.
రిజర్వు ధర: రూ. 9,98,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 99,800/-

ఐటమ్ నెం-9: విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి ఎస్.ఆర్.ఓ., తుమ్మపాల శివారు కొత్తపూరు సత్యనారాయణపురం గ్రామం, తుమ్మపాల, సర్వే నెం.417/10 & 417/8, "సత్య శ్రీ నగర్" లేఅవుట్ (వుడా ఎల్‌ఆర్‌ఎస్. ఆర్‌సి.నెం 7540/08/ఎల్3, తేది. 09-07-2010), మొత్తం 2060.88 చ॥గ॥ విస్తీర్ణంలో శ్రీ వేదూరి వెంకట సత్యనారాయణ మూర్తి పేరునగల 136.47 చ॥గ॥ విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. డి30. హద్దులు: ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. డి-30లో ఖాళీ భూమి, పడమర: ఫ్లాట్ నెం. డి-29లో ఖాళీ భూమి.
రిజర్వు ధర: రూ. 9,98,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 99,800/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచి మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం నందు ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 09-01-2025, ప్రదేశం: విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# కనుమరుగవుతున్న హరిదాసులు



అనకాపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

హిందూ సాంప్రదాయాలలో భాగమైన హరిదాసులు కనుమరుగు అవుతుండడం బాధాకరమని హిందూ సాంప్రదాయాలు దేవాలయాలు పరిరక్షణ సమితి సమన్వయకర్త ఆడారి కుమారు స్వామి అన్నారు. హిందువుల అతి పెద్ద పండుగ సంక్రాంతి వచ్చిందంటే హరినామ జపంతో పాటలతో గ్రామాల్లోని వీధులలో హరిదాసుల సంచారం కనిపించేదని అన్నారు. నేడు హరిదాసులు అరుదుగా కనిపిస్తున్నారని, ప్రభుత్వం, ప్రజల నుంచి సరైన సహకారం లేకపోవడంతో ఈ వృత్తి ని వారసత్వంగా స్వీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనుమరుగు అవుతున్న ఈ సంప్రదాయాన్ని అంతా కాపాడుకోవాలని, ఈ బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం విజయరామరాజుపేట పెద్దలు బొబ్బిలి అప్పారావు, పిట్ల బుద్ధీశ్వరరావు, ఉగ్గిన నర్సింగరావు, ఆడారి నర్సింగరావు, దాడి జగన్ తదితర పెద్దలు హరిదాసు ను విజయ వినాయక దేవాలయం లో ఘనంగా పూలమాలతో సన్మానించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిల్లా కోటీశ్వరరావు, పెంటకోట వరప్రసాద్, భీమరశెట్టి శ్రీనివాసరావు, బొడ్డేడ ఈశ్వర్, బొట్టా సత్యప్పారావు, దాడి ఆది గణేష్, పేకేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకరమెట్ట ఆలయంలో ధనుర్మాస భోజనాలు

అనకాపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త



సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి శ్రీ సూర్యనారాయణ స్వామి వార్ల దేవస్థానంలో ధనుస్సు మాసం సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాసం భోజనాలు దేవస్థానానికి వచ్చిన భక్తులకు పెట్టడం జరిగిందని చైర్మన్ బొడ్డేడ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు పెంటకోట చంద్రరావు, సూరిశెట్టి మల్లమ్మ, శ్రీకాకుళం గణపతి, ప్రధాన అర్చకులు విద్యాసాగర్, బుద్ధ మురళి, తాతారావు ఆఫీస్ సిబ్బంది అనపర్తి శంకర్రావు పాల్గొన్నారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు




అనకాపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రయాణికుల నుండి అధిక ధర టికెట్ తీసునేందుకు ప్రయత్నిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అనకాపల్లి జిల్లా రవాణాధికారి జి. మనోహర్ తెలిపారు. నిబంధనలను అతిక్రమించి, దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల నుంచి అత్యధిక ఛార్జీలు వసూలు చేసి, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్న బస్సులపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. దీని కోసం ప్రత్యేకంగా 6 బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. 10 వ తారీఖు నుంచి చేపడుతున్న ఈ తనిఖీలలో 80 కి పైగా బస్సులపై కేసులు నమోదు చేసి 14 లక్షల రూపాయలు జరిమానా విధించినట్లు చెప్పారు. అలాగే టాక్స్ బకాయిలు చెల్లించకుండా పర్మిట్ నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. పండుగ తరువాత కూడా జనవరి 20 వ తేదీ వరకు ప్రత్యేక బృందాలు తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## గజమాలతో హోంమంత్రి 'అనిత'కు ఘనసత్కారం..!

నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత మండలంలోని న్యాయం పూడి గ్రామానికి వచ్చిన ఆమెకు సర్పంచ్ రెడ్డి వరహాలు నాయకత్వంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం సర్పంచ్ రెడ్డి వరహాలు గ్రామస్తులు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను గజమాలతో సత్కరించి ఆమె నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అనంతరం సర్పంచ్ రెడ్డి వరహాలు హెూం మంత్రి అనితకు గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన త్రీ పేస్ విద్యుత్ సౌకర్యాన్ని తక్షణమే అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఆకేటి శాంతి తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ రమణ విగ్రహావిష్కరణ



అనకాపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

తిమ్మరాజు పేట మాజీ సర్పంచ్ ఎస్ వి రమణ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. రమణ కుమారుడు డీఎల్డీవో గా అంబేద్కర్ కోనసీమలో జాబ్ చేస్తున్నారు. అతనిచేతులు మీద ఆవిష్కరణ జరిగిందిఈ కార్యక్రమం లో గవర కార్పొరేషన్ డైరెక్ట ర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షులు ఆడారి మంజు, కేవి అప్పారావు, శరగడం జగన్నాధరావు. ఉమశంకర్, ఎస్. రాము, స్వామి, బీవీ రమణ, ఆడారి నాగేశ్వరావు, ఆడారి సూరిబాబు, పాపారావు, సువ్వలు సత్యనారాయణ సుమారు 200మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## 15న సత్యవరంలో సంక్రాంతి సంబరాలకు సర్వం సన్నద్ధం

### హాజరుకానున్న ఎంపీ సీఎం రమేష్

### స్థలాన్ని పరిశీలించిన అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి

పాయకరావుపేట, జనవరి,12, ప్రభాతవార్త



మండలంలోని సత్యవరం గ్రామంలో ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు సర్వం సన్నద్ధం చేసినట్లు పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించే ముగ్గుల పోటీలను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రారంభించడంతో పాటు విజేతలకు బహుమతుల ప్రధానం చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన కూటమి పార్టీల శ్రేణులతో కలిసి సంక్రాంతి సంబరాలు నిర్వహించ తలపెట్టిన సత్యవరం గ్రామంలో స్థల పరిశీలన చేశారు. ఆ తర్వాత అక్కడ గల స్టేజ్ ఏర్పాట్లు సహా ముగ్గుల పోటీలు నిర్వహించే విధి విధానాలు,ముందస్తు జాగ్రత్తలు తదితర కీలక అంశాల గురించి ఆ గ్రామ కూటమి నేతలతో చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పాల్గొననున్నందున ఈ కార్యక్రమం విజయవంతానికి కూటమి పార్టీల శ్రేణులంతా కృషి చేయాలని అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు యగదాసు నానాజీ, ఆ పార్టీ సీనియర్ నాయకులు జగ్గన్నదొర,టీడీపీ అధ్యక్షులు వద్దాది వాసు, కీర్తి సీతారాం,జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోళ్ల సన్యాసి రావు,తుమ్మల గణేష్, వెలుగుల స్వామి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

మండలంలోని న్యాయంపూడి గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు భాగంగా ఆదివారం వచ్చిన రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు, గోసల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## టపాకాయ పేలి బాలుడి చేతికి గాయాలు

నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త



మండలంలోని న్యాయంపూడి గ్రామంలో ఒక బాలుడు చేతిలో టపాకాయ పేలి తీవ్ర గాయాలయ్యాయి.మండలంలోని న్యాయంపూడి గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో టపాసులు బాంబులు పేల్చిన సమయంలో అదే ప్రాంతం లో ఆడుకుంటూ పేలని బాంబు పట్టుకున్న బాలుడు తర్వాత పేలి అర చేతికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు నక్కపల్లి అస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి - ముగ్గురికి గాయాలు

నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం కొరుప్రోలు రహదారి మార్గంలో ఎదురెదురుగా బైకులు ఢీకొట్టుకున్న సంఘటనలో ఒక యువకుడు మృతి చెందగా ముగ్గురు గాయపడ్డారు. ఎస్సై విభీషణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. యస్. రాయవరం మండలం అడ్డురోడ్డు నుండి రేవుపోలవరం వైపు వెళ్తుండగా కొరుప్రోలు పీచు పరిశ్రమ వద్ద కు వచ్చేసరికి అతి వేగంతో ఢీ కొట్టడంతో రెండు బైకులు నుజ్జు నజ్జు అయ్యాయి.మృతుడు రేవుపోలవరం వాసి పల్లేటి జగదీష్ గా గుర్తించిన పోలీసులు గాయపడిన వారిలో ఇద్దరు పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ గా అవార్డు అందుకున్న మండలంలోని న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలు బాబును హెూంమంత్రి అనిత సమక్షంలో సత్కరించిన అభిమానులు..
(నక్కపల్లి, ప్రభాతవార్త)

## మన్యంలో చలిగాలులు విజృంభణ



దుంబ్రిగుడ రూరల్ జనవరి,12, ప్రభాతవార్త

మన్యంలో చలిగాలులు విజృంభిస్తున్నాయి. సాయంత్రం నుంచి చలిగాలులు తీవ్రంగా ఉండడంతో పాటు అర్ధరాత్రి నుంచి పొగ మంచు దట్టంగా కురుస్తుంది. ఉదయం 11 గంటల వరకు మంచు తెరలు వేయడం లేదు మరోవైపు కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. ఆదివారం డుంబ్రిగుడ, 10.0 డిగ్రీలు, అరకులోయ 8.0 ఉష్ణోగ్రతలు నమోదయింది. ప్రాంతాల్లో తీవ్రమైన చలి అధికంగా ఉంటుంది. ఉదయం పూట మంచు ఎక్కువగా ఉండడంతో వాహన చోదకులు లైట్లు వేసుకొని ప్రయాణం సాగిస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి చలిగాలనిపిస్తుండడంతో వృద్ధులు చిన్నారులు బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పూట చలిమంటలు వేసుకుని చలిని పోగొట్టుకుంటున్నారు.

## పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్తా..

## హోంమంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఉన్నత స్థాయిలోకి తీసుకువెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం సాయంత్రం న్యాయంపూడి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలు జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం లో రెండు పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా జాతీయస్థాయిలో గుర్తింపు రావడం అందులో న్యాయం పూడి గ్రామం రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అటువంటి గుర్తింపు వరహాల ద్వారా రావడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఇటీవల విశాఖపట్నం వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నోటు నుంచి నక్కపల్లి అని రావడం ఊహించని పరిణామం రానున్న కాలంలో బల్క్ డ్రగ్స్ తో పాటు స్టీల్ ప్లాంట్ రాబోతుందని అనేకమందికి ఉద్యోగ అవకాశాలు దొరకనున్నాయని చెప్పారు. న్యాయం పూడి సర్పంచ్ ఢిల్లీ స్థాయిలో పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండల పరువును నిలబెట్టారని ,ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్క సర్పంచ్ పని చేయాలని పిలుపునిచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గం లో ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా 50 కోట్ల తో రహదారులు నిర్మించడం జరిగిందని, ప్రధానమైన జల్లూరు బ్రిడ్జిని కూడా నిర్మించడం జరిగిందని ఆమె చెప్పారు. రేవు పోలవరం ,ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం టూరిజం గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అనిత తెలిపారు. రానున్న కాలంలో 1,50,000 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని ఇటీవల పెట్టిన జాబ్ మేళా ద్వారా 80 మందికి ఉద్యోగాలు వచ్చాయని, భవిష్యత్తులో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర హెూం మంత్రిగా ఎక్కువ బాధ్యతలు ఉండటం వలన అందుబాటులో ఉండడం కష్టమవుతుందని, ఎంత పనులు ఉన్నప్పటికీ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల ఆడబిడ్డనని, మీ అందరికీ అండగా ఉంటానని చెప్పారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నక్కపల్లి మండలం లో ఉన్న క్యాంప్ కార్యాలయం వద్ద ఆ సమస్య పరిష్కారానికి కొంతమంది సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, వారిని ఉపయోగించుకోవచ్చని సూచించారు. నక్కపల్లి మండలం లో పటిష్టమైన నాయకత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి నాయకులు కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, వెలగా శ్రీనివాసరావు, వైబోయిన వెంకటరమణ, గింజల లక్ష్మణరావు, ఆకేటి శాంతి, సత్యనారాయణ, పెద్దిరెడ్డి చిట్టిబాబు, పెద్దిరెడ్డి శ్రీను, అమలకంటి అబద్ధం, గొట్టివాడ బాబ్జి, కర్రీ ఆంజనేయులు ,మెరుగు నాగేశ్వరరావు, గోసల చిన్న తాతారావు ,కందుల వెంకటేశ్వరరావు, రమ కుమారి , కుమ్మి రెడ్డి నాగలక్ష్మి, జ్యోతి, జనసేన మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్, గోసల శ్రీకాంత్ చించలపు పద్దు, చిక్కాల శ్రీను, శంకర్ ,అల్లాడ సన్యాసిరావు, దార్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తున్న

## కంటైనర్‌ను సీజ్ చేసిన చింతూరు పోలీసులు

### ద్వారకాతిరుమల లోని గోశాలకు తరలింపు.



చింతూరు, జనవరి, 12, ప్రభాతవార్త

గోవులను అక్రమంగా తరలిస్తున్న కంటైనర్ ను చింతూరు పోలీసులు ఆదివారం తెల్లవారుజామున సీజ్ చేశారు. కంటైనర్ లో ఉన్న గోవులను ద్వారకా తిరుమల కు తరలించారు. చింతూరు ఎస్సై రమేష్ కథనం మేరకు ఒరిస్సా లోని నవరంగపూర్ జిల్లా నుంచి తెలంగాణలోని హైదరాబాద్ కు 84 గోవులను కంటైనర్ లో తరలిస్తున్నట్టు చింతూరు పోలీసులకు సమాచారం అందింది. దాంతో ఒరిస్సా- చింతూరు మధ్య ఉన్న జాతీయ రహదారి ఎన్ హెచ్ 30పై పోలీసులు వాహనాలు తనికి చేస్తుండగా అటుగా వచ్చిన కంటైనర్ ను తనికి చేయగా అందులో 84 గోవులు ఉన్నట్టు గుర్తించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.కంటైనర్లో ఉన్న గోవులను ద్వారకా తిరుమలలోని గోశాలకు తరలించారు.

## హోంమంత్రి అనిత వద్దకు 'శలపాక' బాధితులు

నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త



కాకినాడ జిల్లా శలపాక గ్రామంలో ఒకే కుటుంబంలో ముగ్గురు హత్యకు గురైన సంఘటనకు సంబంధించిన వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ను ఆదివారం సాయంత్రం కలిసి న్యాయం చేయాలని కోరుతూ మొరపెట్టుకున్నారు. ఒకే కుటుంబంలో ముగ్గురు హత్యకు గురయ్యారని వారిని కఠినంగా శిక్షించాలని, మా కుటుంబాలను ఆదుకోవాలని, వారి నుంచి మాకు రక్షణ కల్పించాలని, హత్యకు గురైన వారి భార్యలు హెూం మంత్రి వద్ద కన్నీరు పెట్టుకున్నారు. ఈ హత్యలకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలు జరిగిన మరుక్షణమే తెలుసుకున్నామని దర్యాప్తు జరుగుతుందని ధైర్యంగా ఉండమని చెబుతూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన హోంమంత్రి 'అనిత'



నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామంలో రూ.కోటి రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు దళితపేటలో హెూం మంత్రి అనిత ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాటప్రకారం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 6నెలల కాలంలోనే 3525 కిలోమీటర్ల రోడ్లు వేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయలతో రోడ్లు అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. సంక్రాంతి నాటికి రోడ్లు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. ప్రధానమంత్రి మోడీ నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు శంకుస్థాపన చేశారని , అలాగే ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతుందని, తద్వారా నియోజకవర్గంలోని యువతకి ఉద్యోగ ఉపాధి లభిస్తాయని తెలిపారు. పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేస్తున్నామని , అన్నా క్యాంటెన్ ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నామని, పోలీసులకు సరెండర్ లీవ్ చెల్లింపులు నిన్ననే చేశామని అన్నారు. ఇదంతా కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యపడుతుందని చెప్పారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. హెూం మంత్రిని అయినప్పటికీ తాను ఈ నియోజకవర్గం ఆడబిడ్డనేనని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,సర్పంచ్ రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఎనర్జీ ఎస్ అధికారులు జనసేన నాయకులు పీకేటి రాజారావు, టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆకేటి శాంతి, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

## రెడ్డి వరహాలను సత్కరించిన 'తోట'

నక్కపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త



రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ గా అవార్డు అందుకున్న మండలంలోని న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలు బాబును మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తోట నగేష్ ఘనంగా సత్కరించారు. రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత సమక్షంలో వరహాలు బాబును అభినందించారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

## నియోజకవర్గ యువ నేత ఎంపీపీ బోదుపు గోవింద్...



ఎలమంచిలి, జనవరి, 12, ప్రభాతవార్త

మండల ఏటికొప్పాక మేజర్ పంచాయతీ పరిధిలో నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడికి గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎలమంచిలి నియోజకవర్గ యువ నేత వైయస్సార్సీపి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎంపీపీ బోదుపు గోవింద్. ఈ సందర్భంగా గోవిందు బాధిత కుటుంబానికి అండగా ఉంటామని వైఎస్ఆర్సిపి తరపున తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కరణం ధర్మశ్రీ...

ఎలమంచిలి, జనవరి, 12, ప్రభాతవార్త



మండలంలోని ఏటికొప్పాక మేజర్ పంచాయతీ పరిధిలో నాలుగు ఏళ్ల బాలికపై లైంగిక దాటి గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ. ఈ సందర్భంగా ధర్మ శ్రీ బాధిత కుటుంబానికి అండగా ఉంటాం మని వైయస్సార్ సిపి తరపున తాము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవిందు, వైసీపీ నాయకులు ఎర్రయ్య దొర, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రూ.9.43 కోట్లు విలువైన ధాన్యం కొనుగోలు : ఏఓ చక్రధర్

రాజవొమ్మంగి జనవరి, 12, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో ఈ ఏడాది ఆరు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా రూ. 9 కోట్ల 43 లక్షల విలువైన 4,100 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి చక్రధర్ తెలిపారు.మండలంలో 6,231 ఎకరాల్లో వరి సాగు జరిగిందని అన్నారు. 11, 500 మెట్రిక్ టన్నుల పంట దిగుబడికి వస్తుందని అంచనాగా తెలిపారు. నిత్యావసరాలు తగ్గించగా 7,0 47 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రావాల్సి ఉండగా 4,600 మెట్రిక్ టన్నుల లక్ష్యం కు 4,100 టన్నుల లక్ష్యం చేరువ కావడం జరిగిందని అన్నారు. జడ్డంగి, రాజవొమ్మంగి, దూసరపాము, లబ్బర్తి, శరభవరం, వాతంగి గ్రామ రైతు సేవా కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. సొసైటీ ద్వారా 18 మంది సిబ్బంది , సచివాలయ వ్యవసాయ సహాయకులు పని చేశారన్నారు. ఈకార్యక్రమంలో ఏ. ఓ చక్రధర్, సొసైటీ సి.ఇ.ఓ గోపాలకృష్ణ, అప్పారావు, సచివాలయ సహాయకులు ప్రవీణ్, ప్రదీప్, ప్రసాద్, సతీష్, భరద్వాజ్, రాజేశ్వరి, రామరాజు పాల్గొన్నారు.

# కోడిపందాలు, పేకాటాడితే కఠిన చర్యలు

### పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డి.దీనబందు హెచ్చరిక



పాడేరు, జనవరి, 12, ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా ఎక్కడైనా కోడిపందాలు గానీ,పేకాట గానీ అలాగే చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డి.దీనబందు హెచ్చరించారు. కోడిపందాలపై, అలాగే పేకాట లపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టిందన్నారు. హెచ్చరించారు. కోడిపందాలు,పేకాటలు ఆడుతూ ఎవరు దొరికినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అరెస్టులు చేసి జైలుకు పంపిస్తామని పోలీస్ ఇన్ స్పెక్టర్ స్పష్టం చేశారు.అన్ని గ్రామాల్లో కోడి పందాలపై,పేకాట పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.అలాగే సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు పాడేరు నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే కుటుంబాలు వారి వారి ఇళ్ళల్లో ఉన్న విలువైన బంగారం,విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకు వెళ్లాలని సిఐ సూచించారు.అలాగే దూరప్రాంతాలకు వాహనాల్లో వెళ్లే వ్యక్తులు డ్రైవింగ్ చేసే సమయంలో మద్యం సేవించకుండా జాగ్రత్తగా గ్రామాలకు చేరుకుని సంక్రాంతి పండుగను కుటుంబసభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని పోలీస్ ఇన్ స్పెక్టర్ డి.దీనబందు కోరారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే పోలీసులు కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తామని ఆయన హెచ్చరించారు.అంతేకాకుండా కోడి పందాలు ,పేకాట ఎక్కడైనా నిర్వహిస్తే సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని డి.దీనబందు స్పష్టం చేశారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఎవరు పాల్పడినా ఉపేక్షించేదిలేదని పోలీస్ ఇన్ స్పెక్టర్ డి.దీనబందు హెచ్చరించారు.

## జాతీయ యువ ప్రతిభా పురస్కారానికి మన్యం కవి రమేష్‌కు ఆహ్వానం

వి.ఆర్.పురం, జనవరి, 12, ప్రభాతవార్త



జాతీయ, అంతర్జాతీయ సాహితీ సంస్థలు సంయుక్తంగా జనవరి 21.న విజయవాడలో నిర్వహించతలపెట్టిన, జాతీయ యువ ప్రతిభా పురస్కారానికి మన్యం యువ కవి నూనె.రమేష్ కు ఆహ్వానం అందింది. ఆదివారం ఈ మేరకు నూనె.రమేష్ ప్రభాతవార్త తో మాట్లాడారు. వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమి ల నుండి ఆహ్వానం అందటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం తెలుగు కళలు పరిరక్షణ కోసం సాహితి సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆయన ఈ సంధర్భంగా గుర్తు చేశారు. సాహిత్య రంగానికి రమేష్ చేస్తున్న కృషి, సేవలను గుర్తించి, ఇంతటి గొప్ప సాహితీ కార్యక్రమానికి ఆహ్వానం అందడం పట్ల కవి రమేష్, తల్లిదండ్రులు నూనె అజరయ్య శాంతి, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసారు.



## చాపరాయిలో సందడి

దుంబ్రిగుడ రూరల్ జనవరి,12, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద పర్యటకులు శని, ఆదివారా లు రెండు రోజులు సెలవు దినాలు కావడంతో మైదాన ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. దీంతో పర్యటక ప్రాంతాలంతా కిక్కిరిసిపోయింది. దింస నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చలిగాలులు, ఎముకలు కొరికే చలి సైతం లెక్కచేయకుండా చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సమేతంగా మంచులో ఉల్లాసంగా గడుపుతూ భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పర్యాటక ప్రాంతాలు కిక్కిరిసిపోయింది.

## ఆంధ్ర కాశ్మీర్ లంబసింగికి పోటెత్తిన పర్యాటకులు

చింతపల్లి, జనవరి, 12, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా పర్యాటకులు సందడి వాతావరణం నెలకొంది. వాతావరణం లో గడిచిన కొన్ని రోజులుగా మార్పులు రావడంతో ఈ ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో పర్యాటకుల రద్దీ పెరిగింది. ఆదివారం తెల్లవారుజామున కుటుంబాలతో కలిసి లంబసింగి చేరుకొని మంచు అందాలను, ప్రకృతి సోయగాలను ఆస్వాదిస్తూ కుటుంబాలతో పర్యాటకులు ఆనందంగా గడిపారు. లంబసింగి తో పాటు చెరువుల వినం వ్యూ పాయింట్ వద్ద పాలసముద్రాన్ని తలపించి మంచు అందాలని చూసి మురిసి సెల్ఫీలు ఫోటోలు తీసుకుని ఆనందంగా గడపడంతో పాటు రాజ్యాంగ జలాశయం వద్ద జిప్ లైన్ ఎక్కి బోట్ షికారు చేయడంతో సాయంత్రం వరకు ఈ ప్రాంతమంతా పర్యాటకులతో సందడిగా కనిపించి పండుగ వాతావరణం మైమరిపించింది.

## పోతురాజు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైనా ఉండాలి



ముంచంగిపుట్టు, జనవరి, 12, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు పంచాయతీ పరిధిలో గల గొతుర్ ముండ, చిన్నసిందిపుట్టు, పెదశిందిపుట్టు గ్రామంలో మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే పోతురాజు పండుగను ఆదివారం ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా ఈ పండుగ కార్యక్రమానికి దారెల సర్పంచ్ పాంగి .పాండురంగ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా పూజారి త్రినాధ్, జిగిడి సోమ్రా, జిగిడి లోచ్మా, పూజారి రాధికా, జిగిడి పన్ను సమక్షంలో పోతురాజు పండగలో పాల్గొని ప్రతి ఒక్కరి మీద పోతురాజు ఆశీస్సులు ఉండాలని మూడు గ్రామాల కలయికతో పోతురాజు పండుగ జరుగుతుందని పోతురాజు ఆశీస్సులు ప్రజలందరి మీదజిగిడి ఉండాలని దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు .ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్,కిల్లో లైకోన్ జిగిడి సోమ్రా,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్ లక్ష్మిపేట మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్, టీడీపీ యువ నాయకులు మండి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రవికుమార్ రాజీనామాకు మద్దతుగా

## బీజేపీకి పలువురు రాజీనామా

పాడేరు, జనవరి, 12, ప్రభాతవార్త



బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ పెనుమాక రాజీనామా కి మద్దతు కు జిల్లా మైనారిటీ మోర్చా అల్లూరి సీతారామరాజు జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు రాస పాపిటి రాజు,మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వై అజయ్ పాల్, మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పి.రమణ,బీజేపీ మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి సైమాన్, బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గొర్లె సోమేశ్ తదితరులు బీజేపీ పదవులు కు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.అలాగే రవి కుమార్ మద్దతుగా అల్లూరి జిల్లా పరిధిలో బిజెపి లో ఉన్న మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు, బిజెపి నాయకులు పార్టీ అనుబంధ సంస్థల నాయకులు రాజీనామాలు చేయడానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సిఐ కన్నప రాజు



ఎటపాక, జనవరి, 12, ప్రభాతవార్త

గత 5 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి ఎన్టీఆర్ మెమోరియల్ ఎటపాక మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ఈ సంవత్సరం కూడా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కిష్టవరం గ్రామంలో ఘనంగా ప్రారంభించబడినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి గొమ్ముకొత్తగూడెం కొత్తూరు నారాయణపురం మధ్య జరుగుతున్న మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత దేశానికి భవిష్యత్తు అని చెడు వ్యసనాల బారిన పడకుండా మాదకద్రవ్యాలు అలవాటు చేసుకోకుండా క్రీడల మీద ఆసక్తి పెంచుకోవాలన్నారు.. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీని క్రీడాకారులకు వివరించి ఏజెన్సీలో వాలీబాల్ క్రీడల్లో రాణించే వారికి ప్రభుత్వం నుండి ప్రోత్సాహకాలు స్థానిక ఎమ్మెల్యే గారి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి ప్రభుత్వం నుండి వారికి ప్రోత్సాహకాలు అందేలా చూస్తాను అని యువత గంజాయికి దూరంగా ఉండాలని విద్య క్రీడల లో రాణించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు దాని ప్రసాద్ , పిటి సార్ రమేష్ గ్రామస్తులు యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికార్లతో చిత్తశుద్ధితో పనిచేయాలి : ఎమ్మెల్యే



బొబ్బిలి, జనవరి 12 ప్రభాతవార్త

నియోజకవర్గ అధికార్లు చిత్తశుద్ధితో పనిచేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన)అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గప్రజలకు రాజ వంశీయులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. నియోజక వర్గంలో అధికార్లు వైఎస్ఆర్ ప్రభుత్వం ఉచ్చిలో ఉన్నారని దానిని నుంచి బయటకు రాకపోతే తీవ్రస్థాయి పరినామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. ఆర్‌టీసి కాంప్లెక్స్ నుండి దాడితల్లిగుడివరకు రోడ్లుపనులకు బుడానిధులుతో గుంతలు పూడ్చే పనులు అతిత్వరలో పూర్తిచేస్తామని అన్నారు. ఉపముఖ్యమంత్రి చోరవతో నియోజక వర్గంలో సిసిరోడ్లు,సింకురోడ్లపనులను చరవేగంతో పూర్తిచేస్తామని అన్నారు. బొబ్బిలి-తెర్లాం రోడ్లు గుండా బారీవాహానాలు రకపోకలతో పాడిపోయన రోడ్లుకు అధికార్లు ప్రతిపాదనలు పంపారని దీనిపై నాపైప్రయత్నం చూస్తూన్నాని అన్నారు. బొబ్బిలి గ్రోత్‌సెంటర్‌లో రెండు పరిశ్రమలు స్థాపించడానికి జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రతిపాధనలు పంపారని అన్నారు. గ్రోత్‌సెంటర్ అభివృద్ధికి అత్యదిక ప్రాధాన్య ఇస్తామన్నారు. కొంతమంది స్థలాలు తీసుకొని పరిశ్రమలు స్థాపించకుండి ఉన్నారోవారిపై నోటిసిలు ఇచ్చితొగించేమార్గం అన్వేసిసూ_న్నామని అన్నారు. చిలకపాలెం నుంచి రాయగడ వరకు జాతీయ రహదారికి నాలుగులైన్లు రహదరికి పొందూరు,రాజాం,బాడంగి, రామబంద్ర పురం, బొబ్బిలి, సీతానగరం పిపిపిపద్దతిలో వచ్చేవిదంగా చర్యలుచేపడుతున్నామని అన్నారు.

# యువతకు స్ఫూర్తిదాత వివేకానంద

శృంగవరపుకోట, జనవరి 12 ప్రభాతవార్త



యువతకు స్ఫూర్తి దాత స్వామి వివేకానంద అని బిజెపి నాయకులు లోకాబి రామకోటి, దొడ్డి సూర్యారావు తెలిపారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర ్భంగా ఎస్.కోటలోని విజన్ టెక్ ఇనిస్టిట్యూట్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార క్రమంలో రామకోటి, సూర్యరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద దేశ ప్రతిష్టతను విశ్వవ్యాపితం చేసిన చైతన్య మూర్తి అని ఆయన అడుగుజాడల్లోనే ప్రధానమంత్రి నరేంద్రమోడీ పనిస్తున్నారని రామకోటి, సూర్యారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దాసెట్టి దాశరథి, వారాది చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షుడు మురిసా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద కళాశాలలో ఉల్లాసంగా సంక్రాంతి సంబరాలు



గరివిడి, జనవరి 12 ప్రభాతవార్త :

స్థానిక శ్రీవేద జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఉల్లాసంగా జరిగాయి. కళాశాల వ్యవస్థాపక, చైర్మన్ డాక్టర్ చుక్క రమేష్ నాయుడు నేతృత్వంలో కళాశాల ప్రాంగణంలో వేడుకలు ఆద్యంతం సంప్రదాయ బద్ధంగా సాగాయి. విదాయర్థినీ విద్యార్థులు సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడే విధంగా వస్త్ర దారణ చేసి వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. బోగి మంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలతో కళాశాల ప్రాంగణం కొత్త శోభను సంతరించుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్‌నాయుడు మాట్లాడుతూ సంక్రాంతి వేళ ప్రతి ఇంట ఆనందాలు పూయాలని, విద్యార్థులు భవిష్యత్ ఉజ్వలంగా సాగాలని కోరారు. గురు, శిష్యులు అనుబందాన్ని వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్.డిల్లేశ్వరరావు, రమేష్, సూర్య బాలాజీ, వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహం, ఉల్లాసంగా యువజనోత్సవం


పార్వతీపురం, జనవరి 12 ప్రభాతవార్త



ఘనంగా యువజన ఉత్స వాల కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో యువజనుల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని యువజనోత్స వాలు ఘనంగా జరిగాయి. సబ్ కలెక్టర్ ఆశుతోస్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా పాల్గొన్నార. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వయస్సులో పేదల చదువు కోసం విశేషంగా కృషి చేసిన మహనీయ వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. యువత తమలోని సామర్థ్యాన్ని శక్తిగా మలుచుకోవాలని నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. తమ సృజనను వికాసం వైపు నడిపించాలని అన్నారు. జిల్లాఓ ఐఐటి ఎస్.ఐటి వంటి చదువుల్లో ఆటల్లో ప్రతిభ గల విద్యార్థులు ఉన్నారన్నారు. సమయాన్ని వృదా చేయకుండా నిరంతరం ప్రయత్నం, కఠోర శ్రమతో పాటు సహనం చూపితే అద్బుతమైన జీవితంలో ఉన్నతమైన స్థానం అదిరోహించవచ్చని యువతలో స్ఫూర్తి నింపారు. అవకాశాలను అందిపుచ ్చకుని ఎంత దూరమైనా వెళ్ళి జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకర్షించారు. ఆరోగ్యం మహాబాగ్యమని యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వంటి వాటి బారిన పడవద్దని, బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కా శ్రీ నృత్య కళాశాల బాలికల స్వాగత గీత నృత్యం, నమశ్శివా గీతానికి నాట్యం, చింతమానుగు గూడ ఆదివాసి కల్చరల్ టీం ఆధ్వర్యంలో బాలికల దింసా బృంద నృత్యం, పార్వతీపురం యనమల నందన జానపద తప్పెడుగుళ్ళ గాయ త్రి ఆలపించిన అన్నమాచార్య కీర్తన, కోలాటం వివిధ సాంస్కృతిక, సంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం కళాశాకారులకు జ్ఞాపికలను, ధృవపత్రాలను సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార క్రమంలో సెట్విజ్ సీఈవో బి.రాంగోపాల్, జిల్లా సమాచార పౌర సంబందాలశాఖ అధికారి లోచర్ల రమేష్, ఐఆర్‌పిడబ్ల్యు అధినేత ప్రకాష్, కళాకారులు, యువత విద్యార్థినీ విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు.

# దొంగలు మీలో ఒకడిగా దోపిడీ చేయవచ్చు : టౌన్ సిఐ


సాలూరు, జనవరి 12 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ ప్రజలందరికీ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు టౌన్ సిఐ అప్పలనాయుడు తెలియజేశారు. అలాగే పండుగలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ఆదివారం ప్రజలకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. బస్సు ఎక్కెటప్పుడు అలాగే దిగేటప్పుడు ఇంకా షాపింగ్ చేసినప్పుడు గాని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అంతేకాకుండా మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను దొంగలు మీలో ఒకడిగా ఉండి దొంగలించవచ్చునన్నారు. ఎవరైనా మద్యం తాగి వెహికల్ నడపడం, హెల్మెట్ లేని ప్రయాణం నేరమని అలాగే కోడి పందాలు, జూదం అడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# వృద్ధులకు దుస్తులు పంపిణీ


దత్తిరాజేరు, జనవరి 12 ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ సందర్భంగా 83 మంది వృద్ధులకు 21 మంది పేద పిల్లలకు దుప్పట్లు, పిండి వంటలు అమా ్మ సేవా పౌండేషన్ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఎస్.బూర్జువలస ఎస్.ఐ జి.రాజేష్ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ అమ్మా సేవా పౌండేషన్ సంస్థ ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి సహకారం అందించిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి పౌండేషన అధ్యక్షుడు సాయికుమార్, సమాజ సేవకుడు తిరుపతిరావు, సాయి లక్ష్మణ్, సతీష్ తదతరులు పాల్గొన్నారు.

# గుళ్ళను పరామర్శించిన మంత్రి

మక్కువ, జనవరి 12 ప్రభాతవార్త



ద్విచక్రవాహనం ప్రమాదంలో గాయపడిన మండల టీడీపీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలనాయుడుని రాష్ట్ర స్త్రీ,శివు సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి ఆదివారం ఆయన స్వగ్రామంలో పరామర్శించారు. శనివారం ఆయన తన పొలం చూసేందుకు ద్విచక్రవాహనంపై వెనుకన కూర్చొని వెళుతుండగా వాహనం అదుపు తప్పడంతో జారి కింద పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సంద్యారాణి ఆదివారం వెంకంపేటలో ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించారు. అధైర్య పడవద్దని ఆయనకు సూచించారు.



# సీమంతాలకు హాజరైన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాచిపెంట, జనవరి 12 ప్రభాతవార్త

మండలంలో మాతుమూరు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీమంతాలు కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన శాఖ, శిశు సంక్షేమశాఖ గుమ్మిడి సంద్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీమంతాలు నిరుపేద గర్భిణీస్త్రీలకు వరమని ఆమె అన్నారు. మాతుమూరు గ్రామంలో శఆదివారం మినీ గోశాల ప్రారంభోత్స వ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి బి.అనంతలక్ష్మి, రాష్ట్ర దేశం పార్టీ కార్యవర్గ సభ్యుడు ఎం.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యం కోసం ఇరవైవేలు నగదు వితరణ

చీపురుపల్లి, జనవరి 12 ప్రభాతవార్త



శ్రీ దుర్గ మల్లేశ్వర సేవ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ ఒక నిరుపేదకు వైద్యం నిమిత్తం 20 వేలు రూపాయలు నగదు ఆర్థిక సహాయంగా అందజేశారు. చీపురుపల్లి పట్టణం రామాంజనేయ కాలనీకి చెందిన తెప్పల సతీష్‌లకు ఆరోగ్యం బాగోలేక పోవడంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. చెప్పాల సతీస్ నాకు శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు ఇచ్చిన సూచన మేరకు ఆన ఆపరేషన్ చేయించుకున్నారు. తెప్పల సురేష్‌కి ఆర్థిక సాయంగా ఒక నెలకి పది వేలు, రెండో ఎలకు పది వేలు రూపాయలు చొప్పున నగదును సురేష్ అమ్మ తెప్పల కళ్యాణికి దుర్గా మల్లేశ్వర సేవా ట్రస్టు అధ్యక్షుడు, తెలుగుదేశం పారీ చీపురుపల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లు రమణ ఆదివారం తన నివాసం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.ఎం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జేమ్స్‌క్లబ్ ఆత్మీయ కలయిక



కురుపాం, జనవరి 12 ప్రభాతవార్త

కురుపాం జెమ్స్ క్లబ్ ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కోలా చిరంజీవి మాట్లాడుతూ ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న జెమ్స్ క్లబ్ ద్వారా క్రీడలతో పాటు సామాజిక కార్యక్రమాలు గతంలో మాదిరిగా పున: ప్రారంభించాలని సూచించారు. ఇటీవల మృతి చెందిన పలువురు మెంబర్‌లకు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం షటిల్ బాడ్మంటన్‌లో ప్రస్తుతం నేషనల్ అండర్ -19 ఆడుతున్న పంట్ల అభిరాం, పంట్ల చక్రవర్తిలకు ఘనంగా సన్మానించారు. అలాగే క్లబ్ సీనియర్ మెంబర్ ఇటీవల పదవీ విరమణ పొందిన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మాధవరావు చౌదరి, అలాగే విశ్రాంత ఆరోగ్య మిత్ర విజయానంద్ శాంతోలను సన్మానించారు. రెండేళ్ళ తరువాత ఆత్మీయ కలయిక జరగడంతో సభ్యులు రోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నెల్లి శ్రీనివాస్, సీనియర్ సభ్యుడు దివాకర్ మాస్టార్, కిమిడి రామరాజు, జామి దేవీ ప్రసాద్, లక్ష్మీనారాయణ, ప్రకాష్, కోలా రంజత్‌కుమార్, ఆకుల జగదీశ్వరరావు, బులుసు రవి తదతరులు పాల్గొన్నారు.

# కూలిన కల్వర్ట్ ట్రాఫిక్‌కు అంతరాయం

వేపాడ, జనవరి 12 ప్రభాతవార్త



ఆనందపురం నుంచి బల్లంకి గ్రామం మీదుగా వెళ్లే ఆర్అండ్‌బి రహదారికి మధ్యలో రైవాడ ఓపెన్ కాలువపై ఉన్న శ్లాబ్ కల్వర్ట్ కూలిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఆదివారం ఉదయం ఇటుకుల లోడుతో వెళుతున్న ఆటో కల్వర్టు దాటుతుండగా ఆకస్మాత్తుగా కూలిపోయిన త్రుటిలో ఘోర ప్రమాదం తప్పి పోయిందని ప్రత్యక్ష సాక్షలు చెబుతున్నారు. నిత్యం వాహానాల రద్దీతో ఉండే ఈ రహదారిపై కల్వర్టు శిథిలావస్థకు చేరుకుందని బానాది ఎంపిటిసి గొంప తులసి, మాజీ ఎంపిటిసి గొంప వెంకటరావు ఆధ్వర్యంలో ఇటీవల దర్నాలు నిర్వహించిన అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడం పట్ల ఈ ప్రాంతీయలదరూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారు దర్నా చేసినప్పుడే ఈ కల్వర్టుకు మరమ్మతులు జరిపించినట్లయితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా బల్లంకి గ్రామంలో నిర్వహిస్తున్న మరిడిమాంబ తీర్థం ఈ నెల 26వ తేదీన జరగనున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల ఇసన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి కల్వర్టును నిర్మించడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలంతా కోరుతున్నారు.




# రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి

విజయనగరం, జనవరి 12 ప్రభాతవార్త


కేవలం ఏడు నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పట్టిస్తున్నారని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని, ప్రజలంతా ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారన్నారు. విజయనగరంలోని తమ క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనవాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు, జిల్లా వాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత ఏడు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార ్యక్రమాలను వివరించారు. సంక్రాంతి శుభవేళ చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలకు ముఖ్యమంత్రి పరిష్కారం చూపారన్నారు. గత ఐదేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.6,750 కోట్ల బకాయిలను విడుదల చేసి, వివిధ వర్గాల్లో వెలుగులు నింపారన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఉద్యోగుల జీపిఎఫ్ బకాయి కింద 519 కోట్లు పోలీసలకు సరెండర్ లీవ్‌ల కోసం 788 కోట్లు విడుదల చేసిందన్నారు. ముఖ్యమంత్రి పరిపాలన పట్ల నమ్మకంతో ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. దీనివల్ల యవతలో ఆశావాహ దృక్పథం ఏర్పడిందని, ఉద్యోగాలు వస్తాయన్న దీమా వారిలో వ్యక్తమవుతుందని చెప్పారు. ఇటీవల తాటిపూడిలో బోటుషికారును ఏర్పాటు చేశామన్నారు. రాయపూర్ గ్రీన్‌ఫీల్డ్‌హైవే, బోగాపురం విమానాశ్రయం పూర్తయితే ఉపాధి అవకాశాలు మరింత విస్తృతమవుతాయని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఉపాధ ్యక్షుడు రంధి అర్జున మహేశ్వరరావు, పార్టీ నాయకులు కడగల ఆనంద్‌కుమార్, చొప్ప చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సుఖసంతోషాలతో వెల్లివిరియాలి : జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, జనవరి 12 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ శుభవేళ ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని జడ్పీ చైర్‌పర్స న్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిదులకు, అధికారులకు, కార్య కర్తలకు, నాయకులకు ఆయన ఒక ప్రకటన ద్వారా బోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాం క్షలు తెలియజేశారు. సూర్యుడు మకరరాశి సంచారంతో మొదలయ్యే ఈ సంక్రాంతి పండుగ సమయంలో పంటలన్నీ చేతికంది పల్లెలు దాన్య రాశులతో కళకళలాడుతాయని పేర్కొన్నారు. ప్రతీ ఇంటా బోగి పండుగ బోగ బాగ్యాలను, సంక్రాంతి పండుగ ప్రతీ సంతోషాన్ని రైతుల పండుగ కనుమ మధురైన జ్ఞాపకాలను మిగల్చాలని చైర్‌పర్స న్ కోరారు.



# పాఠశాలలో మొక్కలు నాటిన యువత

మక్కువ, జనవరి 12 ప్రభాతవార్త

వెంకటబైరిపురం గ్రామంలో స్వామి వివేకానంద జన్మ దిన సందర్భంగా జాతీయ యువజన దినోత్స వం సంద ర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సుమారు ఐదు వేలు రూపాయలు విలువ చేసిన అందమైన మొక్కలను నాటి తమ స్ఫూర్తితో పది మందికి ఆదర్శంగా నిలిచారు. ఎమ్మెస్సార్ పౌండేషన్ అధ్యక్షుడు మరడ శ్రీనివాసరావు, స్వామి వివేకానంద యువజన సంఘ సభ్యుడు పాల్గొన్నారు. భవిష్యత్‌లో పాఠశాలను మొక్కలతో సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దుతామని తెలియపరిచారు.

# సాధన యువజన అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌కు ఘన సత్కారం

నెల్లిమర్ల,జనవరి 12 ప్రభాతవార్త



జాతీయ యువజన దినోత్స వాన్ని పురస్కరించుకుని శ్రీవిజయ దుర్గ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో విజయనగరంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నెల్లిమర్ల నగర పంచాయితీ జరజాపుపేటకు చెందిన సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్‌కు ఘన సత్కారం జరిగింది. రక్తదాన శిబిరాల నిర్వహణలో విశేష సేవలు అందిస్తున్న సాధన యువజన సంఘం తరపున ఆ సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌ను ఎంపిక చేసి జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి భాబ్జీ చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను జరజాపుపేట గ్రామ పెద్దలు, సాధన యువజన సంఘం సభ్యులు అభినందించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# మాతుమూరులో గోశాలలు ప్రారంభించిన మంత్రి

పాచిపెంట, జనవరి 12 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో రైతుల సంక్షేమాన్ని పక్కన పెట్టే రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మార్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యా రాణి అన్నారు. ఆదివారం పాచిపెంట మండలం మాతుమూరు గ్రామంలో నిర్వహించిన మినీ గోశాల ప్రారంభోత్స వ కార్యక్రమంలో మంత్రి పాల్గొనానరు. ముందుగా గ్రామంలో సంక్రాంతి సంబరాలు మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలందరూ సంక్రాంతి పండుగ సందర్భంగా టీవీ సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో సంక్రాంతి జరుపుకోవాలని ఆమె కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతులను ఆదుకోవాలని మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి గోశాలను మంజూరు చేశారన్నారు. ఇందులో సాలూరు నియోజకవర్గానికి కోటి రూపాయలు పాచిపెంట మండలానికి 32 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో డుమా పిడి రామచంద్రరావు, ఐసిడిఎస్ పిడి దుర్గ, ఐసిడిఎస్ సిడిపివో బొత్స అనంతలక్ష్మి, ఎంపిడివో పాత్రో, మండల టీడీపీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, రాష్ట్ర టీడీపీ కార్యవర్గ సభ్యుడు ముఖి పంచాలి సర్పంచ్ యుగందర్ తదతరులు పాల్గొన్నారు.

# వివేకానంద సేవలు స్ఫూర్తిదాయకం

పార్వతీపురం, జనవరి 12 ప్రభాతవార్త



భారతదేశ ఖ్యాతిని మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని హెడ్ కానిస్టేబుల్ కె.కృష్ణమూర్తి అన్నారు. ఆయన చేసిన సేవా కార ్యక్రమంలో భాగంగా పట్టణ నందమూరి కాలనీలోలో ఆదివారం ఉదయం 45 మంది పేద వృద్ధులకు తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన దుప్పట్లు, స్టీల్ గ్లాసులు టీడిపి వార్డు ఇన్‌చార్జి మధుసూధనరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ వివేకానంద గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారన్నారు. యువతకు స్ఫూర్తగా మార్గనిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీరంతా ఆయురోగా ్యలతో ఉండాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడసాన గంగరాజు, టీడీపీ ఇన్‌చార్జి బలగ మధుసూధనరావు, యువత దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి



శృంగవరపుకోట, జనవరి 12 ప్రభాతవార్త

బారత రాజ్యాంగ విలువలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గేదెల తిరుపతిరావు తెలిపారు. ఆదివారం ఎస్.కోటలోని రాజ్యాంగ విలువైన అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. గేదెల తిరుపతి పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన బారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని ఆయన ఆశయాలు అడుగు జాడల్లోనే నడవాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్యాంగ ప్రతులను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మణిబాబు నానాజీ, మండల పార్ట్ అధ్యక్షుడు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నుంచి చెక్కు అందజేత

దత్తిరాజేరు, జనవరి 12 ప్రభాతవార్త



మండలంలోని చుక్కపేట గ్రామాఇకి చెందిన పోలా సత్యనారాయణ సంబదిత వ్యాధితో ఇబ్బంది పడుతూ విశాఖపట్నం మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల కోసం సహాయనిధి నుంచి రెండు లక్షల చెక్కును గజపతినగరం పార్టీ కార్యాలయంలో ఆదివారం అందజేశారు. దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ కృషి వల్ల మాకు సహాయం చేసినందుకు పార్టీకి మంరతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# నేడుగద్దేకు రానున్న చిన్న అమ్మవారు


మక్కువ, జనవరి 12 ప్రభాతవార్త

మండలంలోని శంబర గ్రామంలో ఉన్న ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత, రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన శంబర పోలమాంబ అమ్మవారి 2025 సంవత్సరం జాతర మహోత ్సవాలు సందర్భంగా సోమవారం సాయంత్రం చిన్నమ్మ వారిని గ్రామంలోకి కొని తెచ్చుట అత్యంత వైభవంగా జరుగుతుంది. చిన్నమ్మ వారి గద్దే వద్దకు తరలివెళ్ళి సాంప్రదాయ ప్రకారం అమ్మవారికి ఆలయ కార్యనిర్వాహణాధికారి అసాదీలు, గ్రామ పెద్దలు పసుపుకుంకుమలు సమర్పించి మొక్కలు తీర్చిన తరువాత అమ్మవారి ఘటాలను భక్తులు ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకెళతారు. అత్యంత వైభవోపేతంగా జరుగుతుంది. కాబట్టి భక్తులు యావన్మందీ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొదాల్సి ందిగా ఆయల కార్యనిర్వాహణాధికారి వి.వి సూర్యనారాయణ తెలిపారు.

# నెల్లిమర్ల జూట్ మిల్లును తెరిపించాలి

## డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌కు చనమల్లు విజ్ఞప్తి

నెల్లిమర్ల,జనవరి 12 ప్రభాతవార్త



మూత పడిన నెల్లిమర్ల జూట్‌మిల్లును తక్షణమే తెరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని జనసేన నాయకుడు, డిసిసిబి మాజీ వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ కోరారు. మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను పార్టీ నాయకుడు లోకం ప్రసాద్‌తో కలిసి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లిమర్లకు చెందిన పలు సమస్యలను, రాజకీయ విషయాలను పవన్‌కళ్యాణ్‌తో ప్రస్తావించారు. నెల్లిమర్ల జూట్ మిల్లు గత జూన్ నుంచి మూత పడి ఉందని, ఫలితంగా వేలాది కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని, కార్మికులు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని పవన్‌కళ్యాణ్‌కు చనమల్లు వివరించారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి సారించి మిల్లు తెరిపించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీలోని వందలాది పేద కుటుంబాలకు గత వైసిపి ప్రభుత్వం గృహాల మంజూరు విషయంలో తీరని అన్యాయం చేసిందని ఆయన పవన్‌కళ్యాణ్‌కు వివరించారు. సుమారు 1400 పేదలకు ఇళ్ల స్థలాలను కేవలం కాగితాల్లోనే చూపించిందని, ఆ స్థలాన్ని పేదలకు అప్పగించడం గాని, ఇళ్లు మంజూరు చేయడం గాని జరగలేదని చనమల్లు వివరించారు. నెల్లిమర్లలోని పేదలకు గృహ యోగం కల్పించి వారికి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని చనమల్లు కోరారు. అలాగే నెల్లిమర్ల టిడ్ కో ఇళ్ల నిర్మాణంలో కాలయాపన జరుగుతున్నదని, తక్షణమే ఇళ్ల నిర్మాణాలను వేగవంతంచేసి లబ్దిదారులకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. టిడ్ కో ఇళ్లు మంజూరు అయిన వారిలో కొంత మందితో లక్షలాది రూపాయిలు డిపాజిట్ స్వీకరించిన నగర పంచాయితీ అధికారులు మంజూరైన ఇళ్లల్లో కొన్నింటిని వెంటనే రద్దు చేసి ఆ డిపాజిట్‌ను ఇంత వరకు వాపసుచేయలేదని ఆయన వివరించారు. టిడ్ కో ఇళ్లు రద్దయిన వారి డిపాజిట్ సొమ్మును తిరిగి చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు

కొత్తూరు, జనవరి 11 ప్రభాతవార్త

సంక్రాంతి పండగల సందర్భంగా మండలంలో ఎక్కడైనా, ఎంతటి వారైనా పేకాట, డొక్కాట, కోడిపందాలు లేదా మరి ఏ ఇతర చట్ట వ్యతిరేకమైన ఆటలు ఆడటం గానీ నిర్వహించడం గాని జరిపి పట్టుబడితే ఉపేక్షించే సమస్య లేదని శనివారం కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధానంగా కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన ఆటో ప్రచారంలో తెలియజేశారు. మండల కేంద్రంతో పాటు మండలంలో ముమ్మర ప్రచారం చేపట్టారు. ఇటువంటి చట్ట ధిక్కార చర్యలకు పాల్పడితే పై అధికారులు ఆదేశాలు మేరకు కఠినమైన చర్యలు ఉంటాయని సీఐ ప్రసాద్ తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తూరు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ, రైటర్ బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామారావు, మోహనరావులకు ఘనసన్మానం

కోటబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడుగా అన్నెపు రామారావును, జిల్లా కార్యదర్శిగా పొన్నాన మోహనరావులను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియమించడంతో వారికి జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణ, మండల విప్ బొడ్డు అప్పన్నలతో పాటు మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆదివారం ఘనంగా సన్మానించారు. అందరం సమన్వయంతో పని చేసి జిల్లాలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్‌రెడ్డికి జిల్లాని కానుకగా ఇద్దామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, కాళ్ల సంజీవరావు, షేక్ రాజు, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

## వివేకానందుని బోధనలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



కోటబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త

స్వామి వివేకానందుని బోధనలు యువతీ యువకులు ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో పయనించాలని సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి అన్నారు. ఆదివారం మండలంలో గల చీపుర్లుపాడు పంచాయతీ ఊడికలపాడు శ్రీరామమందిరంలో వివేకానందుని జయంతి సందర్భంగా సర్పంచ్ గ్రామ పెద్దలతో కలిసి వివేకానందుని జయంతి సందర్భంగా సర్పంచ్ గ్రామపెద్దలతో కలిసి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నానాటికి సమాజంలో యువత నిర్వీర్యం అవుతుందని, యువత సన్మార్గంలో పయనించాలంటే ఆయన సూక్తులు మననం చేసుకోవడం ద్వారా జీవితం ప్రయాణాన్ని చక్కగా తీర్చిదిద్దుకోవాలని బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సనపల కరుణ్‌కుమార్, హనుమంతు శివప్రసాద్, కుటికుప్పల సత్యన్నారాయణ, గ్రామపెద్దలు హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికుల ఔదార్యం... ఎందరికో స్ఫూర్తిదాయకం

### సరస్వతీదేవి విగ్రహానికి సరికొత్త రూపు

వీరఘట్టం, జనవరి 12 ప్రభాతవార్త



సమావేశాల్లో పాల్గొన్న నేతలందరూ ఊకదంపుడు ప్రసంగాలను గుప్పిస్తూ కాలక్షేపం చేస్తున్న ఈ రోజుల్లో మేమున్నామంటూ ముందుకు వచ్చి అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న వీరఘట్టం జనసైనికులను ఈ ప్రాంత ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు. వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూపం కోల్పోయిన సరస్వతి దేవి విగ్రహానికి సరికొత్త హంగులతో రూపొందించి అందిరికీ ఆదర్శంగా నిలిచారు వీరఘట్టం జనసేన పార్టీ జనసైనికులు. ఈ అభివృద్ధిలో పాలు పంచుకున్న వారంతా ఏ స్వార్థం లేని యువకులే. వారి ఆకాంక్ష అంతా అభివృద్ధి పైనే. వారి అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతూ మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ జనసేన పార్టీకి ఆదర్శంగా నిలుస్తున్నారు వీరఘట్టం జనసైనికులు. అభివృద్ధే వారి అజెండాగా ముందుకు సాగుతున్న వీరంతా యువకులతో పాటు నిరుపేద కుటుంబీకులే. అయినప్పటికీ ఏదో సేవ చేయాలనే దృక్పదంతో, కృతనిశ్చయంతో ఉన్న వీరంతా వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతంలో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి విగ్రహం రూపురేఖలు మారిపోవడంతో దీన్ని గుర్తించి వీరఘట్టం పట్టణశాఖ అధ్యక్షుడు సరిపల్లి అచ్యుతరావు తన జనసేన సైనికులతో ముందుకు వచ్చి సరస్వతిదేవి విగ్రహానికి సుమారు 25వేల రూపాయలు వెచ్చించి ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు జనసైనికులు. వీరి ఔదార్యాన్ని చూసి ప్రిన్సిపాల్ త్రినాధ్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలతో వీరిని ముంచెత్తుతూ వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కళాశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలంటూ వారంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. ఈ సేవా కార్యక్రమంలో జనసేన పట్టణ శాఖ అధ్యక్షులు సరిపల్లి అచ్యుతరావు, సాయి పవన్, నందివాడ పండు, పృధ్వి, ఉదయాన చరణ్, సందీప్, భార్గవ్, మాచర్ల ఉమేష్, నాగరాజు, బండి చిన్న, అరసాడ హరి, పురుషోత్తం, సొండి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కొత్తూరు, జనవరి 12 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గులివిందలపేట గ్రామవాసి మరియు ప్రముఖ వైకాపా నేత కొత్తూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యేటా పలువురు వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న సంగతి అందరికీ తెల్సిందే. ఈ మేరకు ఆదివారం ఆయన మండలంలోని మెట్టూరుగూడ గిరిజన గ్రామానికి చెందిన పలువురు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. యేటా ఆయన చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఇందులో భాగంగా ఆదివారం మెట్టూరుగూడ గ్రామంలో పంపిణీ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన వృద్ధులు సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు చింతాడ దాతృత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పడం విశేషం.

## స్థాయి పెరిగినా స్థానం మరువకూడదు



కంచిలి, జనవరి 12 ప్రభాతవార్త

మనస్థాయి పెరిగినా చదువుకున్న రోజుల్లో మన స్థానం మరువకూడదని పూర్వ విద్యార్థులు అన్నారు. కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉన్నత పాఠశాలలో వారంతా ఒక్కచోటికి చేరి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. వారి వారి ఉన్నత స్థాయిలు కూడా మర్చి సరదాగా ఉల్లాసంగా, ఆనందంగా ఒకరినొకరు పలకరించుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు ఆరగిస్తూ అందరూ కూర్చుని మాట్లాడుకున్నారు. తాము ఎంత స్థాయిలో ఉన్నా కూడా చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు మరువకూడదని అన్నారు.

## స్వామి వివేకానంద బోధనలు ఆచరణీయం

ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త



స్వామి వివేకానంద బోధనలు ఆచరణీయమని హిందు ధార్మిక సేవా సమితి వ్యవస్థాపకులు బాలబ్రహ్మానందస్వామి చెప్పారు. వివేకానంద 164వ జయంతి సందర్భంగా బస్టాండ్‌లో విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇదేరోజు జాతీయ యువత దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, తైక్వాండో కోచ్ సిహెచ్.దుర్గాప్రసాద్, గేదెల ఆదినారాయణరెడ్డి, త్రినాధస్వామి యువజన సంఘం ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించింది. ప్రాజెక్ట్ ఆఫీసర్ సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, చరణ్, ప్రసాద్, విజయ్, వసంత్, భాస్కర్ పాల్గొన్నారు. నవసమాజ నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా మొదటి బహుమతిని కృష్ణ, 2వ బహుమతిని శ్రీనిజ కైవసం చేసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ప్రోజెక్ట్ ఆఫీసర్ రజనీకుమారి ఆధ్వర్యంలో జరిగాయి. కొళిగాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


## సంక్రాంతిని పురస్కరించుకుని నిరుపేదలకు 'చారిటీ బాక్స్' సాయం

అరసవిల్లి, జనవరి 12 ప్రభాతవార్త

సంక్రాంతిని పురస్కరించుకుని 'చారిటీ బాక్స్' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిరుపేదలకు నిత్యావసరాలు అందజేశారు. అందులో భాగంగా నరసన్నపేటలో అత్యంత దయనీయంగా జీవనం సాగిస్తున్న నిరుపేదలను ఎంపిక చేసి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్స్ ప్రతినిధి వారణాశి శివ మాట్లాడుతూ విశాఖపట్నం సిటీ, యలమంచిలి, పాయకరావుపేట, శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, చాపర, పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి, బాపట్ల జిల్లాలోని మార్టూరులో ఈ వితరణ చేపట్టామన్నారు. 15 రకాల వస్తువులు, 15 కేజీల సామాగ్రి నిరుపేదలకు ఇచ్చామన్నారు. తెలుగు లోగిళ్లలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా పండుగ మూడు రోజులు అందరూ సంతోషంగా గడుపుతారని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత దయనీయంగా జీవనం గడుపుతున్న కుటుంబాలను ఎంపిక చేసి ఈ నిత్యావసరాలు అందజేశామన్నారు.

## శివానంద గిరిపై నేటి నుంచి కనుమ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 12 ప్రభాతవార్త



బెల్లుపడ శివానంద గిరిపై మూడు రోజుల పాటు కనుమ వేడుకలు నిర్వహిస్తున్నట్లు త్రినాధస్వామి ఆలయ యువజన సంఘం తెలిపింది. భోగి, సంక్రాంతి, కనుమ సందర్భంగా ప్రతిఏటా ఇక్కడ వేడుకలు నిర్వహిస్తున్నారు. త్రినాధస్వామి మందిరంలో ప్రత్యేక పూజలు జరుగుతాయి. భోగిరోజు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నారు. 14 ఏళ్లు దాటిన వారికి అవకాశం కల్పిస్తున్నారు. 14న సంక్రాంతి రోజు 10 సంవత్సరాలు దాటిన వారికి గాలిపటాల పోటీ నిర్వహిస్తున్నారు. ఎవరి గాలిపటం వారే తెచ్చుకోవాలని చెప్పారు. అదే రోజు సాయంత్రం సామూహిక అఖండ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 15 కనుమ రోజు కుమార్ డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్ ఈవెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## వృద్ధాశ్రమంకు 50 బియ్యం ప్యాకెట్లు వితరణ

కంచిలి, జనవరి 12 ప్రభాతవార్త



సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం సేవార్థం రష్యా దేశంలో ఐఎల్‌సి ఇన్‌స్టాంట్ కంపెనీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న పిట్ట వాసు (ఏసీఎఫ్) చట్టి నరేష్‌కుమార్, టీం సభ్యులు ఆదివారం లక్ష రూపాయలు విలువైన 50 బియ్యం ప్యాకెట్లు మరియు 48 మంది నిరుపేద విద్యార్థులకు కొత్త బట్టలు పంచిపెట్టారు. పూండికి చెందిన యువతరం సేవాసమితి స్వచ్ఛంద సంస్థ సభ్యులు 35 వేల రూపాయలు విలువైన నిత్యావసర వస్తువులు సహాయంగా అందజేశారు. సహాయం అందజేసినందుకు ఆశ్రమ నిర్వాహకులు గుల్ల మోహన్, రమేష్‌లు ధన్యవాదాలు తెలిపారు.

## జనవరి 22న మొబైల్ ఏఐతో సామ్‌సంగ్ నూతన ఆవిష్కరణ

టెక్కలి, జనవరి 12 ప్రభాతవార్త

మరింత సహజమైన ఆకర్షణీయమైన ఏఐ కోసం ప్రయత్నం చేసి గెలాక్సీ ఏఐ యొక్క తదుపరి పరిణామం రాబోతుందని సాంసంగ్ ప్రతినిధి చెప్పారు. మొబైల్ ఏఐ అనుభవాల కోసం మరోసారి విప్లవాత్మక ఆవిష్కరణలను తీసుకు రావడానికి సాంసంగ్ కృషి చేస్తోందన్నారు. జనవరి 22న సాంసంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్‌జోస్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహింస్తుందని, తాము మొబైల్ ఏఐలో కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రీమియం గెలాక్సీ ఆవిష్కరణలు సౌకర్యవంతమైన అనుభవాన్ని అందిస్తాయని, ఈ కార్యక్రమం సామ్‌సంగ్ న్యూస్ రూం ఇండియా, సామ్‌సంగ్ యూట్యూబ్ ఛానెల్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందన్నారు.

## నేటి నుంచి అమెజాన్ 'గ్రేట్ రిపబ్లిక్‌డే సేల్' 2025

గార, జనవరి 12 ప్రభాతవార్త

ఎంతగానో వేచి ఉన్న షాపింగ్ ఫెస్టివల్, అమెజాన్ ఇండియా వారి 'గ్రేట్ రిపబ్లిక్‌డే సేల్' జనవరి 13, 2025 అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రారంభమవుతుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ప్రైమ్ సభ్యుల కోసం ప్రత్యేకించి 12 గంటలు ముందుగా అందుబాటులో ఉంటుందన్నారు. స్మార్ట్ ఫోన్లు, ఫ్యాషన్ అండ్ బ్యూటీ, హోమ్ అండ్ కిచెన్ వినియోగదారు ఎలక్ట్రానిక్స్, పెద్ద ఉపకరణాలు, కిరాణా సరుకులు, రోజువారి అవసరాలు ఇంకా ఎన్నో శ్రేణులలో విక్రేతలు అందించే లక్షలాది ఉత్పత్తుల కోసం కస్టమర్లు తమ నూతన సంవత్సరం షాపింగ్‌ను అమెజాన్ డాట్ ఇన్‌లో ప్రారంభించవచ్చన్నారు. వన్‌ప్లస్, యాపిల్, బోట్, శామ్‌సంగ్, సోనీ, ఎల్‌జి, క్రాక్స్, టైటాన్, లోరియల్, లాక్మే, ప్యాంపర్స్, ఇంకా మరెన్నో ప్రముఖ బ్రాండ్స్ నుంచి విభిన్నమైన ఉత్పత్తుల శ్రేణిని షాపర్స్ అన్వేషించవచ్చన్నారు. ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు, ఈఎంఐ లావాదేవీలపై 10శాతం తక్షణ డిస్కౌంట్‌తో మరింత ఆదా లభిస్తుందన్నారు.

## పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### రాష్ట్రష వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు -రూ.4 కోట్ల రూపాయలతో బీటీ రహదారి పనులకు శంకుస్థాపన

కోటబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త



పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం కొత్తపేట గ్రామంలో రిపీటర్ కేంద్రం వరకు రూ.4 కోట్లరూపాయల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో బీటీ రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని ప్రత్యేక దృష్టి సారించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు అనుసందానం ఉండే విధంగా రహదారులు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.కొత్తపేట కొండపైకి ప్రజలు వెళితే వ్యూ పాయింట్‌లా తయారు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చేందితే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, వైస్ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలు అభ్యున్నతికి కృషి చేస్తా

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జనవరి 12 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పథకం నిధులతో నూతనంగా నాలుగు ట్రాక్టర్లు పంపిణీ చేశారు. టెక్కలి మండలం రావివలస, కోటబొమ్మాళి మండలం నిమ్మాడ, తిలారు గ్రామ పంచాయతీలకు మంజూరు చేశారు. ఈ మేరకు మంత్రి వాహనాలను ప్రారంభించి గ్రామాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేశామని అన్నారు. ప్రధానంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు సౌకర్యాలు కల్పించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కింజరాపు హరివరప్రసాద్, తెదేపా నాయకులు వెలమల కామేశ్వరరావు, బోయిన రమేష్, బగాది శేషు, తర్ర రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకుందాం

కవిటి, జనవరి 12 ప్రభాతవార్త



ఐకమత్యంతో సొండి కులస్తుల సమస్యలను పరిష్కరించుకుందాం అంటూ జిల్లా సొండి కుల అధ్యక్షులు దివాకర్‌రావు అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి సొండి కులస్తుల వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ మనలో ఆర్థికంగా, విద్యపరంగా వెనుకబడి ఉన్నవారిని ప్రోత్సహించి ముందుకు పడపాలి అన్నారు. సొండి కులస్తులను ఓబీసీలో చేర్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

### నూతన కార్యవర్గం

ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సొండి కులస్తుల వన భోజన కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు మొగిలిపురి సింహాచలపతి అధ్యక్షతన కవిటి మండల సొండి కులస్తుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పాండవ రామారావు, మొగిలిపురి నాగేశ్వరరావు, కార్యదర్శిగా మొగిలిపురి రామకృష్ణ, సహాకార్యదర్శిగా పాండవ తారకేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మొగిలిపురి సీతారాం, కదంబల ప్రశాంత్‌తో పాటు కదంబాల మహేష్, తులాల సదా, రత్నాల బలరాంతో పాటు పది మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గానికి చెందిన సొండి కులస్తులు, పెద్దలు, మహిళ ప్రతినిధులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద

కవిటి, జనవరి 12 ప్రభాతవార్త



యువతకు మార్గదర్శి స్వామి వివేకానందుడని ఉషోదయ గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఉషోదయ సంఘ భవనం వద్ద బెజ్జిపుట్టుగ పాఠశాల వద్ద వివేకానందుని జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పలువురు మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చికాగో వేదికగా ప్రపంచానికి చాటి చెప్పిన ఘనుడు వివేకానందుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, మాజీ సర్పంచ్‌లు ఆరింగి మధు, పాండవ చంద్రశేఖర్, ఉషోదయ మాజీ అధ్యక్షులు ఆరింగి రాజు, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఉపాధ్యక్షులు తెప్పల మోహనరావు, గ్రామపెద్దలు వజ్జ రంగారావు, భావన రవి, పందిరి దశరథ, బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, మాజీ జెడ్పీటీసీ పొందల కృష్ణారావు, ఏఓ నరసింహమూర్తి, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## గోకులాలతో పాడి అభివృద్ధి : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జనవరి 12 ప్రభాతవార్త



గోకులాల షెడ్‌లు నిర్మాణంతో పాడి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో రైతులు నిర్మాణం చేపట్టిన గోకులాల షెడ్‌లను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాగుంటే దేశం బాగుంటుందని అన్నారు. పాడి అభివృద్ధి చేయడం ద్వారా రైతులు అదనంగా ఆదాయం పొందవచ్చన్నారు. గోకుల షెడ్‌లో నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తోడ్పాటుతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. రైతులు, కోళ్ల పెంపకందారులు, గొర్రెల పెంపకందారులు షెడ్లు నిర్మాణానికి ముందుకు వస్తే మంజూరు చేసేందుకు సిద్ధంగా ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోకులాలు ప్రారంభిచుకోవడం అభినందనీయమన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. రైతులు పండించే ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. రైతులు మిల్లులకు ధాన్యం పంపించిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని చెప్పారు. ఆముదాలవలస మండలంలో గోకుల నిర్మాణానికి ధరఖాస్తులు తక్కువగా ఉన్నాయని కారణం ఏమిటని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా ధరఖాస్తు చేసుకున్న వారందరికీ గోకులం షెడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రోణంకి వెంకటరావు, పశు సంవర్ధక శాఖ ఏడి ఆర్.ఆనందరావు, ఏపీడీ లోకేష్, ఏపీఓ లక్ష్మీ నరసమ్మ, పశువైద్యాధికారి ఓంకార్, తొగరాం ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి శ్రీనివాసరావు, తొగరాం సచివాలయం సిబ్బందితో పాటు కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని అమర్నాధ్, నాని, కొర్లకోట నీటి సంఘం1 అధ్యక్షుడు గురుగుబెల్లి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ గురుగుబెల్లి మోహనరావు, రైతు తులసీరావు, పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక -సందడి చేసిన స్నేహితులు

ఆముదాలవలస, జనవరి 12 ప్రభాతవార్త



ఆముదాలవలస పట్టణానికి చెందిన 1983-84వ సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులంతా కలిసి ఆత్మీయ కలయికను ఆదివారం నిర్వహించారు. ఆముదాలవలస పట్టణంలో గల శ్రీకామేశ్వరి కళ్యాణ మండపంలో ఆత్మీయ కలయిక నిర్వహించి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. విద్యార్థులంతా కలిసి చదువులు నేర్పిన గురువులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరింపులు చేసుకుని ఎవరు ఏ స్థాయిలో ఉన్నారో చర్చించుకున్నారు. చాలా సంవత్సరాల అందరు ఒక చోట కలవడం వలన గతంలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను చర్చించారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ స్నేహితులంతా ఆనందంతో సందడి చేశారు. దీంతో కళ్యాణమండపం మొత్తం పండగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా అప్పటి ఉపాధ్యాయులు గురుగుబెల్లి గోవిందరావు, సత్యనారాయణ, బంగార్రాజు, వరదానందంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా విద్యార్థులు ఈ రోజు సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని ప్రశంసిస్తూ ఆశీస్సులు అందించారు. అనంతరం జలుమూరు రవిబాబు, రమేష్, సురేష్, గోపి, రామ్మూర్తి, అప్పలకొండ, రమణమూర్తి ఆధ్వర్యంలో స్నేహితులందరూ పాత స్మృతులను గుర్తు తెచ్చుకుంటూ ఆనందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమసాయి వృద్ధాశ్రమ వాసులకు నూతన వస్త్రాలు వితరణ

హిరమండలం, జనవరి 12 ప్రభాతవార్త



స్థానిక ప్రేమసాయి వృద్ధాశ్రమ వాసులకు సంక్రాంతి సందర్భంగా శ్రీకాకుళం గ్రేస్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రేస్ హెల్పింగ్ హ్యాండ్స్ కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ గత నాలుగేళ్ల నుంచి ఆశ్రమ వాసులకు ఆనవాయితీగా సంక్రాంతి సందర్భంగా అందిస్తున్నామని, ఆశ్రమం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, భవిష్యత్తులో ఆశ్రమానికి అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఆశ్రమ వాసులకు నాలుగు నెలలకు సరిపడా కిరాణా సామాగ్రి, కాస్మోటిక్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాలకొండ రమణ, వై.వి.రమణ, జనార్ధనరావు, తేజ మాస్టర్, సోమేష్, ఆండాలమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు హిరమండలం శ్రీసత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ చంటి మాస్టార్, ఆశ్రమ అధ్యక్షులు అందవరపు అబ్బాయి, కమిటీ సభ్యులు జోషుల గోవిందశర్మ, సమితి కన్వీనర్ ఊన్న వెంకటరమణ, ఆశ్రమ మేనేజర్ జయరాం, ఆశ్రమ వాసులు నరసింహమూర్తి, చంద్రభూషణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



కంచిలి మండలం పెద్దకొజ్జిరియా గ్రామ పంచాయతీలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అశోక్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీఓ, వెటర్నరీ రామారావు, చిన్నబాబు, హరిబాబు, కిరణ్, టీవీరమణ, కురయ్య, భాస్కర్, రామారావు, ధర్మ, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి



రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు,రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను, దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభాతవార్త-శ్రీకాకుళం

# గోదాదేవి కల్యాణం



**విల్లుపుత్తూరు గ్రామంలో గోదాదేవి శ్రీ భట్టనాథుడను విష్ణుభక్తునకు పూలవనంలో లభించిన కుమార్తె. భట్టనాథుడు విష్ణువును చిత్తమునందు ధరింపచేసు కొన్నవాడు కనుక ఆయనను విష్ణుచిత్తుడని పిలిచేవారు. అతనికి లభించిన బాలికకు కోదై, గోదా అని నామకరణం చేసి, భార్యాభర్తలు అల్లారుముద్దుగా పెంచుకున్నారు.**

విష్ణుచిత్తుడు నిత్యము విష్ణు దేవాలయమునకు పూలను భగవత్ కైంకర్యమునకు తీసుకొని వెళ్ళి సేవించుకునేవాడు. అతను సిద్ధం చేసుకున్న పూవులను, పూమాలలను ముందుగా అతని కుమార్తె గోదా అలంకరించుకుని తిరిగి తండ్రి దేవాలయమును వెళ్ళు సమయంలో యధాస్థానంలో ఉంచేది. ప్రతీ రోజూ గోదాదేవి ధరించిన మాలలే స్వామికి అలంకరణ చేయడం జరుగుతోంది. ఒక రోజు విష్ణుచిత్తుడు పూవుల మధ్య ఒక కేశమును గమనించి, దానిని స్వామికి అలంకరించకుండా వెనుదిరిగెను. తరువాత విషయము తెలుసుకుని, స్వామికి తన కుమార్తె ద్వారా జరిగిన అపచారమును గ్రహించి విచారిస్తాడు. తన కుమార్తె చేసిన అపచారమును మన్నించమని కోరుతాడు. స్వామి వారు స్వప్నమందు విష్ణుచిత్తునకు సాక్షాత్కరించి గోదా చేసిన అపరాధ మేమియు లేదని, ఆమె ధరించిన మాలలే తనకు సమర్పించమని తెలియచేస్తారు. ఆ తరువాత గోదాదేవి ధరించిన మాలలే స్వామికి సమర్పిస్తాడు. తన మనోరధము నెరవేరుటకు పూర్వము గోపికలొనర్చిన శ్రీవ్రతమును గోదా కూడా చేయ సంకల్పించెను. కేవలము తన శుభము, తన క్షేమము అనే ఆలోచన కాకుండా సమాజ హితాన్ని కోరడమే శుభ కామన. అదే గోదా తలపెట్టినది. యుక్తవయస్సు వచ్చిన గోదాదేవి తన చెలికత్తెలతో కలసి శ్రీవ్రతమనెడు ధనుర్మాస వ్రతమును చేపట్టి, ముప్పై పాశురాలు గానం చేసి భక్తి శ్రద్ధలతో తిరుప్పావై పూర్తి చేసినది. తిరుప్పావై విష్ణువును కీర్తిస్తూ, గోదాదేవి మూలద్రావిడంలో గానం చేసిన ముప్పై పాశురాల గీతమాలిక. ఇవి సన్నిధాళ్వారుల రచించిన నాలాయిర దివ్య ప్రభంధంలో ఒక ముఖ్య భాగం. తమిళ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నది. మొదటి అయిదు పాశురాలు, తిరుప్పావై యొక్క ముఖ్య ఉద్దేశ్యము తెలియచేస్తాయి. ఇది మార్గశీర్ష మాసము. మంచి వెన్నెలరోజు. ఐశ్వర్యముతో నున్న వ్రేపల్లె పడుచులారా! మార్గశీర్ష స్నానము చేయుటకు రండు. వాడియగు వేలాయుధమును ధరించి, కృష్ణునకు ఏ విధమగు ఆపద రాకుండా కాపాడుచున్న, నందగోపకుమారుని, యశోదా బాలసింహ మును, నీల మేఘశ్యాముని, ఎఱ్ఱని తామర వంటి కన్నులు కలవా నిని, సూర్యచంద్రనేత్రుని, అయిన నారాయణుని అర్థించి ప్ర అనే వాయిద్యమును కోరెదము. శ్రీకృష్ణుడవతరించుటచే దుఃఖజగతిలో కూడా అనందము ననుభవించు చున్న వారలారా! మేము పాలసంద్రంలో పరున్న వాని పాదములకు మంగళం పాడెదము. ఈ వ్రతాచరణ సమయంలో పాలు నేయి తినము. కంటికి కాటుక పెట్టము. కొప్పులో పూలనుముడువము. పెద్దల మార్గమునే అనుసరింతుము. జ్ఞానాది కులను ధన ధాన్యాదులతో సత్కరింతుము. బ్రహ్మచారులకు, సన్యాసులకు, భిక్ష నొసగుదుము. ఇలా పాశురాలు గోదాదేవి గానం చేస్తూ విల్లుపుత్తూరులోని కన్యకలను మేల్కొలుపుతూ నగర సంచారం చేసి చివరకి చెలికత్తెలతో ఆలయం చేరుకునేది. ప్రకృతిని చిత్తశుద్ధితో ప్రార్థిస్తే వానలు కురిసి, పంటలు పండి సుభిక్షంగా ఉంటుంది.



శ్రీకృష్ణుని పూవులతో పూజిస్తే పాపాలు నశిస్తాయి. తరువాత పది పాశురాలలో గోదాదేవి చెలికత్తెలతో కలసి ప్రకృతి అందాలను వర్ణించే అంశాలు. చెలికత్తెలను నిదుర లేపుతూ కృష్ణుని స్తుతిస్తూ పాడు పాశురగానం. తరువాత ఐదు పాశురాలు గోదాదేవి చెలికత్తెలతో కలసి చేసే దేవాలయ సందర్శన, భగవంతుని మేల్కొలుపుట ఉంటుంది. తరువాత తొమ్మిది పాశురాలు భగవద్విలాసాన్ని వర్ణిస్తాయి. చివరి పాశురంలో గోదాదేవి తాను విష్ణుచిత్తుని కుమార్తెనని, ఈ మూడు పదుల పాశురాలు తాను రచించి పాడినవని, ఎవరైతే వీటిని భక్తితో గానం చేస్తారో వారికి భగవత్కృప తప్పక కలుగునని ఉద్ఘాటిస్తుంది.

గోదాదేవి గోపిక గానే ముప్పైపాశురములను, 13వ సంవత్సరమునే రచించి పాడి, గోవిందుని మెప్పించినది. ఆఖరి దినము పాల సముద్రమును మధించి లక్ష్మీ మ్రదేవిని పొందినట్లే విష్ణువు, ఈ పాశురము పాడిన వారిని కటాక్షి ంచును.

వఙ్గక్కడల్ కడైన్ద మాధవనై కేశవనై
త్తిఙ్గల్ తిరుముగత్తు చ్చేయిళై యార్ శెన్టిఱైఞ్జ
అఙ్గపఱై, కొణ్ణవాత్తై, యణిపుదువై
పైఙ్గమల తట్టెరియన్, పట్టర్ పిరాన్ కోదైశొన్న
శఙ్గత్తమిళ మాలై ముప్పదుమ్ తప్పామే
ఇఙ్గిప్పరిశురై ప్పారీరణ్డు, మాల్వరైత్తోళ్
శెఙ్గణ్ తిరుముగత్తు, చ్చెల్వతిరుమాలాల్ ,
ఎఙ్గుమ్ తిరువరుళ్ పెత్తిన్బుఱువ రెమ్బావాయ్

ఓడలతో నిండియున్న క్షీ రసంద్రాన్ని మధించి, లక్ష్మీ మ్రదేవిని పొంది మాధవుడు, బ్రహ్మారుద్రాదులకు నిర్వాహకుని, ఆనాడు విలక్షణా భరణములు గల గోపికలు చేరి మంగళము పాడి, లోకుల కొరకు "పర"ను, తమ కొరకు భగవద్ధ్యానాన్ని కోరిరి, పందిరి కూడా. అట్లే విల్లిపుత్తూరులో అవతరించిన గోదాదేవి భట్టనాథపుత్రిక ద్రావిడ భాషల ముప్పది పాశురములను, మాలగా కూర్చినది. ఎవరీ ముప్పది పాశురములను, క్రమం తప్పక చదివెదరో, వారు గోపికలు, గోదాదేవి పొందిన ఫలమును పొందగలరు , అని పాశురముల భావఫలితము. ఆ తరువాత భూదేవి అవతారమైన గోదాదేవి, రంగనాథుని వివాహం చేసుకొనుటకు సుముఖత వ్యక్తం చేయగా, స్వామివారి ఆదేశానుసారం మానవకాంతైన గోదాదేవిని, విగ్రహరూపంలో వున్న విష్ణుమూర్తి రంగనాథునితో వివాహం జరిపించాడు విష్ణుచిత్తుడు. వివాహం జరిపించుకున్న గోదాదేవి రంగనాథునిలో లీనమవ్వటం చూసి విచారిస్తున్న విష్ణుచిత్తునకు జ్ఞానోపదేశం చేసి మాయనుండి ముక్తిని స్వామివారు ప్రసాదిస్తారు. వ్రతఫలముగా గోదాదేవి భోగిరోజు సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజున వైభవముగా రంగనాథునితో కల్యాణము జరిగెను. ఆనాటితో తిరుప్పావై ముప్పై పాశుర గానము పూర్తి కాబడెను. గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై నేటికి మన దేవాలయాలలో ధనుర్మాసం సూర్యుడు ధనుస్సురాశిలో ప్రవేశించినప్పటి నుండి సూర్యుడు మకరరాశిలో ప్రవేశించేంతవరకు సుమారు 30 రోజులు జరుపుతున్నారు. ఈ వ్రతము చేసిన కన్యలు మన హైందవ సంప్రదాయం పద్ధతిలో వరునితో పాణిగ్రహణం పొందవచ్చును. గోదాదేవి నిత్యం తాను ధరించిన మాల స్వామికి ధరింపచేసేది కనుక ఆముక్తమాల్యద కూడా పిలువబడుతోంది. నామాం తరము కోదై, చూడిక్కొడుత్త నాచ్చియారు, ఆండాళ్, ఆముక్త మాల్యద. ఈమె జన్మస్థలం శ్రీరంగం. ఆమె నల సంవత్సరం, కర్కాటక మాసం, పుబ్బా నక్షత్రము, ఆషాడ శుద్ధ చతుర్దశి రోజు సుమారు శ్రీ.శ. 776 భూదేవి అంశతో జన్మించినదని అంచనా. శుభం భూయాత్.

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

## తిరుప్పావై

**30వ పాశురము**



వంగక్కడల్ కడైంద మాదవనై
కేశవనై
తింగళ్ తిరుముగత్తు చ్చేయిళై
యార్ శెనిరైంజి,
అంగప్పఱై కొండవాత్తై:
యణిపుదువై
పైంగమల తణ్తెరియల్
పట్టర్పిరాన్ కోదై శొన్న
శంగ తమిళ్ మాలై ముప్పదుం
తప్పామే,
ఇంగు ఇప్పరిశురైప్పార్
ఈరిరండు మాల్వరైత్తోళ్
శెంగణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరు
మాలాల్,
ఎంగుం తిరువరుళ్ పెత్తు
ఇన్బురువ రెంపావాయ్

పాలసముద్రమును మధించగా వచ్చిన లక్ష్మీ మ్రదేవిని పొందిన మాధవుడు, బ్రహ్మరుదులను నియమించిన వాడు, చంద్రుని పోలిన ముఖముగలవాడు, అందమైన ఆభరణములు ధరించి గోపికలచే స్తుతించబడినవాడు అయిన కృష్ణుణ్ణి సర యసు సాధనమును లోకుల కొరకు, తమకు భగవత్ దాస్యము గోపికలు కోరుతున్నారు. శ్రీవిల్లి పుత్తూరులో కల విష్ణుచిత్తుడి కుమార్తె అయిన గోదా తామర పూలతో తయారైన పూలమాలలు ధరించి గోపికలను నమూ హములుగా అనుభవించిన ద్రవిడభాషలో వ్రాసిన ముప్పది పాశురములు క్రమము తప్పకుండా పాడిన నాలుగు భుజ ములు గలవాడు ఎర్రనైన వాత్సల్య పూర్వకమగు నేత్రములు కలవాడు ఐశ్వర్యముచే పూర్ణుడు అయిన శ్రీవల్లభుడగు నారాయణుడు మనపై కరుణజూపును. ఆనందము నిచ్చును. ఫలం : "శ్రీపతికటాక్షం"

## కొబ్బరి బురెలు



**కావలసిన పదార్థాలు:** బియ్యం రెండు కప్పులు, పచ్చికొబ్బరి: అర కప్పు, బెల్లం: ఒకటిన్నర కప్పు, నువ్వులు: పావు కప్పు, వంటసోడా: అర టీస్పూన్, యాలకుల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ:** ముందుగా బియ్యాన్ని బాగా కడిగి రోజంతా నాన బెట్టాలి. నీళ్లు వంపిన బియ్యాన్ని ఆరబెట్టి పిండి పట్టుకుని జల్లించాలి. మందపాటి గిన్నెలో బెల్లం ముదురుపాకం పట్టుకోవాలి. తర్వాత ఆ గిన్నెను దింపి యాలకుల పొడి, వంటసోడా, నువ్వులు, పచ్చికొబ్బరి వేసి కొద్దికొద్దిగా పిండి వేస్తూ బాగా కలపాలి. పిండి ఆరిపోకుండా మూతపెట్టి కొంచెం కొంచెం తీసుకుంటూ బూరెలు ఒత్తుకోవాలి. వాటిని వేడివేడి నూనెలో కాల్చుకుంటే నోరూరించే కొబ్బరి బూరెలు సిద్ధం.

## కళ్లారా నవ్వండి..



'నవ్వడం ఒక భోగం - నవ్వించడం ఒక యోగం - నవ్వలేకపోవడం ఒక రోగం' అన్నట్టుగానే నవ్వు.. ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. అనేక పరిశోధనల్లో ఈ విషయం వెల్లడైంది. తాజాగా, మనస్ఫూర్తిగా నవ్వడం వల్ల కళ్లకు ఎంతో మేలు జరుగుతుందని మరో అధ్యయనం తేల్చింది. 'డ్రై ఐస్'లాంటి కంటి సమస్యల నుంచి నవ్వు ఉపశమనం కలిగిస్తుందని బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ఓ కథనం ప్రచురితమైంది. బాగా నవ్వినప్పుడు కళ్ల నుంచి నీరుకారడం చూస్తుంటాం. అలా కళ్లలో చేరిన తడి వల్ల.. డ్రై ఐస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎక్కువగా నవ్వడం వల్ల.. శరీరంలో ఎండార్ఫిన్ల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది ఒత్తిడి స్థాయిలను తగ్గించి.. నాడీ వ్యవస్థ సమతుల్యతను కాపాడటంలో సాయపడుతుంది. ఇది కన్నీటి ఉత్పత్తిని పెంచుతుంది. మరోవిషయం ఏమిటంటే, నవ్వు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కళ్లకు కూడా రక్త ప్రసరణ ఎక్కువగా జరిగి.. దురద, మంట లాంటి ఇబ్బందులను దూరం చేస్తుందని అధ్యయనంలో తేలింది. ఇక 'డ్రై ఐస్ సిండ్రోమ్'ను తగ్గించడంలో లాఫింగ్ థెరపీ గొప్పగా పనిచేస్తుంది.

## సౌందర్యంలో నెయ్యి

**ఆహారంలోనే కాదు సౌందర్య సాధనలోనూ తరాల నుంచీ నెయ్యి భాగంగా ఉంది.** ముఖ్యంగా చలిదెబ్బ నుంచి చర్మాన్ని రక్షి ంచడంలో దీనికి పేరుంది. అందుకే ఇప్పుడు పేరెన్నికగన్న వివిధ సౌందర్యోత్పత్తుల సంస్థలు నెయ్యిని ఉపయోగించి రకరకాల ఉత్పత్తుల్ని మార్కెట్లోకి తీసుకువస్తున్నాయి. ఈ చలికాలం ఘీ బేస్డ్ బ్యూటీ ప్రొడక్ట్సే కొత్త ట్రెండ్!



పెదవులు మృదువుగా ఉండాలి. చర్మం మెరవాలి. జుట్టు నిగనిగలాడాలి. కాలం ఏదైనా చాలామంది రోజువారీకోరికలు ఇవి. వీటన్నిటి మీదా ఒక్కసారే దెబ్బ కొడుతుంది చలిపులి. ఎండావానా కాలాలతో పోలిస్తే చలికాలం ప్రభావం చర్మం మీద ఎక్కువగా కనిపిస్తుంది. దాన్నుంచి మేనిని కాపాడుకోవడం మేకపులి ఆటకన్నా కాస్త కష్టమే. అందుకే రక్షణ కవచం కోసం లేపనాలను ఆశ్రయిస్తాం. నూనెలతో పాటు నెయ్యినీ సరంజామాలో ఉంచుకుంటాం. అన్నిటికన్నా ఎక్కువగా లోషన్లూ, మాయిశ్చరైజర్లలాంటి రకరకాల సౌందర్య సాధనాలనూ వాడతాం. అయితే ఇన్నాళ్లూ పెట్రోలియం ఆధారితంగా ఉండే ఇలాంటి ఉత్పత్తులు ఇప్పుడు నెయ్యి మూల పదార్థంగా రూపొందుతున్నాయి. మనం అమితంగా విశ్వసించే నెయ్యి సుగుణాలన్నీ వీటిలోనూ ఉన్నాయంటూ ప్రకటనలు ఇస్తున్నాయి తయారీ

## సంక్రాంతి భోగి పండ్లు

**మకర సంక్రాంతి ముందు రోజు జరుపుకొనేదే భోగి పండుగ.** ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలీ ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. మకర సంక్రాంతి ముందు రోజు జరుపుకొనేదే భోగి పండుగ. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలీ ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది.



రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు. రేగు పండ్లకు బదరీఫలాలని పేరు. శివుణ్ని ప్రసన్నం చేసుకోవడానికి నర, నారాయణులు బదరికావనంలో తపస్సు చేస్తుండగా, వారి తలల మీద దేవతలు బదరీ ఫలాలను కురిపించారట. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగి పండ్లను పోసే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు. ఎరుపు రంగులో ఉండే రేగు పండ్లను సూర్యుడికి ప్రతీకగా భావిస్తారు. అలా ఆదిత్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని భోగిపండ్లు పోస్తారు.



## చిన్నారులకు పౌడర్ కాలమేదైనా..

చిన్నారుల స్నానం పూర్తయ్యిందంటే, వారి ఒంటినిండా పౌడర్ రాయాల్సిందే! దీనివల్ల చెమట పట్టకుండా ఉండండి, పిల్లలు ఎక్కువసేపు ఫ్రెష్గా ఉంటారనేది తల్లిదండ్రుల భావ! చెడువాసన దూరమై.. పిల్లల నుంచి సువాసన వస్తుందని కూడా చాలామంది నమ్మి! అయితే, సరైన జాగ్రత్తలు ఏ కాలంలోనైనా.. పిల్లలకు పౌడర్‌ను ఏదైనా గుడ్డపై పోసి, ఆ తర్వాతే పిల్లల ముఖానికి రాయాలి. ◆ పౌడర్ రాసేటప్పుడు అది పిల్లల కళ్లలోకి, నోటిలోకి, ముక్కులోకి వెళ్లకుండా చూసుకోవాలి.. ◆ స్నానం చేసిన వెంటనే.. పిల్లల చర్మానికి పౌడర్ వేయడం మంచిది కాదు. చర్మం పూర్తిగా తడారిన తర్వాతే పౌడర్ రాయాలి.



పూర్తిగానే వాడాలి. ◆ పౌడర్‌ను నేరుగా కాకుండా.. మొదట

◆ ఇక పిల్లల వ్యక్తిగత భాగాలకు పౌడర్ వేయడం చాలా ప్రమాదకరం. ఇలా చేయడం వల్ల పిల్లల్లో ఉంటారు, చికాకు లాంటి సమస్యలు కలుగుతాయి. అన్నిటికన్నా ముఖ్యంగా.. పిల్లల కోసం పౌడర్ను కొనేముందు, అది నాణ్యమైనదేనని నిర్ధారించుకోవాలి. వైద్యులు సూచించిన వస్తువులను కొనుగోలు చేయడం మంచిది.

## రేగుపండుతో లాభాల మెండు

**చిన్నచిన్నగా ఉండే రేగుపండ్లు.. శరీరానికి గొప్ప మేలు చేస్తాయి. శీతాకాలంలో ఎదురయ్యే అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. రోగనిరోధకశక్తి పెంచడంతోపాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.**

మనిషి శరీరానికి కావాల్సిన 24 రకాల అమైనో ఆమ్లాలలో.. 18 రకాలు రేగుపండ్లలోనే లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇవి అనేక ఆరోగ్య సమస్యల నుంచి గట్టెక్కిస్తాయని చెబుతున్నారు.

రేగుపండ్లలో విటమిన్‌సి పుష్కలంగా దొరుకుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను మెరుగు పరుస్తుంది. తెల్ల రక్తకణాల ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా.. చలికాలంలో వేధించే జలుబు, దగ్గుతోపాటు ఫ్లూ, ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని అందిస్తుంది.

ఇక చలికాలంలో ఎక్కువగా వేధించే కీళ్లనొప్పుల నుంచీ.. రేగుపండ్లు ఉపశమనం కలిగిస్తాయి. ఎండ బెట్టిన రేగు పండ్లలో కాల్షియం, భాస్వరం ఎక్కువగా లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా ఉంచడంలో సాయపడతాయి. ఎముకల్ని బలహీనపరిచే ఆర్థరైటిస్ సమస్యతో బాధపడేవారికి.. ఈపండ్లు మంచి ఎంపిక.

వీటిలో లభించే ఫ్లేవనా యిడ్స్, పాలిఫెనాల్స్ లాంటి యాంటి ఆక్సిడెంట్లు.. ఫ్రీరాడికల్స్ నుంచి రక్షి స్తాయి. శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. చిన్న రేగుపండ్లలో పొటాషియం, భాస్వరం, మాంగనీస్, ఐరన్, జింక్ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి.

రేగుపండ్ల తొక్కలో కాలేయానికి మేలుచేసే సుగుణాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే.. కాలేయం పనితీరు మెరుగుపడుతుందని పరిశోధనల్లో తేలింది కూడా.

రేగుపండ్లలో అధికంగా లభించే ఫైబర్.. జీర్ణాశయం గోడల్ని సంరక్షి స్తుంది. హానికర బ్యాక్టీరియాతోపాటు అల్సర్ల నుంచీ కాపాడుతుంది. సహజ ప్రొబయోటిక్‌గా పనిచేసి.. పొట్టలో మంచి బ్యాక్టీరియా పెరిగేలా చూస్తుంది. కడుపులో మంటను తగ్గిస్తుంది.

ఆకలిని నియంత్రించడంలో రేగుపండ్లు సమర్థంగా పనిచేస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు వీటిని తమ డైట్‌లో చేర్చుకుంటే



## రంగవల్లి





**- సంతోషి**
**మనికొండ**

**9 చుక్కలు**
**3 వరుసలు**
**ఇటు అటు వదిలి**
**3 వరకు**






**- సి.హెచ్. ఇందుసాయి**
**పూళ్ళూరుపేట**
**నెల్లూరు జిల్లా**

**12 చుక్కలు**
**2 వరుసలు 2 వరకు సరి చుక్కలు**

**25 చుక్కలు**
**5 వరుసలు**
**ఇటు అటు వదిలి**
**5 వరకు**





**- సాయిశరణ్య, కెఆర్ ఆర్ హిల్స్ , హైద్రాబాద్**

# అనంతపురంలో 'డాకు మహారాజ్' సక్సెస్ మీట్



'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి వరుస ఘన విజయాల తరువాత గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మరో వైవిధ్యభరితమైన చిత్రం 'డాకు మహారాజ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. భారీ అంచనాలతో థియేటర్లలో అడుగుపెట్టిన ఈ చిత్రానికి మొదటి షో నుంచే ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. బాలకృష్ణను దర్శకుడు బాబీ కొత్తగా చూపించారని, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా సినిమాని రూపొందించారని, ముఖ్యంగా విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని అంటున్నారు. 'డాకు మహారాజ్' సినిమాకి వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం.. అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది.

దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, రెండేళ్ళ క్రితం ఒక ఆలోచనతో ఈ ప్రయాణం, ఈ సంక్రాంతి కానుకగా మీ ముందుకు వచ్చింది. బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వాలని టీమ్ అందరం ఎంతో కష్టపడ్డాము. బాలకృష్ణ కెరీర్‌లో గొప్ప సినిమాల్లో ఒకటిగా 'డాకు మహారాజ్' నిలుస్తుందని గతంలో ఒక ప్రెస్ మీట్ సందర్భంగా నాగవంశీ అన్నారు. ఆయన ఈ సినిమాని ఎంతో నమ్మారు. వంశీ నమ్మకం నిజమై ఇప్పుడు ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. తమన్ కావచ్చు, విజయ్ కార్తీక్ కావచ్చు.. అద్భుతమైన టీమ్ వల్లే ఈ అవుట్ పుట్ వచ్చిందని చెప్పవచ్చు. తమన్ సంగీతం సినిమాకి మెయిన్ పిల్లర్లలో ఒకటిగా నిలిచింది. అలాగే విజయ్ కార్తీక్ విజువల్స్ గురించి అందరూ గొప్పగా మాట్లాడుకుంటున్నారు. బాలకృష్ణకి వీరాభిమాని అయిన నాగవంశీ ఒక గొప్ప సినిమాని తీయాలనే ఉద్దేశంతో నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చారు. ప్రేక్షకులు థియేటర్‌లో సినిమా చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. మనం మనసు పెట్టి సినిమా తీస్తే, తెలుగు ప్రేక్షకులు దానిని గుండెల్లోకి తీసుకుంటారని మరోసారి రుజువైంది. సినిమాకి వస్తున్న స్పందన పట్ల బాలకృష్ణ చాలా హ్యాపీగా ఉన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చి, ఫ్రీడమ్ ఇచ్చి, అడిగినవన్నీ సమకూర్చి, ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మించిన నాగవంశీ మరోసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, తిరుమల ఘటన నేపథ్యంలో అనంతపురంలో తలపెట్టిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రద్దు చేశాము. అందుకే ఈ వారంలో సక్సెస్ మీట్‌ను అనంతపురంలో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. అన్ని వర్గాలనుంచి, అన్ని ప్రాంతాల నుంచి సినిమాకి పాజిటివ్ టాక్ వస్తోంది. సినిమా పట్ల బాలకృష్ణ అభిమానులు చాలాసంతోషంగా ఉన్నారు. సాధారణ ప్రేక్షకులుకూడా సినిమాని ఎంజాయ్ చేస్తున్నారు. పండగ సీజన్ కూడా కావడంతో ఈ సినిమా భారీ వసూళ్ల రాబడుతుందనే నమ్మకం ఉంది.అన్నారు. కథానాయిక ప్రగ్యా జైస్వాల్ మాట్లాడుతూ, "ఇది నాకు చాలా ప్రత్యేకమైన, ఎప్పటికీ మరచిపోలేని పుట్టినరోజు. నా పుట్టినరోజు నాడు విడుదలైన డాకు మహారాజ్ చిత్రా నికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఇంత మంచి సినిమాలో భాగం కావడం గౌర వంగా భావిస్తున్నాను. నాకు అవకాశమిచ్చిన దర్శక నిర్మాతలకు, చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. అందరూ కుటుంబంతో కలిసి థియేటర్లలో ఈ సినిమా చూసి ఎంజాయ్ చేయండి. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు." అన్నారు.

కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ, "ఈ సంక్రాంతి మాకు మరచిపోలేని బహుమతి ఇచ్చింది. టీమ్ అంతా ఎంతో సంతోషంగా ఉన్నాము. ప్రేక్షకులతో కలిసి ఈ సినిమా చూశాము. ఇప్పటి వరకు నేను ఇలాంటి ఎక్స్ పీరియన్స్ చూడలేదు. ముఖ్యంగా బాలయ్య బాబు అభిమానులకు ధన్యవాదాలు. సినిమాని అందరూ ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఈరోజు నా జీవితంలో చాలా ప్రత్యేకమైన రోజు. దీనికి కారణమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.' ' అన్నారు.

నటి ఊర్వశి రౌతేలా మాట్లాడుతూ, సినిమాకి బ్లాక్ బస్టర్ టాక్ వస్తున్న సందర్భంగా దర్శకుడు బాబీకి, టీమ్ అందరికీ కంగ్రాట్స్. ఈ సినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చిన బాబీకి థాంక్స్. నాగవంశీ ఫైర్ బ్రాండ్ ప్రొడ్యూసర్. లెజెండరీ బాలకృష్ణతో పని చేయడం అనేది వరల్డ్ క్లాస్ ఎక్స్ పీరియన్స్ అన్నారు. ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ మాట్లాడుతూ, "డాకు మహారాజ్" సినిమాకి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. నన్ను ఈ సినిమాలో భాగం చేసిన దర్శకుడు బాబీకి, నిర్మాత నాగవంశీకి ధన్యవాదాలు. బాలకృష్ణ , బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా వంటి భారీ తారాగణం ఉన్న ఈ చిత్రానికి పని చేయడం అనేది ఒక మంచి అనుభూతి అన్నారు.

# ఇండియాలో మొట్టమొదటి డాల్బీ సర్టిఫైడ్ పోస్ట్‌ప్రొడక్షన్ ఫెసిలిటీ లాంచ్



ఐకానిక్ అన్నపూర్ణ స్టూడియోస్ 'సినిమా హోమ్ కోసం' భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ సర్టిఫైడ్ పోస్ట్‌ప్రొడక్షన్ ఫెసిలిటీ ప్రారంభించడం ద్వారా మళ్ళీ చరిత్ర సృష్టించింది, దీనిని దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి, అన్నపూర్ణ స్టూడియోస్ వైస్ ఛైర్మన్, అగ్ర హీరో నాగార్జున అక్కినేని సమక్షంలో లాంచ్ చేశారు. డాల్బీతో కలిసి ప్రారంభించబడిన ఈ అత్యాధునిక సౌకర్యం, భారతీయ చలనచిత్ర నిర్మాణం ఆడియోవిజువల్ ప్రమాణాలను రీడిఫైన్ చేయడం, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా సినిమా ఎక్స్‌పీరియన్స్ అందించే లక్ష్యంగా పెట్టుకుంది.

అకాడమీ అవార్డు గెలుచుకున్న రాజమౌళి ఆర్ఆర్ఆర్ స్పెషల్ ఫుటేజ్ కూడా ఈ గ్రాండ్ ఈవెంట్‌లో ప్రదర్శించారు డాల్బీ సినిమాలో విడుదలైన మొట్టమొదటి భారతీయ చిత్రం, ఇది భారతీయ చలనచిత్ర పరిశ్రమకు ఒక మైలురాయి క్షణంగా మారింది.

దర్శకధీరుడు రాజమౌళి మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ సమయంలో మేము సినిమాను డాల్బీ విజన్‌లో గ్రేడ్ చేయాలనుకున్నప్పుడు, మేము జర్మనీ వరకు ప్రయాణించాల్సి వచ్చింది. మన దేశంలోనే డాల్బీ విజన్‌లో నా సినిమాను ఎక్స్‌పీరియన్స్ చేయలేకపోవడం కొంచెం నిరుత్సాహపరిచింది. కానీ ఈరోజు, అన్నపూర్ణ స్టూడియోస్‌లో డాల్బీ విజన్ గ్రేడింగ్ సౌకర్యాన్ని చూసి నేను చాలా థ్రిల్ అయ్యాను. నా తదుపరి సినిమా విడుదలయ్యే సమయానికి, భారతదేశం అంతటా మల్టీ డాల్బీ సినిమా ఉంటుంది అనేది మరింత గొప్ప విషయం. డాల్బీ విజన్‌లో సినిమా చూడటం పూర్తిగా భిన్నమైన అనుభవం స్పష్టత, ప్రతి ఫ్రేమ్‌లోని సూక్ష్మ నైపుణ్యాలను పెంచే విధానం కథను పూర్తిగా కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. ప్రేక్షకులు దానిని ఎక్స్ పీరియన్స్ చేయడం థ్రిల్లింగ్‌గా వుంది అన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ వైస్ ఛైర్మన్ అగ్ర హీరో నాగార్జున అక్కినేని, భారతీయ సినిమా ఆవిష్కరణలలో స్టూడియో ఎలా ముందంజలో ఉందో చెప్పారు. "వర్చువల్ ప్రొడక్షన్‌లో అగ్రగామిగా ఉండటం నుండి దేశంలో మొట్టమొదటి డాల్బీ సర్టిఫైడ్ పోస్ట్‌ప్రొడక్షన్ ఫెసిలిటీ ఫర్ సినిమా హోమ్‌ను ఏర్పాటు చేయడం వరకు, భారతీయ సినిమాలను మ్యాప్‌లో ఉంచడమే మా ప్రయత్నం. అన్నపూర్ణ స్టూడియోస్ 50వ సంవత్సరాన్ని జరుపుకుంటున్న సందర్భంగా, డాల్బీతో ఈ సహకారం గొప్ప దార్శనికతకు నిదర్శనం. అన్నపూర్ణలో చేంజ్ ఇన్నోవేషన్ స్వీకరించడం మా లెగసీ, ఇది ఆ ప్రయాణంలో మరో ముందడుగు అన్నారు.

అన్నపూర్ణ స్టూడియోస్ ఇడి సుప్రియా యార్లగడ్డ ఈ మైలురాయి ప్రాముఖ్యతను చెప్పారు. సినిమా హోమ్ కోసం డాల్బీ సర్టిఫైడ్ పోస్ట్‌ప్రొడక్షన్ ఫెసిలిటీతో, భారతదేశంలో సినిమాల క్రియేషన్ ఎక్స్‌పీరియన్స్‌ని పునర్నిర్వచించే గేమ్‌ఛేంజింగ్ టెక్నాలజీని మేము పరిచయం చేస్తున్నాము. ఫిల్మ్ మేకర్స్ తమ కథలను అద్భుతమైన ప్రభావంతో చెప్పడానికి మేము సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో డాల్బీ విజన్, డాల్బీ అట్మాస్‌లో స్పెషల్ కంటెంట్, నుంచి సీన్స్ ప్రదర్శించారు, ఇది ఇవి ఫెసిలిటీ ఫీచర్స్‌ని హైలైట్ చేశాయి

# 'కరణం గారి వీధి' పోస్టర్ విడుదల



కిట్టు తాటికొండ, కష్మీరా,రోహిత్, వైశాలి, సునీల్ రావినూతల, శ్రీ గోపి చంద్ కొండ నటిస్తున్న సినిమా 'కరణం గారి వీధి'. ఈ చిత్రాన్ని సౌత్ బ్లాక్ బస్టర్ క్రియేషన్స్ బ్యానర్‌పై అడవి అశోక్ నిర్మిస్తున్నారు. దర్శకద్వయం హేమంత్, ప్రశాంత్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే కంప్లీట్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. త్వరలోనే గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో 'కరణం గారి వీధి సినిమా' పోస్టర్ ను ప్రముఖ నటులు మురళీమోహన్ చేతుల మీదుగా నేడు రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ, 'కరణం గారి వీధి సినిమా' పోస్టర్ నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఈ టీమ్ కూడా మంచి ప్రయత్నం చేసి ఉంటారని ఆశిస్తున్నాను. 'కరణం గారి వీధి సినిమా' సక్సెస్ అయి మొత్తం టీమ్‌కు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. నిర్మాత అడవి అశోక్ మాట్లాడుతూ , మా 'కరణం గారి వీధి సినిమా' ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్‌చేసిన మురళీమోహన్‌కి థ్యాంక్స్. ప్రేక్షకులు కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది. త్వరలోనే సినిమాను థియేటర్స్ లోకి తీసుకొస్తాం. అన్నారు.దర్శకుడు హేమంత్ మాట్లాడుతూ, పల్లెటూరి నేపథ్యంగా సాగే కంప్లీట్ ఎంటర్ టైనింగ్ మూవీ ఇది. మనం నిజ జీవితంలో చూసే వాస్తవిక ఘటనలు ఉంటాయి. 'కరణం గారి వీధి సినిమా'ను అందరికీ నచ్చేలా రూపొందిస్తున్నాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్లాన్ చేసి మీ ముందుకు చిత్రాన్ని తీసుకొస్తాం. అన్నారు.

# 'రామాయణ: ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్' సినిమా ట్రైలర్ విడుదల




రామాయణ: ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ సినిమా ట్రైలర్ భారీ అంచనాల నడుమ ఈ రోజు విడుదలైంది. భారత దేశంలో రామాయణ కథ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వాల్మీకీ రామాయణం గురించి అనేక సినిమాలు వచ్చినా, ఇది ప్రత్యేకం అని చెప్పుకోవచ్చు. నేడు విడుదలైన ట్రైలర్‌లో, విజువల్స్ చాలా బాగున్నాయి. యుద్ధం సన్నివేశాలు చూస్తే, ఆ రోజుల్లో అయోధ్యలో జరిగిన ఘట్టాలన్నీ మన కళ్ళ ముందు కనిపిస్తూ ఉంటాయి. ఈ ట్రైలర్ లో చూపించిన అయోధ్య, మిథిలా నగరాలూ, పంచవటి అడవి ప్రాంతం, సీతారాములు అరణ్యవాసం చేసిన ప్రదేశాలు మొదలగునవి అన్నీ సహజంగా ఉన్నాయి. జపనీస్ యానిమేస్టైల్‌లో ఈ ట్రైలర్‌ని రూపొందిం చడం జరిగింది. యుగో సాకో, కోయిచి ససకి, రామ్‌మోహన్‌లు అందరూ కలిసి ఈ సినిమాని మన ముందుకు తీసుకొస్తున్నారు. దాదాపుగా 450 ఆర్టిస్టు, ఒక లక్ష మంది హ్యాండ్ డ్రాన్ సేల్స్ ద్వారా ఈ విజువల్ మాస్టర్ పీస్ ని రూపొందించారు.ఈ సినిమా భారత దేశంలోని గొప్ప కథని ట్రిబ్యూట్ లాగా భావిస్తున్నాం అని మోక్ష మోడిగిలి తెలిపారు.ఈ సినిమాకి నిర్మాతగా పని చేసిన అర్జున్ అగర్వాల్, ఇండియన్ హెరిటేజ్‌ని గొప్పగా సెలబ్రేట్ చేసుకొనే విధంగా ఈ రామాయణం సినిమాని రూపొందించాం. కచ్చితంగా థియేటర్స్‌లో ఈ సినిమాని అందరూ ఎంజాయ్ చేస్తారు.అని చెప్పాడు. స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ కూడా ఈ ప్రాజెక్ట్‌తో అసోసియేట్ అయ్యి ఉన్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ రాయణం కథ ఎంతో మంది భారతీయుల్ని కదిలించింది. కచ్చితంగా ఇంతకు మునుపెన్నడూ చూడని విధంగా ఈ సినిమాని చేసాం అన్నారు.




# అవకాశాలు పెరిగిన మృణాళిని రవి..



ఈ అమ్మడు 2019లో విడుదలైన సూపర్ డీలక్స్ సినిమా ద్వారా సినీరంగం లోకి అడుగు పెట్టింది. ఆతర్వాత వరుస ఆఫర్స్ అందుకుంది. మొదట్లో మృణాళిని రవి సోషల్ మీడియాలో డబ్‌స్మాష్‌తో వీడియోలు చేస్తూ పాపులర్ అయ్యింది. ఆ వీడియోలు చూసిన త్యాగరాజన్ కుమార్ రాజా ఆమెకు సూపర్ డీలక్స్ సినిమాలో నటించే అవకాశం కల్పించాడు. అలా హీరోయిన్‌గామారింది మృణాళిని రవి. ఆ తర్వాత వరుసగా హీరోయిన్‌గా అవకాశాలు అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది మృణాళిని రవి. వరుణ్ తేజ్ నటించిన గద్దల కొండ గణేష్ సినిమాతో పరిచయం అయ్యింది. గద్దల కొండ గణేష్ సినిమాలో బుజ్జమ్మ పాత్రలో తన క్యూట్ పర్ఫామెన్స్‌తో కవ్వించింది మృణాళిని రవి.ఇక ఈ అమ్మడు ఇప్పుడు సోషల్ మీడియాతో ఫుల్ బిజీగా గడిపేస్తుంది.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రతి ఫ్యామిలీ రిలేట్ చేసుకునే సినిమా: డైరెక్టర్ అనిల్ రావిపూడి



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్యరాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.

**'సంక్రాంతికి వస్తున్నాం' టైటిల్ సజెషన్ ఎవరిది?సంక్రాంతికి రేసులోకి రావడానికే ఈ టైటిల్ అనుకున్నారా?**

కథ అనుకున్నప్పుడు ఫెస్టివల్ ఫిల్మ్ అనుకోని స్టార్ట్ చేశాం. వెంకటేష్‌తో చేసిన ఎఫ్2 పొంగల్‌కి వచ్చి పెద్ద విజయం సాధించింది. ఎఫ్3 కూడా పొంగల్‌కి రావాల్సింది కానీ మిస్ అయ్యింది. ఈసారి చేసే ని ని వ నా ఎ లా గ్గై నా పొంగల్‌కి తీసుకొస్తే బావుటుం దని సినిమా ఓపెనింగ్ అప్పుడే సంక్రాంతికి రావాలని అనుకున్నాం. కానీ అప్పుడు అనౌన్స్ చేయలేదు. ఈ కథ ఒక రేస్క్యూ ఆపరేషన్‌కి సంబధించింది. సెకండ్ హాఫ్‌లో నాలుగు రోజులు జర్నీ సంక్రాంతికి ముందు ల్యాండ్ అవుతుంది. కథ అనుకున్నప్పుడే 'సంక్రాంతికి వస్తున్నాం' టైటిల్‌కి ఫిక్స్ అయ్యాం.

**మీరు చేసిన ప్రమోషన్స్ చాలా వైరల్ అయ్యాయి. సినిమా ప్రమోషన్స్‌లో చాలా యాక్టివ్‌గా ఉండటానికి కారణం?**

కోవిడ్ తర్వాత సినిమా సినారియో మారిపోయింది. మంచి కథ రాసి గొప్పగా తీయగానే సరిపోదు. థియేటర్స్‌కి జనాలు రాకపోతే సినిమాకి రీచ్ వుండదు. ఇప్పుడు ఆడియన్స్ బాగా సెలెక్టివ్ అయిపోయారు. మన సినిమావారి అటెన్షన్‌ని గ్రాబ్ చేస్తేనే ఓపెనింగ్స్ తెచ్చుకోగాలమని నా అభిప్రాయం.

**రమణగోగుల గారితో పాడించాలనే ఆలోచన ఎవరిది?**

భీమ్స్ ఇచ్చిన గోదారి గట్టు ట్యూన్ వినగానే ఒక పెక్యులర్ వాయిస్‌తో పాడిస్తే బావుంటుదని అనుకుని రమణ గోగులని ఫస్ట్ ఆప్షన్‌గా ఎంచుకున్నాం. భీమ్స్ ఆయన్ని సంప్రదించి పాడించారు. రమణ గోగుల గారు కూడా తన మార్క్‌ని యాడ్ చేశారు.

**ఐశ్వర్య రాజేష్‌ని ఆడిషన్ చేసి తీసుకోవడానికి కారణం?**

భాగ్యం క్యారెక్టర్ చాలా స్పెషల్. వెరీ ఎడ్జ్‌లోనడిచేది. చాలా కేర్ తీసుకొని చేయాల్సిన క్యారెక్టర్. ఐశ్వర్య బెస్ట్ పెర్ఫార్మర్. అయితే తను గోదారి యాస ఎలా పలుకుతుంది? ఆ క్యారెక్టర్‌లో తన బాడీ లాంగ్వేజ్ ఎలా వుంటుందో తెలుసుకోవడానికి చిన్న ఆడిషన్‌లా చేశాం. భాగ్యం చాలా మంచి క్యారెక్టర్. ఐశ్వర్యకి మంచి పేరు వస్తుంది. మీనాక్షి కూడా చాల క్రమశిక్షణ గల నటి. తనకి మంచి టైం సెన్స్ వుంది.

**భీమ్స్‌తో వర్క్ చేయడం గురించి?-**

భీమ్స్‌తో పని చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. పటాస్ సమయంలో తనతో ఐదు పాటలు రెడీ చేయించాను. కానీ అదికుదరలేదు. మళ్లీ ఈసినిమాతో తనతో పని చేయడం హ్యాపీగా వుంది.అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. బిజిఎం వండర్ ఫుల్‌గా వుంటుంది.

**ఎఫ్2 నుంచి 'సంక్రాంతికి వస్తున్నాం' వరకూ వెంకటేష్‌తో జర్నీ ఎలా వుంది?**

ఎఫ్ 2, ఎఫ్3 కంటే 'సంక్రాంతికి వస్తున్నాం'తో మా బాండింగ్ డబుల్ అయ్యింది. ఈ సినిమాతో బెస్ట్ బడ్డీస్ అయిపోయాం. చాలా క్లోజ్ అయ్యాం. ఈ సినిమాతో వెంకటేష్‌తో ఒక డిఫరెంట్ జోనర్ ట్రై చేశాను. ఎంటర్ టైన్మెంట్‌తో పాటు క్రైమ్ రెస్క్యూ ఎడ్వెంచర్‌లా వుంటుంది. సెకండ్ హాఫ్ డిఫరెంట్ జోనర్‌లో వుంటుంది.

**సంక్రాంతికి వస్తున్నాం యూఎస్పీ ఏమిటి?**

ఈ సినిమా యూఎస్పీ ఇప్పటికే ఆడియన్స్‌కి రీచ్ చేయగలిగాం. సినిమాని చూడటానికి ఆడియన్స్ ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు. ఒక భార్య, మాజీ ప్రేయసి మధ్య నలిగే ఓ భర్త పాత్ర. ప్రతి ఫ్యామిలీ రిలేట్ చేసుకునే సినిమా ఇది. అద్భుతమైన సాంగ్ వున్నాయి. సినిమాలో చూడటానికి ఎంగేజింగ్‌కంటెంట్‌వుందని ఫిక్స్ అయ్యారు, థియేటర్స్‌కివచ్చాక అద్భుతంగా నచ్చితే సినిమా బ్లాక్ బస్టర్. సినిమాకి వచ్చిన ఆడియన్స్ హ్యాపీగా నవ్వుకొని వెళ్లారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఎక్స్ ట్రార్డినరీగా ఉంటుంది: వెంకటేష్



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావి పూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా 'సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ వేడుకలో విక్టరీ వెంకటేష్ లైవ్‌లో బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ పాడటం అందరినీ ఉర్రూతలూగించింది.

బ్లాక్ బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, నేను హీరోలా కాకుండా ప్రొడ్యూసర్‌లా ఆలోచిస్తాను. ఇది వండర్ ఫుల్ జర్నీ. 'సంక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న వస్తోంది. అనిల్ వండర్ ఫుల్ స్క్రిప్ట్‌తో వచ్చారు. తప్పకుండా మీ అందరికీ బాగా నచ్చుతుంది. సినిమా ఎక్స్ ట్రార్డినరీగా వచ్చింది. నిర్మాతలు చాలా హ్యాపీగా వున్నారు. మీరంతా ఫ్యామిలీతో రావాలి. మామూలుగా వుండదు చాలా ఎంజాయ్ చేస్తారు. అనిల్ ప్రతి సీన్ అద్భుతంగా తీశాడు. ఐశ్వర్య, మీనాక్షి థాంక్ యూ. చాలా చక్కగా పెర్ఫార్మ్ చేశారు. దిల్‌రాజు అద్భుతమైన సినిమాలు ఇచ్చారు. ఈ సినిమా కూడా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. భీమ్స్ ద్భుతమైన మ్యూజిక్ ఇచ్చి సినిమాకి హైప్ తీసుకొచ్చారు.మా జర్నీని మ్యూజిక్ తర్వాత నెక్స్ లెవల్‌కి తీసుకెళ్ళింది మా ప్రమోషనల్ టీం.'సంక్రాంతికి వస్తున్నాం' మీరంతా కొత్తగా ఫీలయ్యే కామెడీ. చాలా డిఫరెంట్ ఎలిమెంట్స్ ప్రయత్నించాను.ఏడు సినిమాలని హిట్ చేసి నాకు ఎనర్జీ ఇచ్చిన ఆడియన్స్‌కి కృతజ్ఞతలు. ఎనిమిదో సినిమా వస్తోంది. నాకు ఎంతో ఎనర్జీ ఇచ్చిన వెంకటేష్‌కి థాంక్ యూ. ఫ్యామిలీతో కలసి ఈ సినిమా చూడండి. జనవరి 14 డోంట్ మిస్ ఇట్ అన్నారు.

హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, సినిమా మ్యూజికల్ ట్రీట్ లా వుంటుంది. భీమ్స్ గొప్ప మ్యూజిక్ ఇచ్చారు. ఐశ్వర్యకి థాంక్. దిల్ రాజుకి శిరీష్ థాంక్. వెంకటేష్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.తప్పకుండా అందరూ సంక్రాంతి వస్తున్నాం చూడండి అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ..వెంకటేష్‌తో ఫస్ట్ టైం కలిసి పని చేయడం హ్యాపీగా వుంది. ఇందులో పాటలు రాసిన లిరిక్ రైటర్స్‌కి సింగర్స్ అందరికీ థాంక్ యూ. ఈ సినిమా క్రెడిట్ అనిల్ గారిది. దిల్ రాజు సపోర్ట్ ని మర్చిపోలేను. వారి బ్యానర్‌లో పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా మ్యూజికల్ గా వుంటుంది. సినిమా మీ అందరినీ అలరిస్తుంది అన్నారు.

హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, తెలుగులో మంచి క్యారెక్టర్ పడితే బావుండని అమ్మ చెప్పేది. ఈ సినిమాతో ఆ అద్భుతమైన క్యారెక్టర్ వచ్చింది. దిల్ రాజు బ్యానర్‌లో చేయడం చాలా ఆనందంగా వుంది. అన్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ. అడ్వాన్స్ సంక్రాంతి శుభాకాంక్షలు. అనిల్ సినిమాని చాలా హెల్తీ అందరూ ఎంజాయ్ చేసేలా తీర్చిదిద్దారు. బ్లాక్ బస్టర్ ఆన్ ది వే. వెంకటేష్ టీం అంతా మాకు ఎలాంటి బర్డెన్ లేకుండా సినిమాని తీసిపెట్టారు. ప్రేక్షకులు సినిమాని పెద్ద సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను. థాంక్ యూ అన్నారు.

13-1pg10exHB.qxd OK:13-1pg10exHB.qxd 1/1/02 6:51 AM Page 1





## వరల్డ్ బ్యాడ్మింటన్.. సెమీస్‌లో భారత్ స్టార్ జోడీ ఓటమి

**ఢిల్లీ:** కొత్త ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించాలనుకున్న భారతబ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయి రాజ్-చిరాగ్ శెట్టికి నిరాశ ఎదురైంది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో సాత్విక్-చిరాగ్ జంట సెమీ ఫైనల్లో పరాజయం పాలైంది. కౌలాలంపూర్‌లో జరిగిన సెమీ ఫైనల్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 10-21, 15-21తో దక్షిణా కొరియాకు చెందిన కిమ్ వన్ హో-సియో సెయంగ్ జే జోడీ చేతిలో ఓడింది. 40 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాత్విక్, మహా రాష్ట్రప్లేయర్ చిరాగ్‌స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేక పోయారు. గత ఏడాది ఈ టోర్నీలో ఫైనల్‌కు చేరిన భారతషట్లర్లు ఈసారి సెమీస్‌తోనే ఇంటిదారి పట్టారు.



## హాకీ ఇండియా లీగ్‌లో.. హైదరాబాద్ తూఫాన్స్ గెలుపు

**ఢిల్లీ:**హాకీఇండియా లీగ్‌లోహైదరాబాద్ తూఫాన్స్ జట్టు మూడో విజయం ఖాతాలో వేసుకుంది. రూర్కెలాలో హోరాహోరీగా సాగినపోరులో హైదరాబాద్ తూఫాన్స్ షూటౌట్లో సూర్మా హాకీ క్లబ్‌పై విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు 1-1తో సమంగా నిల వగా, విజేతను నిర్ణయించేందుకు నిర్వహించిన షూటౌ ట్లో 4-3 గోల్స్ తేడాతో హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తర ఫున అమన్‌దీప్ లక్రా (40వ నిమిషంలో) గోల్ సాధిం చగా, సూర్మా హాకీ క్లబ్ తరఫున నికోలస్ డెల్లా (8వ నిముషంలో) ఏకైక గోల్ కొట్టాడు.

ఆట ఆరంభంలోనే సూర్మా క్లబ్ గోల్ సాధించి ఆధిక్యంలోకి వెళ్లగా, మూడో క్వార్టర్లో హైదరాబాద్ జట్టు స్కోరు సమం చేసింది. దీంతో షూటౌట్ అనివార్యమైంది. తాజా సీజన్లో 5 మ్యాచ్‌లాడి 3 విజయాలు, 2 పరాజయాలు మూటగట్టుకున యూపీ రుద్రాస్ తరఫున ఫ్లోరిస్ (30వ నిమిషంలో), కాన్ రసెల్ (43వ నిముషంలో), టంగ్యూ కసిన్స్ (54వ నిముషంలో) తలా ఒక గోల్ కొట్టగా, ఢిల్లీ జట్టు తరఫున జాక్ వెటన్ (29వ నిముషంలో) ఏకైక గోల్ సాధించాడు.

## ఇంగ్లండ్‌తో టి20 సిరీస్‌కు.. టీమిండియా ఖరారు

**ఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో ఈ నెల 22 నుంచి తో జరగనున్న టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ఎంపిక చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ నాయకత్వంలో, 15మంది సభ్యులతో కూడిన జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టులో సెలక్టర్లు షమీకి చోటు కల్పించారు. దీంతో సీనియర్ పేసర్ మహ్మద్ షమీ జాతీయ జట్టులోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. 2023 వరల్డ్ కప్‌లో గాయపడ్డ షమీ, ఆ తర్వాత టీమ్‌ఇండియాకు దూరమయ్యాడు. కొంత కాలం నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఏ)లో కోలుకున్నప్పటికీ పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించనందున సెలక్టర్లు ఎంపిక చేయలేదు. ఇక ఇటీవల కాలంలో షమీ సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హరారే టోర్నీల్లో రాణించి సెలక్టర్ల దృష్టిలో పడ్డాడు. దీంతో షమీ ఎదురు చూపులకు ఎండ్ కార్డ్ పడింది. కాగా, దాదాపు 14 నెలల తర్వాత షమీ ఈ సిరీస్‌తో టీమ్‌ఇండియా తరఫున బరిలోకి దిగనున్నాడు. కాగా యంగ్ ప్లేయర్ ఇషాన్ కిషన్‌కు మళ్లీ నిరాశే మిగిలింది. ఈ సిరీస్‌తో అయినా టీమ్‌ఇండియాలో రీ ఎంట్రీ ఇస్తాడని అనుకున్నా సెలక్టర్లు అతడికి మొండిచేయి చూపారు. 2023 డిసెంబర్‌లో ఇషాన్ కిషన్ టీమ్‌ఇండియా తరఫున ఆఖరి మ్యాచ్ ఆడాడు. ఇక 2025 ఐపీఎల్‌కు గాను అతడిని సన్ రైజర్స్ హైదరాబాద్ వేలంలో రూ.11.40 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే స్టార్ ప్లేయర్ రిషభ్ పంత్, శివమ్ దూబేను కూడా సెలక్టర్లు దూరం పెట్టారు. పంత్ స్థానంలో శాంసన్, ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్లుగా ఎంపిక అయ్యారు. ఇక దూబేకు బదులుగా ఇటీవల బోర్డర్ గావస్కర్‌లో అదరగొట్టిన నితీశ్ కుమార్ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గు చూపింది. ఇక యువ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌కు ప్రమోషన్ లభించింది. ఈ సిరీస్‌లో అతడు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక 5 టీ20, 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్ భారత్‌లో పర్యటించనుంది. టీ20 సిరీస్‌కు ఖరారు చేసిన భారత జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, రింకు సింగ్, నితీశ్ కుమార్, అక్షర్



పటేల్ (వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్) కాగా టీ20 సిరీస్ షెడ్యూల్ ప్రకారం తొలి టీ20 ఈ నెల 22 కోల్‌కతాలో, రెండో టీ20 చెన్నైలో 25న, మూడో టీ20 రాజ్‌కోట్‌లో 28న, నాలుగో టీ20 పుణెలో 31న, ఐదో టీ20 ఫిబ్రవరి 2 ముంబయిలో జరగనుంది.

## మహిళా వన్డేలో.. భారత్ అత్యధిక స్కోర్

### ఐర్లాండ్ మ్యాచ్‌లో 50 ఓవర్లలో 370 పరుగులు

**ఢిల్లీ:** భారత మహిళల క్రికెట్ జట్టు వన్డేల్లో తమ అత్యధిక స్కోర్ నమో దు చేసింది. మూడు మ్యాచ్ల సిరీస్లో భాగంగా ఐర్లాండ్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్ణీ 50 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 370 పరుగులు చేసింది. వన్డేల్లో టీమిండియాకు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఈ మ్యాచ్లో భారత టాపార్డర్ బ్యాటర్లు వీరవిహారం చేశారు. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగెజ్ (91 బంతుల్లో 102 పరుగులు, 12 ఫోర్లు) సూపర్ సెంచరీతో కదం తొక్కగా, తొలి ముగ్గురు బ్యాటర్లు స్మృతి మంధన (54బంతుల్లో 73 పరుగులు,10ఫోర్లు,2 సిక్స ర్లు), ప్రతిక రావల్ (61 బంతుల్లో 67 పరుగులు, 8 ఫోర్లు, సిక్సర్),





హర్లీన్ డియోల్ (84 బంతుల్లో 89 పరుగులు, 12 ఫోర్లు) మెరుపు అర్ధ సెంచరీలతో రాణించారు. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా ప్రెండర్‌గాస్ట్, అర్లీన్‌కెల్లీ తలో 2వికెట్లు పడగొట్టగా, జార్జినా డెంప్సే ఓ వికెట్ దక్కిం చకుంది.కాగా, ఐర్లాండ్‌తో ప్రస్తుతం జరుగుతున్న సిరీస్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238పరుగులు చేసింది. కెప్టెన్‌గాబీ లెవిన్ (92)ఆజట్టు తరఫున అత్య ధికస్కోర్ చేసింది. లియా పాల్ (59) అర్ధ సెంచరీతో రాణించింది. భారత బౌలర్లలో ప్రియా మిశ్రా 2 వికెట్లు, టిటాస్ సాధు, సయాలీ సత్త రే, దీప్తిశర్మ తలో వికెట్ పడగొట్టారు. ఛేదనలో భారత్ 34.3 ఓవర్లలో విజయతీరాలకు చేరింది. ప్రతిక రావల్ (89), తేజల్ హసబ్నిస్ (53 నాటౌట్) అర్ధ సెంచరీతో సత్తా చాటారు. స్మృతి మంధన (41) ఓ మోస్తరు స్కోర్ చేసింది. ఐర్లాండ్ బౌలర్ ఏమీ మగూర్ 3 వికెట్లు పడగొట్టింది. కాగా గతంలో భారత అత్యధిక స్కోర్ 2 వికెట్లు నష్టానికి 358 పరుగులుగా ఉంది. 2017లో ఇదే ఐర్లాండ్‌తో భారత్ 2 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది.



## ఐపిఎల్‌లో.. ఓపెనర్లుగా కోహ్లీ, ఫిల్ సాల్ట్

### రాయల్ ఛాలెంజర్స్ మాస్టర్ ప్లాన్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025) సీజన్ 18 ప్రారంభానికి ఇంకా 2నెలల సమయం ఉంది. అయితే, ఈ సారి మెగా వేలం ద్వారా డుప్లెసిస్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ 2025లో ఆర్సీబీకి కొత్త ఓపెనింగ్ జోడీతో బరిలోకి దిగడం ఖాయం.అంతకంటే ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాన్ చేస్తోంది. ఈ ప్లాన్‌తో ఈసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగ ళూరుకు ఎవరు ఓపెనింగ్ చేస్తారో ఖరారైంది. రాయల్ ఛాలెం జర్స్ బెంగళూరుకు విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ ఓపెనర్స్‌గా బరిలోకి దిగనున్నారు. ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారని ధృవీకరించారు. ఈ విషయాన్ని ఆర్సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ కూడా ధృవీకరించాడు. దీంతో ఈసారి కోహ్లీ, సాల్ట్ జోడీ ఆర్సీబీకి ఓపెనర్లుగా బరిలోకి దిగనున్నారు. విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో 113 మ్యాచ్‌లు ఓపెనర్‌గా ఆడాడు. 8 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు చేశాడు. అతను 45.81 సగటుతో మొత్తం 4352 పరుగులు చేశాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఓపెనర్‌గా నిలిచాడు. మరోవైపు ఫిల్ సాల్ట్‌కు ఇంగ్లండ్‌కు ఓపెనర్‌గా అనుభవం ఉంది. దీనికి తోడు గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఫిల్ సాల్ట్ 12 మ్యాచ్‌ల్లో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఈసారి 4 అర్ధసెంచరీలతో మొత్తం 435 పరుగులు చేశాడు. ఇప్పుడు కింగ్ కోహ్లీఫిల్ సాల్ట్‌ను కలిసి రంగంలోకి దింపాలని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాన్ వేసింది. కాబట్టి ఈసారి రాయల్ ఛాలెంజర్స్ ఓపెనర్ల నుంచి ఫైర్‌స్టార్మ్ ప్రదర్శనను చూస్తామని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## ఒక్క రన్‌తో దుబాయ్ క్యాపిటల్స్ గెలుపు

### గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిన ముంబయి ఇండియన్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషన్ లీగ్ టీ20-2025 ఎడిషన్ (రెండో ఎడిషన్) తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఎమిరేట్స్. దుబాయ్ క్యాపిటల్స్‌తో తలపడింది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌కు పరాభవం ఎదురైంది. తప్పక గెలుస్తుందనున్న మ్యాచ్‌లో ఎంఐ ఎమిరేట్స్ పరుగు తేడాతో ఓటమిపాలైంది. విధ్వంసకర ఆటగాళ్లు నికోలస్ పూరన్, కీరన్ పోలార్డ్ జట్టులో ఉన్నా ముంబై ఇండియన్స్‌ను గెలిపించలేకపోయారు. తొలుత బ్యాటింగ్ చేసిన దుబాయ్ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 133 పరుగులు మాత్రమే చేసింది. దుబాయ్ ఆటగాళ్లలో బ్రాండన్ మెక్‌ముల్లెన్ (42 బంతుల్లో 58 రన్స్, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. రోవమన్ పావెల్ (25), దసున్ షనక (13), కెప్టెన్ సికందర్ రజా (10) రెండంకెల స్కోర్లు చేయగా, షాయ్ హోప్ 9, రొస్సింగ్టన్ 9, గుల్బదిన్ నైబ్ 2, ఫర్హాన్ ఖాన్ 2 (నాటౌట్) పరుగులు చేశారు. ముంబై పేసర్ ఫజల్‌హక్ ఫారూకీ 5 వికెట్లు తీయడంతో పాటు, పొదుపుగా బౌలింగ్ చేసి దుబాయ్ క్యాపిటల్స్‌ను ఇబ్బంది పెట్టాడు. అల్జరీ జోసఫ్, జహూర్ ఖాన్‌కు తలో వికెట్ దక్కింది. ఇక స్వల్ప లక్ష్య ఛేదనలో ఎంఐ ఎమిరేట్స్ కూడా తడబడింది. ఆ జట్టు 23 పరుగులకు 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఈ





దశలో కెప్టెన్ నికోలస్ (40 బంతుల్లో 60 రన్స్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) తన జట్టును గెలిపించుకునేందుకు విఫలయత్నం చేశాడు. పూరన్‌కు అకీల్ హోసెన్ (31 బంతుల్లో 30 రన్స్, 2 ఫోర్లు) కాసేపు సహకరించాడు. ఆఖరి ఓవర్‌లో పోలార్డ్ (15 బంతుల్లో 16 రన్స్, నాటౌట్) ఎంత ప్రయత్నించినా గెలిపించుకోలేకపోయాడు. దుబాయ్ క్యాపిటల్స్ పరుగు తేడాతో గెలుపొందింది. నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికిఎంఐ ఎమిరేట్స్ 7 వికెట్ల కోల్పోయి 132 పరుగులకే పరిమితమైంది. ఎమిరేట్స్ ఇన్నింగ్స్‌లో ముహమ్మద్ వసీం, ఆండ్రీ ఫ్లెచర్, అల్జరీ జోసఫ్ డకౌట్లు కాగా, కుసాల్ పెరీరా 12, టామ్ బాంటన్ 7 పరుగులు చేశారు. ఓ దశలో ఎంఐ ఎమిరేట్స్ సునాయాసంగా విజయం సాధించేలా కనిపించింది. ఆ జట్టు 18 బంతుల్లో కేవలం 19 పరుగులు మాత్రమే సాధించాల్సి ఉండింది. చేతిలో ఐదు వికెట్లు ఉండేవి. ఈ దశలో గుల్బదిన్ నైబ్ (4-0-13-3), ఒల్లీ స్టోన్ (4-1-14-2) ముంబైకు గెలుపును దూరం చేశారు. 18వ ఓవర్ వేసిన గుల్బదిన్ నైబ్ రెండు కీలక వికెట్లు తీసి (పూరన్, అల్జరీజోసఫ్) కేవలం ఐదు పరుగులు మాత్రమే ఇచ్చాడు. అనంతరం 19వ ఓవర్ వేసిన ఒల్లీ స్టోన్ మరింత పొదుపుగా బౌలింగ్ చేసి కేవలం ఒక్క పరుగు మాత్రమే ఇచ్చాడు. చివరి ఓవర్ వచ్చే సరికి ముంబై గెలుపుకు 13 పరుగులు అవసరమయ్యాయి. ఆ ఓవర్లో 11 పరుగులు మాత్రమే వచ్చాయి.

## వాణిజ్యం

## కొత్త బడ్జెట్‌లో ఐటి పరిమితులపైనే ఉత్కంఠ

**న్యూఢిల్లీ, జనవరి 12:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్‌డీఏ ప్రభుత్వం మూడో సారి కేంద్రంలో అధికారం చేపట్టింది. అనంతరం తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఫిబ్రవరిలో రెండోసారి తీసుకురానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెడతారని సమా చారం. అయితే దీన్ని అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 2047 నాటికి వీక్షి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఇది ఉంటుందని



భావి స్తున్నారు. బడ్జెట్‌లో అందించే మినహాయిం పులపై అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు శుభవార్త చెబుతారని సమాచారం. కొత్త పన్ను విధానంలో మినహాయింపు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతారని భావి స్తున్నారు. పన్ను రేట్లు తగ్గించి సామాన్యులకు ఊరట లభిస్తుందని చెబుతున్నారు. పన్ను మిన హాయింపు పరిమితిని రూ.50 వేలకు, పెద్దలకు రూ.లక్షకు పెంచే ప్రతిపాదన ఉంది. బీమా వ్యాప్తిని ప్రోత్సహించేందుకు కొత్త పన్ను విధానంలో 80డి సెక్షన్‌ను చేర్చుతారు. ఎందుకంటే ఆ సెక్షన్

కింద ఉన్న మినహాయింపులను చాన్నాళ్లుగా మార్చలేదు. ప్రస్తుతం పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో బీమాను ప్రోత్సహించేం దుకు చర్యలు తీసుకుంటారు. హౌసింగ్ రుణాలపై వడ్డీ మినహాయింపు పెరిగే అవకాశం ఉంది. సెక్షన్ 24బీ కింద ఈ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచే అవకాశం ఉంటుంది. తద్వారా ప్రజలు స్థిరాస్తులను కొను గోలు చేసే అవకాశాలు పెరుగుతాయి. దీని వల్ల రియల్ ఎస్టేట్ రంగంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ముందుకు పయనించే అవకాశం కలుగు తుంది. మధ్యతరగతి ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఉపశ మనం కలిగించడానికి పన్ను శ్లాబ్ లలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేయవచ్చు. వీటి ద్వారా వారి ఆదాయం పెరిగి, పొదుపు చేసుకునే అవకాశం కలుగుతుంది. ఆర్ అండ్ డీలో ప్రైవేటు పెట్టుబడిని ప్రోత్సహించడానికి కొత్త పథకం ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. క్రిప్టో కరెన్సీ, నాన్ ఫంగబుల్ టోకెన్ల (ఎన్ఈటీ)పై పన్ను విధించే స్పష్టమైన మార్గదర్శకాలను బడ్జెట్‌లో చేర్చుతారు. మూలధనం ఆస్తులకు సంబంధించి హోల్డింగ్ వ్యవధిని 36నెలల నుంచి 24 నెలలకు తగ్గించే అవకాశం ఉంది. అలాగే ఐపీవో ఆఫర్స్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో అన్‌లిస్టెడ్ షేర్లహోల్డింగ్ వ్యవధిని రెండేళ్ల నుంచి ఏడాదికి తగ్గి స్తారు.

## టాప్‌గేర్‌లో ‘ఇవి’ కార్ల సేల్స్

**ముంబై, జనవరి 12:** ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఏడీఏ) వెల్లడించిన వివరాల ప్రకారం, దేశంలో గతేడాది 40.7 లక్షల యూనిట్ల విక్రయాలు జరి గాయి. వాటిలో ఎలక్ట్రిక్ కార్ల వాటా 2.4 శాతంగా ఉంది. వీటి వాటా 2023లో 2.1 శాతం మాత్రమే కావడం విశేషం. ఈ లెక్కల ప్రకారం గణనీయమైన పురో గతి లేనప్పటికీ ఆ మాత్రం పెరగడం విశేషమనే చెప్పవచ్చు. ఎందుకంటే గతేడాది ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో కొంత గందరగోళం ఏర్పడింది. పలు ఎలక్ట్రిక్ స్కూటర్లు కాలిపోయాయి. ఓ ప్రముఖ కంపెనీ వాహనాలతో కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందు లు పడ్డారు. కస్టమర్లు తమ బాధలను సోషల్ మీడియా వేదికగా అందరితో పంచుకు న్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలుచేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఆ సవాళ్లను ఈవీ మార్కెట్ అధిగమించిందనే చెప్పవచ్చు. ఒకటి, రెండు వాహనాల విషయంలో ఇబ్బందులు ఎదురైనా మిగి లిన వాహనాలు కస్టమర్ల ఆదరణ పొందాయి. తద్వారా ఈ విభా గంలో వాహనాల అమ్మకాలు బాగు న్నాయి. టాటా మోటార్స్ 2024లో 61,496 యూనిట్లను ఈవీలను విక్రయించి మార్కెట్‌లో అగ్రగామిగా నిలిచింది. టాటా టియాగో హచ్, టిగోర్‌సెడాన్, పంచ్ మినీ ఎస్ యూవీ, నెక్సాన్, కర్వ్ ఎస్ యూవీలను కలిగి ఉన్న ఐసీఈ మోడళ్ల ఎలక్ట్రిక్ వెర్షన్లను విక్రయిస్తోంది. కొత్త ఏడాదిలో మరిన్ని మోడళ్లకు విడుదల చేయనుంది. జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటారు రెండో స్థానంలో కొనసాగుతోంది. ఈ కంపెనీ 2024లో దాదాపు 125 శాతం ప్రగతిని సాధించింది. 2023లో 9,526 యూనిట్లను విక్రయించగా, 2024లో వాటి సంఖ్య 21,484కు పెరిగింది. బ్యాటరీయూజ్ ఏ సర్వీస్, బ్యాటరీరెంటల్ మోడల్‌తో వచ్చిన విండర్స్ ఎస్ యూవీకి కస్టమర్ల ఆదరణ లభించింది.ప్రముఖ కంపెనీలైన మారుతీ సుజుకి, హ్యుందాయ్ నుంచి 2025లో కొత్త మోడళ్లు విడుదల కానున్నట్టు సమాచారం. వాటి ద్వారా మార్కెట్‌లో తమస్థానాన్ని మెరుగుపర్చుకోవాలని ఆ కంపెనీ లు భావిస్తున్నాయి. మారుతీ ఇవిటా, హ్యుందాయ్ నుంచి క్రెట్ ఎస్ యూవీ ఎలక్ట్రిక్‌కార్లు విడుదల కానున్నాయి.



## క్రెడిట్ స్కోరుపై అపోహాలు వద్దు

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఆర్థిక అవసరాలు నిత్యం పెరుగుతున్నాయి. వాటిని తీర్చు కునేందుకు చాలామంది రుణాలు తీసు కుంటున్నారు. ఆర్థిక సంస్థల రుణాలపై విధించే వడ్డీరేట్లు కూడా భారీగా ఉన్నా యి. మంచి క్రెడిట్ తీసుకుంటే తక్కువ వడ్డీకి రుణాలు పొందే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యం లో మంచి స్కోరును సాధించాలంటే పరీక్ష ఉన్నా అపోహలు వీడాలని సూచి స్తున్నారు. ఉద్యోగంలో చేరిన కొన్ని నెల లకు సాలరీ ఆధారంగా క్రెడిట్ కార్డు ఆఫర్ ఉందని ఫోన్లు వస్తుంటాయి. దాంతో చాలామంది క్రెడిట్‌కార్డును తీసుకుంటున్నారు. తొలి కార్డును సంపాదించడమే కొంత కష్టం. ఆ తర్వాత కార్డు బిల్లులు సకాలంలో, ఇతర బ్యాంకు లు, ఆర్థిక సంస్థల క్రెడిట్ స్కోరును ఆధారంగా చేసు కుని తమ క్రెడిట్ కార్డులు చెల్లిస్తేముందుకు వస్తాయి. అయితే క్రెడిట్ స్కోరును పెంచుకునే దశలో చాలా మందికి కొన్ని సందేహాలు న్నాయి. వాటిపై స్పష్టత ఉంటే స్కోరు దూసుకెళ్లేలా చేయవచ్చు.క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉండాలంటే రాబడి బావుండాలని అనుకుంటారు. కానీ, ఆదాయంతో సంబంధం ఉండదు. ఏటా రూ.6లక్షలు ఆదా యం ఉన్నవారికి మంచి క్రెడిట్ స్కోరు ఉండొచ్చు. ఏటా రూ.20లక్షల ఆదాయం ఉన్నవారి స్కోరు పిలవంగా ఉండొచ్చు. వారు గతంలో తీసుకున్న రుణాలు, వాటి చెల్లింపులు సరళి ఎలా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుంది.ఆదాయంతో సంబంధం లేకుండా సకాలంలో బిల్లులు చెల్లించడం, తక్కువ క్రెడిట్‌వినియోగం స్కోరు పెరిగేందుకు దోహదపడుతుంది. క్రెడిట్ కార్డు పరిమితి పూర్తిగా వాడలేదు కదా, స్కోరు పడిపోయిందనే సందే హం వ్యక్తం చేస్తారు. నిజానికి కార్డు మొత్తం పరిమితి మేరకు వినియోగిస్తే స్కోరుపై ప్రభావం పడుతుంది. ఉదాహరణకు మీ క్రెడిట్ కార్డు లిమిట్ రూ.1 లక్ష అనుకుందాం. అందులో మీరు దాదాపు 40 శాతం అంటే రూ.40,000 వినియోగిస్తే మేలు. పరిమితి ఉందని రూ.90,000 వరకు పరిమితి వినియోగిస్తే మొదటికే మోసం వస్తుంది. ఏకమొత్తంలో అధికంగా క్రెడిట్ కార్డు వాడితే స్కోరు తగ్గే ప్రమాదం ఉంది.



గతంలో వాడి, ప్రస్తుతం వాడకుండా ఉన్న కార్డులను క్లోజ్ చేస్తే స్కోరు పెరుగుతుందనే వాదనలున్నాయి. ఇందులో నిజం లేదు. గతంలో మీరు వాడిన కార్డు లపై క్రెడిట్ హిస్టరీ జనరేట్ అవుతుంది. మీరు కార్డు క్లోజ్ చేస్తే ఆహిస్టరీ కూడా డెలిట్ అవుతుంది. సుదీర్ఘ క్రెడిట్‌హిస్టరీ ఉంటే స్కోరు పెరిగే అవకాశం ఉంటుం ది. రుణాలు తీసుకునే ముందు అన్ని తరహాలో ప్రాధాన్య మివ్వాలి. సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ రుణాల మధ్య బ్యాలెన్స్ పాటించాలి. హోమ్ లోన్స్, కారు లోన్స్‌కు సెక్యూర్డ్ లోన్స్‌గా పరిగణిస్తారు.

## పేరుకుపోతున్న నాన్-క్లెయిమ్ సొమ్ము:

### ఎల్ఐసిదే పెద్ద వాటా

**న్యూఢిల్లీ, జనవరి 12:** ఐఆర్‌డీఏఐ 2023 -24 వార్షిక నివేదిక ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఈ మొత్తం రూ.22,237కోట్లుగా ఉంది. గ్లోబల్ డేటా విశ్లేషణ ప్రకా రం 2018-19 నుంచి 2022-23 వరకు ఎల్ఐసీ వాటా 90శాతానికి పైగా ఉంది. మార్చి 31, 2024 నాటికి, భారతీయ జీవిత బీమారంగం రూ.20,062 కోట్ల నాన్‌క్లెయిమ్ మొత్తా న్ని కలిగి ఉందని వెల్లడైంది. నాన్‌క్లెయిమ్ మొత్తం అంటే బీమా పాలసీ మెచ్యూర్ అయిన తర్వాత కూడా పాలసీదారు లేదా వారి కుటుంబం తీసుకోని మొత్తం అని అర్థం. ఐఆర్‌డీఏఐ బ్యాంక్ ఇన్సూరెన్స్, డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లవంటి ఇతర ఛానెల్‌ల కంటే ఏజెంట్ల ద్వారా విక్రయించే పాలసీలు ఎక్కువ క్లెయిమ్ చేయని మొత్తాన్ని కలిగి ఉన్నాయని 2024 విశ్లే షణలో పేర్కొన్నారు. గ్లోబల్ డేటా అనాలిసిస్ ప్రకా రం 2018-19 నుంచి 2022-23 వరకు ఎల్ఐసీ మొత్తం నాన్‌క్లెయిమ్ మొత్తంలో 90శాతానికిపైగా ఉంది. ఎల్ఐసీ 64.02శాతం మార్కెట్ వాటాతో భార తీయ జీవిత బీమా రంగంలో అగ్ర గామిగా కొనసాగుతోంది. ఐఆర్‌డీ ఏఐ ఫిబ్రవరి16, 2024న క్లెయిమ్ చేయని మొత్తాలపై మాస్టర్ సర్క్యులర్‌కు మార్పు లు చేసింది. అన్‌క్లెయిమ్ చేయని మొత్తా నికి సంబంధించిన నిర్వచనం, దానిపంపిణీకి సంబంధించిన విధానాలను స్పష్టం చేసింది.

भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

## ఆధార్‌తో పోస్టాఫీస్ ట్రాన్సాక్షన్లు..

**ముంబై, జనవరి 12:** పోస్టల్ శాఖ తమ కస్టమర్లకు అదిరే శుభవార్త అందించింది. పేపర్‌లెస్ ట్రాన్సాక్షన్లు నిర్వహించేందుకు కొత్త సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక నో యువర్ కస్టమర్ (కెవైసి) ప్రాసెస్, పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లు తెరవడం, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా ట్రాన్సాక్షన్లు నిర్వహించేందుకు ఈకొత్త టెక్నాలజీ ఉపయోగ పడుతుంది. ఈ కొత్త ఇకేవైసీ వ్యవస్థను జనవరి 6, 2025 నుంచే అమలులోకి తీసుకొచ్చామని, అయితే, దేశవ్యాప్తంగా విడతల వారీగా అందుబాటులోకి తెస్తా మని పోస్టల్ శాఖ తెలిపింది. మొదటి దశలో ఇకేవైసీ అందుబాటులోకి తెస్తామని, దీని ద్వారా కొత్త కస్ట మర్లను చేర్చుకోవడంపై ప్రధా నంగా దృష్టి సారిస్తామని పోస్టల్ శాఖ తెలిపింది.ఇందులో కస్టమర్ల వివరాల నమోదు, వ్యక్తిగత పోస్టల్ ఆఫీస్ సేవింగ్స్ అకౌంట్లు తెరవడం వంటి ఉంటాయని పేర్కొంది. అవన్నీ ఆధార్ ఆధారిత కేవైసీ ప్రాసెస్ ద్వారా పూర్తి చేయవచ్చని పేర్కొంది. ఇక రెండో దశలో ఇకేవైసీ పనితీరు ఆధారంగా ఆధార్ అథెంటికేషన్ ప్రాసెస్ ద్వారా వివిధ రకాల ట్రాన్సాక్షన్లు నిర్వహించేందుకు అవకాశం కల్పిస్తామని పేర్కొంది. ఇందులో సేవింగ్స్ అకౌంట్ తెరవడం,మూసివేయడం, రికరింగ్ డిపాజిట్లు, టైమ్ డిపాజిట్లు, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వంటి వివిధ పథకాల ట్రాన్సాక్షన్లు ఆధార్ అథెంకేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలు కల్పిస్తామని పేర్కొంది. జాయింట్, మైనర్, ఆథరైజ్డ్ టైప్ సేవింగ్స్ అకౌంట్లు తెరవడం లేదా క్లోజ్ చేయడం చేయ వచ్చు. ఆయా అకౌంట్లలో ట్రాన్సాక్షన్లు నిర్వహించవచ్చు. అలాగే ఇ-బ్యాంకింగ్, ఎంబ్యాంకింగ్ వంటి సేవలు పొందడం, సేవింగ్స్ అకౌంట్లు మూసి వేయడం వంటివి పొందవచ్చు. కస్టమర్లు ఎవరైతే ఆధార్ ఇకేవైసీకు అంగీకరిస్తారో వారి ఆధార్ బయోమెట్రిక్ అథెం టికేషన్ యూఆర్ఎల్ క్రియేట్ చేయనున్నట్లు పోస్టల్ శాఖ తెలి పింది. ఈ పరిస్థితిలో యూనిక్ ఐడెంటిఫికేషన అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రిపోసిటరీ నుంచి కస్టమర్ల పేరు, డేట్ ఆఫ్ బర్త్, జెండర్, అడ్రస్, పిన్‌కోడ్ వంటివి సేకరించనున్నట్లు తెలిపింది. ఒక వేళ తండ్రి లేదా భర్త పేరు పొందలేక పోతే ఎడిట్ చేసుకునే అవకాశం కల్పిస్తామని తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.